# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్: సంపుటి : 01, సంచిక : 156, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) సోమవారం - 12 - ఆగష్టు - 2024


## కొట్టుకుపోయిన 'తుంగభద్ర' గేటు..
# ఏపీ సీఎం చంద్రబాబు ఆరా




వివరాలు 2లో..



- నిర్వహణలో లేని పాతగేటు కొట్టుకుపోయినట్లు చెప్పిన అధికారులు
- తుంగభద్ర డ్యామ్ అధికారులతో మాట్లాడాలని పయ్యావుల కేశవ్‌కు సూచన
- లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు

అమరావతి: తుంగభద్ర డ్యామ్ గేటు ఆదివారం కొట్టుకు పోవడంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పరిస్థితిని సమీక్షించారు. అధికారుల నుంచి వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని అధి,కారులను ఆదేశించారు. రాష్ట్ర జలవనరుల శాఖ

## పంటల బీమా ప్రీమియం తక్షణమే చెల్లించాలి



- ఏపీ ప్రభుత్వంపై సీఎం జగన్ మోహన్ రెడ్డి మళ్లీ విమర్శలు
- 2023-24 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఉచిత పంట బీమా ప్రీమియాన్ని ప్రభుత్వం ఇప్పటివరకూ చెల్లించలేదు
- రైతులకు ఉచిత పంటల బీమా చెల్లింపులు నిలిచిపోయే ప్రమాదం ఏర్పడిందని జగన్ ఆందోళన వ్యక్తం
- ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనతవల్ల రైతులు తీవ్రంగా నష్టపోతారు

## 2026 నాటికి ప్రతి ఎకరానికి నీరు అందిస్తాం.. ఇది చారిత్రాత్మక రోజు



- సీతారామ ప్రాజెక్టు 2, 3 లిఫ్ట్ ఇరిగేషన్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్టు 15న ప్రారంభిస్తారు
- 2026 ఆగస్టు 15 నాటికి ఆయకట్టులోని ప్రతి ఎకరానికి నీరు ఇస్తాం
- పంప్ హౌస్‌ల పరిధిలో డిస్ట్రిబ్యూటరీ కాలువలు త్వరగా పూర్తి చేయాలి

హైదరాబాద్: రైతులకు ప్రతి ఏడాది 6 లక్షల ఎకరాలకు నీరు అందించాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

## రుణాల పేరుతో మోసం చేసే యాప్‌లపై ఆర్బీఐ కీలక నిర్ణయం



- మోసం చేసే యాప్‌ల నుండి కస్టమర్‌లను రక్షించడానికి భారతీయ రిజర్వ్ బ్యాంక్ డిజిటల్ లెండింగ్ యాప్‌ల కోసం పబ్లిక్ రిపోజిటరీ
- డేటాపై ఆధారపడి ఉంటుంది అలాగే ఆర్‌ఈలు వివరాలను నివేదించినప్పుడల్లా అప్‌డేట్

## భారత్‌లోకి బంగ్లాదేశీయుల చొరబాటు..! బీఎస్ఎఫ్ అదుపులో 11 మంది

ఇంటర్నెట్ డెస్క్: బంగ్లాదేశ్ లో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడినప్పటికీ.. పరిస్థితులు ఇంకా పూర్తిస్థాయిలో అదుపులోకి రాలేనట్లు తెలుస్తోంది. దాడులకు భయపడి అనేక మంది ఆ దేశ పౌరులు ఆశ్రయం కల్పించాలని కోరుతూ భారత సరిహద్దుకు చేరు కుంటున్నారు. బంగ్లా పరిణామాలతో ఇప్పటికే అ, పమత్తమైన బీఎస్ఎఫ్ .. సరిహద్దులో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టింది. మిగతా..2లో




## నా తల్లి ప్రాణాలను కాపాడినందుకు ఇండియాకు కృతజ్ఞతలు

ఢిల్లీ : బంగ్లాదేశ్ ప్రధాని పదవికి రాజీనామా చేసిన తర్వాత షేక్ హసీనా ఇండియాలో ఆశ్రయం పొం దుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆమె కుమారుడు సజీబ్ వాజెద్ జాయ్ కష్ట సమయాల్లో తన తల్లికి ఆశ్రయం ఇచ్చి ఆమె ప్రాణాలను కాపాడి నందుకు, సురక్షితంగా ఉంచి నందుకు ఇండియాకు, మోదీ ప్రభుత్వా నికి కృతజ్ఞతలు తెలిపారు. వాషింగ్టన్ నుండి మిగతా..2లో



## జయనగరం జిల్లాలో ఏనుగుల గుంపు హల్ చల్.. భయాందోళన ప్రజలు

అమరావతి : విజయనగరం జిల్లా వంగర మండలం ప్రజలను గజరాజులు మళ్లీ వణికించాయి. అటవీ ప్రాంతం నుంచి గ్రామ శివారు ప్రాంతాల్లోకి తరచూ ఏడు ఏనుగులు వచ్చి సంచరిస్తున్నాయి. రాజులగుమడ, జేకే, గుమడ గ్రామాల మధ్య పంట మిగతా..2లో



# 'ఆ విషయం - గుర్తుపెట్టుకో చంద్రబాబూ..!!

- ఏపీ.. దేశంలో పలు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది
- రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ ప్రీమియం కట్టకపోవడం వల్ల కేంద్రం కూడా తన వాటాను ఇప్పటికీ ఇవ్వల
- రైతులకు ఎన్నడూ లేని విధంగా 7,802 కోట్ల రూపాయలను అందించి వారికి అండగా నిలిచాం
- ఈ సంవత్సరం కోస్తాలో అతివృష్టి, రాయలసీమలో కరవు వల్ల పంటలు దెబ్బతినే ప్రమాదం



వివరాలు 2లో..

అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం మిగతా..2లో

## అధికారం పోవడంతో జగన్ కు మతిభ్రమించింది

- మాజీ ముఖ్యమంత్రిపై టీడీపీ నేత తీవ్ర విమర్శలు
- జగన్ హయాంలో అంబేద్కర్ రాజ్యాంగానికి అవమానం
- అంబేద్కర్ విగ్రహాలకూ అప్పట్లో వైసీపీ రంగులు వేశారని ఫైర్



వివరాలు 2లో..

అమరావతి: అధికారంలో ఉన్నపుడు ప్రజల సొమ్ముతో విర్రవీగిన జగన్ కు అధికారం దూరమైన రెండు నెలల్లోనే

## హైదరాబాద్‌లో అమెజాన్ వెబ్ సర్వీసెస్ విస్తరణ



- అమెజాన్ డెడికేటెడ్ ఎయిర్ కార్గో నెట్‌వర్క్ 'అమెజాన్ ఎయిర్' ప్రారంభించింది
- రాష్ట్రంలో భారీ విస్తరణకు కంపెనీ ముందుకు వస్తుందనే ఆశాభావం వ్యక్తం
- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో అమెజాన్ వెబ్ సర్వీసెస్ క్లౌడ్ సేవల వృద్ధికి హైదరాబాద్ కీలక పాత్ర

హైదరాబాద్ : టెక్నాలజీ దిగ్గజం అమెజాన్ కంపెనీ హైదరాబాద్‌లో తన డేటా సెంటర్‌ను విస్తరించే మిగతా..2లో

## ఈటల రాజేందర్ కు రేవంత్ గాలం..
# బండి సంజయ్ కు చెక్..?

- అనుకున్నట్టుగానే తెలంగాణలో కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చారు
- సీఎం కావాలంటే బలమైన లీడర్లను తన వెంట ఉంచుకోవాలని డిసైడ్
- ఎలా చూసుకున్నా ఈటల వస్తే కాంగ్రెస్ కు బలం పెరుగుతుందే తప్ప తగ్గదని రేవంత్ భావన
- తెలంగాణలో బీజేపీ క్రమంగా బలపడుతోంది



2లో

హైదరాబాద్:సీఎం రేవంత్ రెడ్డి చాలా ముందు చూపుతో ఉంటారనేది ఆయన సాధించిన విజయాలను చూస్తేనే

నానాటికీ రేవంత్ టీమ్ కాంగ్రెస్ లో ఇంకా పెరుగుతూనే ఉంది. ఈ క్రమంలోనే ఆయన రాబోయే ఎన్నికల్లో గెలిచి మరోసారి సీఎం కావాలంటే బలమైన లీడర్లను తన వెంట ఉంచుకోవాలని డిసైడ్ అయిపోయారు. ఈ క్రమంలోనే ఆయన కన్ను ఓ బలమైన లీడర్ మీద పడింది. ఆయనే ఈటల రాజేందర్. యస్.. ఇప్పుడు ఈటల రాజేందర్ ను ఎలాగైనా సరే కాంగ్రెస్ లోకి తేవాలని రేవంత్ పట్టుదలతో ఉన్నారంట

అర్థం అవుతుంది. అనుకున్నట్టుగానే తెలంగాణలో కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చారు. మిగతా..2లో

## అమెరికా వెళ్లే యువతకు ఈ శిక్షణా సంస్థ మంచి అవకాశం



- అమెరికాలో స్థిరపడిన ప్రవాసాంధ్రులు తిరిగి వచ్చి రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకోవాలి
- ఐటీ రంగంలో మరింత నైపుణ్యంతో కూడిన కోచింగ్ అందించేందుకు ఈ సెంటర్ ఏర్పాటు

# పంటల బీమా ప్రీమియం తక్షణమే చెల్లించాలి

అమరావతి : ఏపీ ప్రభుత్వంపై సీఎం జగన్ మోహన్ రెడ్డి మళ్లీ విమర్శలు కురిపించారు. చంద్రబాబు ఇచ్చిన ఎన్నికల హామీలపై ట్విట్టర్ వేదికగా ఆయన రోజూ ప్రశ్నిస్తున్న విషయం తెలిసిందే. ఈ మేరకు రైతుల ఉచిత పంట చెల్లింపులపై జగన్ మోహన్ రెడ్డి తాజాగా ఓ ట్వీట్ చేశారు. 2023-24 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఉచిత పంట బీమా ప్రీమియాన్ని ప్రభుత్వం ఇప్పటివరకూ చెల్లించలేదన్నారు. దాంతో రైతులకు ఉచిత పంటల బీమా చెల్లింపులు నిలిచిపోయే ప్రమాదం ఏర్పడిందని జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఉచిత పంటల బీమా ప్రీమియాన్ని తమ ప్రభుత్వ హయాంలో ప్రతి ఏటా ఏప్రిల్-మే నెలలో చెల్లించేవాళ్లమని గుర్తు చేశారు. అంతేకాదు నష్టపోయిన రైతులను జూన్‌లో ఆదుకున్నామని తెలిపారు. ఖరీఫ్ పంట వేసే సమయానికి రైతులపై పైసా భారంపడకుండా ఉచిత పంటల బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రీమియం చెల్లించిన వెంటనే కేంద్రం కూడా వెంటనే తన వాటా కూడా విడుదలచేస్తుందని తెలిపారు. ఇది జరిగిన సుమారు 30 రోజుల్లోగా బీమా కంపెనీ పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లిస్తుందన్నారు. అదే మాదిరిగా తమ ప్రభుత్వ హయాంలో 54.55 లక్షల మంది రైతులకు గతంలో ఎన్నడూలేని విధంగా రూ.7,802 కోట్లు అందించి వారికి అండగానిలిచామని చెప్పారు. తద్వారా ఉచిత పంటల బీమా విషయంలో ఆంధ్రప్రదేశ్ దేశంలో పలు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని జగన్ తెలిపారు. "అయితే 2023-24 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఎన్నికల కోడ్ కారణంగా ప్రీమియం చెల్లింపులు నిలిచిపోయాయి. ఆ తర్వాత వచ్చిన మీ ప్రభుత్వం వెంటనే స్పందించి చెల్వాటానురించి పట్టించుకోవడంలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ ప్రీమియం కట్టకపోవలించాల్సి ఉన్నప్పటికీ దానిగుడంతో కేంద్రం కూడా తన ఇప్పటికీ ఇవ్వలేదు. ఇప్పటికి జూన్, జులై మాసాలు గడిచిపోయాయి. ఆగస్టు నెలలో పక్షం రోజులు పూర్తికావొస్తున్నాయి. అయినా మీ ప్రభుత్వంలో ఎలాంటి కదలిక లేకపోవడం అత్యంత విచారకరం. ఈ సంవత్సరం కోస్తాలో అతివృష్టి, రాయలసీమలో కరువు వల్ల పంటల దెబ్బతినే ప్రమాదం నెలకొంది. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనతవల్ల రైతులు తీవ్రంగా నష్టపోతారు. ఇప్పటికైనా మేలుకుని వెంటనే ఉచిత పంటల బీమా ప్రీమియం తక్షణమే చెల్లించి రైతులకు పంటల బీమా కింద చెల్లింపులు జరిగేలా చర్యలను చేపట్టాలి." అని వైసీపీ అధినేత జగన్ డిమాండ్ చేశారు.

# 2026 నాటికి ప్రతి ఎకరానికి నీరు అందిస్తాం.. ఇది చారిత్రాత్మక రోజు

మొదటి పేజి తరువాయి

2026 ఆగస్టు 15 నాటికి ఆయకట్టులోని ప్రతి ఎకరానికి నీరు ఇస్తామని వెల్లడించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్మించిన సీతారామా ప్రాజెక్టు పంప్ హౌస్-2ను తెలంగాణ మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ సీతారామ ప్రాజెక్టు ట్రయల్ రన్ స్విచ్ ఆన్ చేశారు. ట్రయల్ రన్ ప్రారంభం అయిన అనంతరం మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడుతూ.. సీతారామ ప్రాజెక్టు లోని పుసుగూడెం పంప్ హౌస్ ట్రయల్ రన్ విజయవంతం అయిందని, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ఈ రోజు చరిత్రలో నిలిచిపోతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాకే ఈ ప్రాజెక్టుకు 60 టీఎంసీ నీటి కేటాయింపు జరిగిందని స్పష్టం చేశారు. సీతారామ ప్రాజెక్టుకు కాంగ్రెస్ సర్కార్ అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ఎంత ఖర్చైనా ఈ ప్రాజెక్టు విషయంలో వెనకడుగు వేసేది లేదన్నారు. సీతారామ ప్రాజెక్టు వైరా ప్రాంత రైతులకు వరమన్నారు. గోదావరి జలాలు ఖమ్మం జిల్లాలో పారుతుంటే ఆనందంగా ఉందన్నారు. సీతారామ ప్రాజెక్టు 2, 3 లిఫ్ట్ ఇరిగేషన్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్టు 15న ప్రారంభిస్తారని వెల్లడించారు. మరోవైపు పంద్రాగస్టు రోజే రూ. 2 లక్షల రుణమాఫీ ప్రకటిస్తామని స్పష్టంచేశారు. మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. గత పాలకులు రీడిజైన్ పేరుతో రూ. 8 వేల కోట్లు వృథా చేశారని విమర్శించారు. భద్రాచలం, దాని పరిసర ప్రాంత నియోజకవర్గం రైతులకు కూడా ఈ ప్రాజెక్టు నుంచి నీళ్లు అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టు పనులు నత్తనడకన సాగాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పుకొచ్చారు. పంప్ హౌస్‌ల పరిధిలో డిస్ట్రిబ్యూటరీ కాలువలు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. జూలూరుపాడు టన్నెల్ పూర్తి అయితే పాలేరు వరకు గోదావరి జలాలు వస్తాయని వెల్లడించారు.

# కొట్టుకుపోయిన 'తుంగభద్ర' గేటు.. ఏపీ సీఎం చంద్రబాబు ఆరా

మొదటి పేజి తరువాయి

అధికారుల నుంచి వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్‌తో ముఖ్యమంత్రి మాట్లాడారు. నిర్వహణలో లేని పాతగేటు కొట్టుకుపోయినట్లు అధికారులు చంద్రబాబు దృష్టికి తీసుకు వచ్చారు. తక్షణం ప్రాజెక్టు వద్దకు డిజైన్ టీంను పంపించాలని ముఖ్యమంత్రి సూచించారు. జలాశయంలో 6 మీటర్ల ఎత్తు వరకు నీరు ఉందని అధికారులు సీఎంకు వివరించారు. స్టాప్ లాక్ అరేంజ్‌మెంట్ ద్వారా నీరు వృథా కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ అంశంపై తుంగభద్ర డ్యాం అధికారులతో మాట్లాడాలని మంత్రి పయ్యావుల కేశవ్‌కు చంద్రబాబు సూచించారు. తాత్కాలిక గేట్ ఏర్పాటుపై మాట్లాడాలన్నారు. ప్రభుత్వం నుంచి తగిన సహకారం ఉంటుందని వారికి చెప్పాలన్నారు. అయితే ఇది పాత గేటు కావడంతో స్టాప్ లాక్ గేట్ ఏర్పాటు చేయలేని పరిస్థితి ఉందని సీఎంకు పయ్యావుల చెప్పారు.

లోతట్టు ప్రాంతాలు ఖాళీ చేయమని ఆదేశించాం

డ్యామ్ గేటు కొట్టుకుపోయిన నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని కలెక్టర్లను ఆదేశించినట్లు మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. కౌతాలం, కోస్గి, మంత్రాలయం, నందవరం ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో ఘటనాస్థలికి ఇంజినీర్ల బృందం, సెంట్రల్ డిజైన్ కమిషనర్ వెళ్లినట్లు చెప్పారు.

## రుణాల పేరుతో మోసం చేసే యాప్‌లపై ఆర్బీఐ కీలక నిర్ణయం

ఢిల్లీ: రుణం లేదా రుణాల పేరుతో ప్రజలను మోసం చేసే యాప్‌ల నుండి కస్టమర్‌లను రక్షించడానికి భారతీయ రిజర్వ్ బ్యాంక్ డిజిటల్ లెండింగ్ యాప్‌ల కోసం పబ్లిక్ రిపోజిటరీని రూపొందిస్తోంది. ద్రవ్య విధాన కమిటీ మూడు రోజుల సమావేశం తర్వాత ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మూడవ ద్వైమాసిక ద్రవ్య విధానాన్ని ప్రకటించిన ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్, కస్టమర్ ప్రయోజనాల పరిరక్షణ, డేటా వంటి అంశాలపై పాలసీ చర్యలు తీసుకుంటామని చెప్పారు. గోప్యత, వడ్డీ రేట్లు, రికవరీపై ఆందోళనలు, డిజిటల్ రుణాలపై మార్గదర్శకాలు సెప్టెంబర్ 02, 2022న జారీ అయ్యాయి. రుణాల పేరుతో వినియోగదారులను మోసగించే యాప్‌ల విషయంలో కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. రుణ మోసాల యాప్‌లను నివారించేందుకు ప్రత్యేక మార్గదర్శకాలను రూపొందించనున్నట్లు తెలిపారు. అనధికార డిజిటల్ లెండింగ్ యాప్‌ల (డిఎల్ఎ) నుండి ఉత్పన్నమయ్యే సమస్యలను పరిష్కరించే ప్రయత్నంలో ఆర్‌బిఐ దాని నియంత్రిత సంస్థలచే అమలు చేయబడిన డిఎల్ఎల పబ్లిక్ రిపోజిటరీని రూపొందించాలని ప్రతిపాదిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ రిపోజిటరీ రిపోజిటరీలో నేరుగా ఆర్ఈల ద్వారా నిల్వ చేయబడిన డేటాపై ఆధారపడి ఉంటుంది అలాగే ఆర్ఈలు వివరాలను నివేదించినప్పుడల్లా అప్‌డేట్ అవుతుంది. అంటే కొత్త డీఎల్ఏ జోడించడం లేదా ఇప్పటికే ఉన్న డీఎల్ఏని తొలగించడం. దీనికి సంబంధించి వివరణాత్మక ఆదేశాలు త్వరలో జారీ చేయబడతాయి.

యూపీఐ ద్వారా రూ. 5 లక్షల వరకు చెల్లింపు: - యూపీఐ ద్వారా లావాదేవీలను మరింత సౌకర్యవంతంగా చేయడానికి ఆర్బీఐ యూపీఐ ద్వారా పన్ను చెల్లించే పరిమితిని రూ. 1 లక్ష నుండి రూ. 5 లక్షలకు పెంచింది. దాని ఫీచర్ల కారణంగా యూపీఐ అత్యంత ప్రాధాన్య చెల్లింపు పద్ధతిగా మారిందని ఆర్‌బీఐ తెలిపింది. ప్రస్తుతం యూపీఐ లావాదేవీ పరిమితి రూ. 1 లక్ష. అయితే, రిజర్వ్ బ్యాంక్ ఎప్పటికప్పుడు క్యాపిటల్ మార్కెట్‌లు, ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఓ) సబ్‌స్క్రిప్షన్, డెట్ కలెక్షన్, ఇన్సూరెన్స్, మెడికల్, ఎడ్యుకేషన్ సర్వీసెస్ వంటి నిర్దిష్ట వర్గాలకు యూపీఐ లావాదేవీల పరిమితులను సమీక్షిస్తుంది.

# భారత్‌లోకి బంగ్లాదేశీయుల చొరబాటు..! బీఎస్ఎఫ్ అదుపులో 11 మంది

మొదటి పేజి తరువాయి

దాడులకు భయపడి అనేక మంది ఆ దేశ పౌరులు ఆశ్రయం కల్పించాలని కోరుతూ భారత సరిహద్దుకు చేరుకుంటున్నారు. బంగ్లా పరిణామాలతో ఇప్పటికే అప్రమత్తమైన బీఎస్ఎఫ్ .. సరిహద్దులో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టింది. ఈ క్రమంలోనే భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించేందుకు యత్నించిన 11 మంది బంగ్లాదేశీయులను అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించింది. పశ్చిమ బెంగాల్‌లో ఇద్దరు, త్రిపురలో ఇద్దరు, మేఘాలయా సరిహద్దులో ఏడుగురు పట్టుబడినట్లు ప్రకటించింది. ప్రస్తుతం వారిని విచారిస్తున్నామని, అనంతరం పోలీసులకు అప్పగిస్తామని తెలిపింది.

బంగ్లా అల్లర్ల వెనుక అమెరికా :

తొలిసారి మాజీ ప్రధాని హసీనా వ్యాఖ్యలు

మరోవైపు.. సరిహద్దుకు చేరుకుంటున్న బంగ్లాదేశీయులను భారత్‌లోకి ఎందుకు అనుమతించలేమో వివరిస్తున్నట్లు కనిపిస్తోన్న ఓ బీఎస్ఎఫ్ అధికారి వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. పశ్చిమ బెంగాల్‌లోని కూచ్ బిహార్‌లో బంగ్లా సరిహద్దులో ఆయన మాట్లాడినట్లు తెలుస్తోంది. కేంద్ర మాజీ మంత్రి, శివసేన నేత మిలింద్ దేవరా ఆ అధికారి వీడియోను 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేశారు. "మీ సమస్యలు అందరికీ తెలుసు. మేం మిమ్మల్ని అనుమతించాలని అనుకున్నప్పటికీ.. ఆ పని చేయలేం. ఇటువంటి సమస్యల పరిష్కారానికి పరస్పర చర్చలు అవసరం. తక్షణమే పరిష్కారం సాధ్యం కాదు. దయచేసి తిరిగి వెళ్లిపోండి" అని ఆయన సరిహద్దుకు చేరుకున్న బంగ్లాదేశీయులను ఉద్దేశించి బెంగాలీలో ఓపికగా వివరించడం నెటిజన్లను ఆకట్టుకుంది.

# 'ఆ విషయం - గుర్తుపెట్టుకో చంద్రబాబూ..!!

మొదటి పేజి తరువాయి

తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం ముందు కీలక డిమాండ్ పెట్టారు వైఎస్ఆర్ కాంగ్రెస్ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి.

కేంద్రం కూడా అప్పుడే..

రాష్ట్ర ప్రభుత్వం ప్రీమియం చెల్లించిన వెంటనే కేంద్ర ప్రభుత్వం కూడా తన వాటా కూడా విడుదల చేస్తుందని వైఎస్ జగన్ అన్నారు. ఇది జరిగిన సుమారు 30 రోజుల్లోగా బీమా కంపెనీ.. పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లిస్తుందని చంద్రబాబుకు వివరించారు.

54 లక్షల మందికి..

తమ ప్రభుత్వ హయాంలో 54.55 లక్షల మంది రైతులకు గతంలో ఎన్నడూ లేని విధంగా 7,802 కోట్ల రూపాయలను అందించి వారికి అండగా నిలిచామని జగన్ పేర్కొన్నారు. ఫలితంగా ఉచిత పంటల బీమా విషయంలో ఏపీ.. దేశంలో పలు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని చెప్పారు.

ఎన్నికల కోడ్ వల్ల..

2023-24 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన ఉచిత పంటల బీమా ప్రీమియం విడుదల.. ఎన్నికల కోడ్ కారణంగా నిలిచిపోయాయని, ఆ తరువాత వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ మొత్తాన్ని విడుదల చేయాల్సి ఉన్నప్పటికీ.. దాని గురించి పట్టించుకోవట్లేదని జగన్ విమర్శించారు.

నెల రోజులు

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ ప్రీమియం కట్టకపోవడం వల్ల కేంద్రం కూడా తన వాటాను ఇప్పటికీ ఇవ్వలేదని జగన్ అన్నారు. ఇప్పటికే జూన్, జులై నెలలు గడిచిపోయాయని, ఆగస్టులో సగం రోజులు పూర్తికావొస్తున్నాయని పేర్కొన్నారు. అయినప్పటికీ చంద్రబాబు ప్రభుత్వంలో ఎలాంటి కదలికలేక పోవడం అత్యంత విచారకరమని అన్నారు.

పంటలు దెబ్బతినే ప్రమాదం..

ఈ సంవత్సరం కోస్తాలో అతివృష్టి, రాయలసీమలో కరవు వల్ల పంటలు దెబ్బతినే ప్రమాదం నెలకొందని జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనత వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతారని వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా మేలుకుని వెంటనే ఉచిత పంటల బీమా ప్రీమియం మొత్తాన్ని తక్షణమే చెల్లించి రైతులకు పంటల బీమా కింద చెల్లింపులు జరిగేలా చేయాలని డిమాండ్ చేశారు.

రూ. 20 వేలు ఏవీ..

అలాగే- పెట్టుబడి సాయం కింద రైతు భరోసా సొమ్ము ఏటా 20,000 రూపాయలు చెల్లిస్తామని సూపర్ 6 హామీల్లో పేర్కొన్నారని, ప్రభుత్వం ఇచ్చే పెట్టుబడి సహాయం కోసం రైతులంతా ఎదురుచూస్తున్నారని జగన్ పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్ దాదాపు పూర్తికావొస్తున్నా ఇప్పటివరకూ దీనిపై ఎలాంటి ప్రకటనా లేదని మండిపడ్డారు.

కోవిడ్ కాలంలోనూ..

కోవిడ్‌తో ప్రపంచ ఆర్థికవ్యవస్థలన్నీ కుదేలైనా క్రమం తప్పకుండా తమ ప్రభుత్వ హయాంలో రైతు భరోసా నిధులను చెల్లించామని జగన్ చెప్పారు. ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా సీజన్‌లో రైతు భరోసా చెల్లించామని, ఈ విధంగా 53.58 లక్షల మంది రైతులకు 34,288 కోట్ల రూపాయల పెట్టుబడి సహాయం చేశామని అన్నారు.

బ్యాంకుల చుట్టూ రైతులు..

ఇప్పుడు మళ్లీ రైతులు పెట్టుబడుల కోసం బ్యాంకుల చుట్టూ, వడ్డీ వ్యాపారులు చుట్టూ తిరిగే పరిస్థితులను చంద్రబాబు ప్రభుత్వం తీసుకొచ్చిందని జగన్ విమర్శించారు. వెంటనే పెట్టుబడి సహాయం కింద రైతులకు మీరు ఇస్తానన్న డబ్బులు సహా, ఇన్సూరెన్స్ ప్రీమియం



కట్టాలని డిమాండ్ చేశారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని సూచించారు.

బీమా ప్రీమియం ఏదీ..

2023-24 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన ఉచిత పంట బీమా ప్రీమియం మొత్తాన్ని చంద్రబాబు- పవన్ కల్యాణ్ ప్రభుత్వం ఇప్పటివరకూ చెల్లించ లేదనే విషయాన్ని వైఎస్ జగన్ గుర్తు చేశారు. ఈ మొత్తం సకాలంలో విడుదల కాకపోవడం వల్ల రైతులకు ఉచిత పంటల బీమా చెల్లింపులు నిలిచిపోయే ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు.

మేం ఆదుకున్నాం..

ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఉచిత పంటల బీమా ప్రీమియం మొత్తాన్ని తమ ప్రభుత్వ హయాంలో ప్రతి సంవత్సరం ఏప్రిల్-మే నెలల్లో చెల్లించే వాళ్లమని, నష్టపోయిన రైతులను జూన్‌లో ఆదుకున్నామని జగన్ అన్నారు. ఖరీఫ్ పంట వేసే సమయానికి రైతులపై పైసా భారం పడకుండా ఉచిత పంటల బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించి సమర్థవంతంగా అమలు చేశామని చెప్పారు.

# ఈటల రాజేందర్ కు రేవంత్ గాలం.. బండి సంజయ్ కు చెక్..?

మొదటి పేజి తరువాయి

అనుకున్నట్టుగానే తెలంగాణలో కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చారు. ఇక ఆయన ఇప్పుడు మరో గోల్ పెట్టుకున్నాడు. అదే 2029 ఎలక్షన్స్. కాంగ్రెస్ లో ఇప్పుడు రేవంత్ బలంగా ఉన్నారు. ఇప్పుడు ఆయన్ను వ్యతిరేకించే వారే లేరు. పైగా నానాటికీ రేవంత్ టీమ్ కాంగ్రెస్ లో ఇంకా పెరుగుతూనే ఉంది. ఈ క్రమంలోనే ఆయన రాబోయే ఎన్నికల్లో గెలిచి మరోసారి సీఎం కావాలంటే బలమైన లీడర్లను తన వెంట ఉంచుకోవాలని డిసైడ్ అయిపోయారు. ఈ క్రమంలోనే ఆయన కన్ను ఓ బలమైన లీడర్ మీద పడింది. ఆయనే ఈటల రాజేందర్. యస్.. ఇప్పుడు ఈటల రాజేందర్ ను ఎలాగైనా సరే కాంగ్రెస్ లోకి తేవాలని రేవంత్ పట్టుదలతో ఉన్నారంట. ఈటలనే ఎందుకు అంటే.. దాని వెనకాల పెద్దప్లాన్ ఉంది. ఇప్పుడు తెలంగాణలో బీజేపీ క్రమంగా బలపడుతోంది. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో అధికారమే లక్ష్యంగా ముందుకు వెళ్తోంది. కాబట్టి ఆ బీజేపీ స్పీడుకు బ్రేకులేయాలంటే.. బలమైన లీడర్ ఈటల రాజేందర్ ను లాగేయాలని రేవంత్ భావిస్తున్నారు. ఈటల రాజేందర్ కు చాలా క్లీన్ ఇమేజ్ ఉంది. పైగా తెలంగాణ ఉద్యమంలో నెంబర్ 2గా ఉన్న వ్యక్తి. కేసీఆర్ ప్రభుత్వంలో అన్యాయానికి గురయ్యాడనే సింపతీ కూడా ఆయనకు ఉంది. మొన్నటి ఎన్నికల్లో కేసీఆర్ మీదనే పోటీ చేసి రాష్ట్రంలో ఓ చర్చ లేపిన వ్యక్తి ఈటల. పైగా తెలంగాణ వ్యాప్తంగా ఈటలకు ఫాలోవర్స్ ఉన్నారు. అనేక ప్రజా సంఘాలు, కార్మిక సంఘాల్లో ఈటలకు మంచి పట్టు ఉంది. కాబట్టి ఎలా చూసుకున్నా ఈటల వస్తే కాంగ్రెస్ కు



బలం పెరుగుతుందే తప్ప తగ్గదని రేవంత్ భావిస్తున్నారంట. పైగా ఉత్తర తెలంగాణలో కాంగ్రెస్ చాలా వీక్ గా ఉంది. దక్షిణ తెలంగాణతో పోలిస్తే ఉత్తర తెలంగాణలో కాంగ్రెస్ కు రాష్ట్రస్థాయి లీడర్ లేదు. ఇప్పుడు ఉత్తర తెలంగాణలో బీజేపీ రోజురోజుకూ బలపడుతోంది. కాబట్టి అక్కడ బీజేపీని కంట్రోల్ చేయాలంటే ఇప్పుడు కాంగ్రెస్ కు అన్ని వర్గాల్లో పట్టు ఉన్న లీడర్ అవసరం. ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్.. ఈ మూడు జిల్లాల్లో బీజేపీ ఎంత బలంగా ఉందో మొన్నటి ఎన్నికల్లోనే తేలింది. ఈ జిల్లాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న బండి సంజయ్ దూకుడుకు చెక్ పెట్టాలంటే ఆయన్ను ఢీకొట్టే లీడర్ ఈటలనే అని రేవంత్ ఫిక్స్ అయ్యారని తెలుస్తోంది. దాంతో పాటు కరీంనగర్ జిల్లాలో కేటీఆర్ కు గట్టి పోటీ ఇచ్చే లీడర్ గా ఈటల ఉంటాడని రేవంత్ ఆలోచిస్తున్నారు. కేటీఆర్ కు, బండి సంజయ్ లకు ఈటలతోనే చెక్ పెట్టాలని రేవంత్ ఆలోచిస్తున్నారు.

వాస్తవానికి ఈటల రాజేందర్ కమ్యూనిజం భావజాలం ఉన్న వ్యక్తి. సెక్యులరిజాన్ని ఎక్కువగా ఫాలో అవుతుంటారు. ఆయన మంత్రి పదవి పోయిన తర్వాతనే బీజేపీలోకి వెళ్లారు. కానీ ఎన్నడూ కూడా హిందూ భావజాలం గురించి మాట్లాడలేదు. బీజేపీలో హిందూ మత ఎజెండాను ఎత్తుకోని ఏకైక లీడర్ ఈటలనే అనిచెప్పుకోవాలి. ఇదే ఇప్పుడు ఆయన్ను బీజేపీలో ఇమడనివ్వట్లేదంట. మనసు చంపుకుని ఆయన పార్టీలో కొనసాగుతున్నాడంటున్నారు ఆయన సన్నిహితులు. పైగా మొన్న ఎంపీ ఎన్నికల్లో కిషన్ రెడ్డి కేంద్రమంత్రి అయ్యాడు కాబట్టి.. పార్టీ తెలంగాణ అధ్యక్షుడిగా ఈటల అవుతారని అంతా అనుకున్నారు. కానీ ఈటలకు చీఫ్ పదవి ఇవ్వడానికి తెలంగాణ బీజేపీ నేతలు అడ్డుపడుతున్నట్టు సమాచారం. ఎందుకంటే ఈటలకు హిందూత్వ ఎజెండా ఉండదని.. అలాంటి వ్యక్తికి పార్టీ అధ్యక్ష పదవి ఇస్తే బీజేపీ బలం తగ్గుతుందని వారు చెబుతున్నారంట. దాంతోనే ఈటల కొన్ని నెలలుగా బీజేపీలో అసంతృప్తిగా ఉన్నారని రేవంత్ రెడ్డి గ్రహించారు. ఇదే కరెక్ట్ సమయం అని భావిస్తున్నారంట. గతంలో ఈటల మంత్రి పదవి పోయినప్పుడు కూడా రేవంత్ మీడియా ముఖంగా ఈటలను కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. కానీ అప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా ఈటల బీజేపీలోకి వెళ్లారు. ప్రస్తుతం బీజేపీ మల్కాజిగిరి ఎంపీగా ఉన్న ఈటలకు భారీ పదవి ఇచ్చి మరీ తెచ్చుకోవాలని రేవంత్ భావిస్తున్నారంట. అవసరం అయితే ఎమ్మెల్సీ పదవి ఇచ్చి మంత్రి పదవి ఇవ్వడానికి కూడా రెడీగా ఉన్నారంట రేవంత్. పైగా హుజూరాబాద్ లో కాంగ్రెస్ కూడా అంత బలంగా లేదు కాబట్టి ఈటలనే బెస్ట్ ఆప్షన్ అవుతారు. మరి ఈటల ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.

## జయనగరం జిల్లాలో ఏనుగుల గుంపు హల్ చల్.. భయాందోళన ప్రజలు

మొదటి పేజి తరువాయి

అటవీ ప్రాంతం నుంచి గ్రామ శివారు ప్రాంతాల్లోకి తరచూ ఏడు ఏనుగులు వచ్చి సంచరిస్తున్నాయి. రాజులగుమడ, జేకే, గుమడ గ్రామాల మధ్య పంట పొలాల్లో బీభత్సం సృష్టిస్తున్నాయి. మొక్కజొన్న, వరి, చెరుకు పంటలను ధ్వంసం చేస్తున్నాయి. అయితే గున్నకు ఆడ ఏనుగు జన్మనిచ్చింది. ఈ గున్న ఏనుగుకు సెక్యూరిటీగా పెద్ద ఏనుగులు కాపలా కాస్తున్నాయి. అయితే రాత్రి సమయంలో గ్రామాల్లోకి సైతం వస్తున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. దీంతో అటవీ అధికారులు రక్షణ చర్యలు చేపట్టారని, రాత్రంతా గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేశారని తెలిపారు. ఇప్పటికే పలుసార్లు తమ గ్రామాల వైపు వచ్చాయని, పంట పొలాలను ధ్వంసం చేశాయని అంటున్నారు. అటవీ అధికారులు కేవలం ట్రాకింగ్ చేస్తున్నారని, నివారణ చేయలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గ్రామాల్లోకి రాకుండా ఏనుగులను కట్టడి చేయాలని కోరారు.

## హైదరాబాద్‌లో అమెజాన్ వెబ్ సర్వీసెస్ విస్తరణ

మొదటి పేజి తరువాయి

అమెజాన్ వెబ్ సర్వీసెస్ డేటా సెంటర్ ప్లానింగ్ అండ్ డెలివరీ వైస్ ప్రెసిడెంట్ కెర్రీ పర్సన్, కంపెనీ ప్రతినిధి బృందంతో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమావేశమయ్యారు.

తెలంగాణలో డేటా సెంటర్ కార్యకలాపాలపై చర్చలు జరిపారు.

ఇప్పటికే తెలంగాణలో అమెజాన్ కంపెనీ కార్యకలాపాలను విస్తరించింది. ప్రపంచంలోనే అమెజాన్ కంపెనీకి చెందిన అతిపెద్ద కార్పొరేట్ భవనం హైదరాబాద్‌లో ఉంది. గత ఏడాది అమెజాన్ డెడికేటేడ్ ఎయిర్ కార్గో నెట్‌వర్క్ 'అమెజాన్ ఎయిర్' ప్రారంభించింది. అమెజాన్ వెబ్ సర్వీసెస్ కు సంబంధించి హైదరాబాద్‌లో మూడు డేటా సెంటర్లు ఇప్పటికే పనిచేస్తున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్ ఆధారిత సేవలతో కొత్త హైపర్ స్కేల్ డేటా సెంటర్‌తో పాటు తమ వ్యాపారాన్నివిస్తరించే ఆలోచనలను ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. అమెజాన్‌తో చర్చలు విజయవంతమయ్యాయని ప్రకటించారు. ప్రభుత్వం తరఫున తగినంత సహకారంతో పాటు ఉత్తమమైన ప్రోత్సాహకాలు ని వారికి హామీఅందిస్తామ ఇచ్చినట్లు చెప్పారు. రాష్ట్రంలో భారీ విస్తరణకు కంపెనీ ముందుకు వస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. అమెజాన్ వెబ్ సర్వీసెస్ వైస్ ప్రెసిడెంట్ కెర్రీ పర్సన్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో తమ క్లౌడ్ సదుపాయాలను మరింత విస్తరించే అవకాశాలపై ఆనందం వ్యక్తం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో అమెజాన్ వెబ్ సర్వీసెస్ క్లౌడ్ సేవల వృద్ధికి హైదరాబాద్ కీలక పాత్ర పోషిస్తుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం డిజిటల్ వృద్ధిలో ఆశించిన లక్ష్యాలను అందుకునేందుకు తమ కంపెనీ భాగస్వామ్యం తప్పకుండా ఉంటుందన్నారు.

## అమెరికా వెళ్లే యువతకు ఈ శిక్షణా సంస్థ మంచి అవకాశం

గుంటూరు: అమెరికాలో స్థిరపడిన ప్రవాసాంధ్రులు తిరిగి వచ్చి రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కోరారు. గుంటూరులోని ఫాంగ్ టెక్ ల్యాబ్ ఐటీ ట్రైనింగ్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. సంస్థ నిర్వాహకులు జాగర్లమూడి వెంకట్ ట్రైనింగ్ సెంటర్ వివరాలను మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ.. అమెరికా వెళ్లాలనుకునే యువతకు ఐటీ రంగంలో మరింత నైపుణ్యంతో కూడిన కోచింగ్ అందించేందుకు ఈ సెంటర్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సరైన గైడెన్స్ లేక అమెరికా వెళ్లిన విద్యార్థులు పార్ట్ టైమ్ ఉద్యోగాలు చేస్తూ ఇబ్బందులు పడుతున్నారని, ఇలాంటి సంస్థలో శిక్షణ తీసుకుని వెళ్తే అమెరికాలో బ్బందులు పడాల్సిన అవసరం ఉండదన్నారు.

## నా తల్లి ప్రాణాలను కాపాడినందుకు ఇండియాకు కృతజ్ఞతలు

మొదటి పేజి తరువాయి

ఈ నేపథ్యంలో ఆమె కుమారుడు సజీబ్ వాజెద్ జాయ్ కష్ట సమయాల్లో తన తల్లికి ఆశ్రయం ఇచ్చి ఆమె ప్రాణాలను కాపాడి నందుకు, సురక్షితంగా ఉంచి నందుకు ఇండియాకు, మోదీ ప్రభుత్వా నికి కృత జ్ఞతలు తెలిపారు. వాషింగ్టన్ నుండి ఎయఫ్‌పి కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె కుమారుడు మాట్లాడుతూ, ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో ఉన్న, తాత్కాలిక ప్రభుత్వం పూర్తిగా శక్తిలేనిదని అన్నారు. కొద్ది నెలల్లో ఎన్నికలు జరగాలని కోరుకుంటున్నాను, ఆలస్యం చేస్తే ప్రమాదాలు ఉంటాయని వాజెద్ హెచ్చరించారు. ఎన్నికలు నిర్వహించడం వారి శ్రేయస్సుకు అవసరం. ప్రజల చట్టబద్ధత, నిజమైన అధికారం కలిగిన చట్టబద్ధమైన ప్రభుత్వం తిరిగి రావడానికి అవకాశం లభిస్తుందని ఆయన అన్నారు. అవామీ లీగ్ సభ్యులు ఆమె పారిపోయినప్పటి నుంచి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. వారిపై ప్రతీకార దాడులు జరిగాయి, పార్టీ కార్యాలయాలయా తగులబెట్టారు. అయితే దాదాపు 170 మిలియన్ల జనాభా ఉన్న దేశ రాజకీయ భవిష్యత్తుకు పార్టీ కీలకమని వాజెనారు. ద్ అన్మాకు పది లక్షల మంది అనుచరులు ఉన్నారు. అవామీ లీగ్ లేకుండా బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్యాన్ని స్థాపించలేరు. దేశంలోని సగం మంది ప్రజలు దీనిని ఎప్పటికీ అంగీకరించరని చెప్పారు. అలాగే, ఈ ఆందోళనల వెనుక విదేశీ శక్తులు ఉన్నాయన్న ఆరోపణలపై ఆయన మాట్లాడుతూ, నేను నమ్ముతున్నాను, ఈ అల్లర్ల వెనుక విదేశీ హస్తం ఉండవచ్చని అన్నారు. నా తల్లి తన దేశం విడిచి వెళ్లాలని ఎప్పుడూ కోరుకోలేదు, అక్కడే పదవీ విరమణ చేయాలనేది ఆమె కల. కానీ పరిస్థితులు ఇలా మారిపోయాయని వాజెద్ పేర్కొన్నారు.

# అధికారం పోవడంతో జగన్ కు మతిభ్రమించింది

మొదటి పేజి తరువాయి

మతిభ్రమించినట్లు ఉందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత బుద్ధా వెంకన్న మండిపడ్డారు. ఆయన ఏం మాట్లాడుతున్నారో ఆయనకే అర్థం కావడంలేదని విమర్శించారు. సీఎంగా ఉన్న సమయంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని అవమానించి, రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేశారంటూ వెంకన్న తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రజల సొమ్ముతో విలాసాలు చేస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డ జగన్ కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. విజయవాడలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసి రూ. 404 కోట్లు ఖర్చయినట్లు లెక్కలు చెప్పారని, అందులో రూ.226 కోట్లను జగన్ నొక్కేసారని ఆరోపించారు. చివరికి అంబేద్కర్ విగ్రహానికి కూడా వైసీపీ రంగులు వేసి ఆ మహానుభావుడిని అవమానించారని గుర్తుచేశారు. విగ్రహంపైన అంబేద్కర్ పేరు కంటే తన పేరునే పెద్దగా రాయించుకున్నారని ఫైర్ అయ్యారు. ఇది సహించలేక అంబేద్కర్ అభిమానులు జగన్ పేరును తొలగించి ఉండవచ్చని చెప్పారు. అంబేద్కర్‌ను జగన్ అడుగడుగునా అవమానించారని, దళితులపై దమనకాండకు పాల్పడిన వారిని కాపాడారని ఆరోపించారు.

మీలో మీరు కొట్టుకుని మాపై నిందలా?

రాష్ట్రంలో ఇటీవల జరిగిన గొడవలతో టీడీపీకి సంబంధం లేదని బుద్ధా వెంకన్న స్పష్టం చేశారు. వైసీపీ నాయకులు వాళ్లలో వాళ్లు కొట్టుకుని చనిపోతే టీడీపీపై జగన్ నిందలు వేశారని ఆరోపించారు. జగన్ కు అసలు అంబేద్కర్ పేరును కూడా ఎత్తే అర్హత లేదన్నారు. దళితుల సంక్షేమం కోసం తెచ్చిన 27 సంక్షేమ పథకాలను నిలిపేసిన చరిత్ర జగన్ ది అని మండిపడ్డారు. దళితులపై అఘాయిత్యాలకు పాల్పడ్డ దోషులను ఎంతమందిని జగన్ తన పాలనలో పట్టుకున్నారో చెప్పాలని నిలదీశారు. డ్రైవర్ ను చంపి, మృతదేహాన్ని ఇంటికి తీసుకువెళ్లి ఇచ్చిన ఎమ్మెల్సీని కనీసం పార్టీ నుంచి సస్పెండ్ చేయలేదని బుద్ధా వెంకన్న గుర్తుచేశారు. అమరావతిలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారని, ఎట్టి పరిస్థితుల్లోనూ విగ్రహం ఏర్పాటు చేసి తీరతామని చెప్పారు.

అభివృద్ధి ఎలా ఉంటుందో జగన్ కు చూపిస్తాం..

సీఎం చంద్రబాబు సారథ్యంలో ఏపీ అభివృద్ధి ఎలా ఉంటుందో జగన్ కు చూపిస్తామని బుద్ధా వెంకన్న చెప్పారు. సంపద సృష్టి లేకుండా అభివృద్ధి ఎలా జరుగుతుందో జగన్‌కు తెలియదన్నారు. రెచ్చగొట్టే ట్వీట్లు పెట్టి జగన్ రాక్షస ఆనందం పొందుతున్నారని, కులాల మధ్య చిచ్చు పెట్టి ఏపీకి పరిశ్రమలు రాకుండా అడ్డుకుంటున్నాడని జగన్ పై విరుచుకుపడ్డారు. అయితే, చంద్రబాబు పాలనా దక్షత ముందు జగన్ ఆటలు సాగవన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర అభివృద్ధికి జగన్ సహకరించాలని, కాదని కుట్రలు చేస్తే ప్రజలే ఆయనను తరిమి కొడతారని బుద్ధా వెంకన్న హితవు పలికారు.

## శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానం నందు ప్రతేక పూజలు నిర్వహించిన ఆకుపాటి



ప్రకాశం జిల్లా బ్యూరో, (**శుభోదయం న్యూస్** ): ప్రకాశం జిల్లా లోని ప్రముఖ పుణ్య గ్రామమునందు వెలసి ఉన్న శ్రీ నారాయణస్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన టీడీపీ నాయకులు పామూరు పట్టణ రెండవ ప్రాదేశి ఎంపీటీసీ డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ తదుపరి ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ, కొమ్మినేని వెంకట్రావు లు స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి ప్రసాదాలు అందజేసినారు ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ నీరుకట్టు రసూల్ గాడి మాలకొండయ్య గంధం వీరనారాయణ బండి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా జరిగిన ఆర్యవైశ్య సంఘం పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం

### ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు మారుతి రావు ను అభినందించిన ప్రముఖులు.




ప్రకాశం జిల్లా బ్యూరో, (**శుభోదయం న్యూస్** ): ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ సభ్యులుగా ఆదివారం ఒంగోలులో ప్రమాణ స్వీకారం చేసిన కనిగిరి ఆర్యవైశ్యులకు పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. ఆర్యవైశ్యుల సంఘం ప్రధాన కార్యదర్శులుగా కోటా సురేష్ కుమార్, ఓలేటి చిన్న, కొప్పరపు సత్యనారాయణ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు కొలిపర్తి మారుతి కుమార్ , గౌరవ సలహాదారులు వివి మనోహర్ రావు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ క్రమంలో కనిగిరి ఆర్యవైశ్యులు అద్దంకి పెదరంగబాబు, తాళ్లూరి మహేష్ ,వెలుగూరి చంద్ర శేఖర్ ,చక్క వరప్రసాద్, కోట అంజి,తాళ్లూరి రామసుబ్బయ్య, కోట రాజా, గొంట్ల మల్లికార్జున, కోట సురేష్




కుమార్, ఐతాసుబ్బయ్య, చెన్న సుబ్రహ్మణ్యం, మామిడి రమేష్, తడికమళ్ళ వెంకటేశ్వరరావు, చలవాది బాబు, నార్లపాటి కిరణ్, పైడిమర్రి కొండలు, చలవాది నారాయణ, పామూరు నుంచి మెంటా నరసింహారావు, తడికమల సుబ్బారావు, సరాబుచంద్ర, ముప్పసాని గణేష్, పోకూరి ప్రసాద్, సోమిశెట్టి వేణుగోపాలరావు, సోమిశెట్టి సత్యనారాయణ, దర్శి నాగేశ్వరరావు పలువురు ఆర్యవైశ్యులు పాలకవర్గం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యుల సంఘం నూతన పాలకవర్గ సభ్యులు జిల్లా ఆర్యవైశ్యుల సంఘం నూతన అధ్యక్షుడు కోట హనుమంతరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## డయేరియా వ్యాధి ప్రబలం కాకుండా జాగ్రత్తలు పాటించాలి

### డయేరియా వ్యాధి పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి




కారంపూడి మండలం, (**శుభోదయం న్యూస్** ): పల్నాడు జిల్లా కారంపూడి మండలం,ఒప్పిచర్ల ఆరోగ్య కేంద్రం-2లో డయేరియా వ్యాధి పై ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్లు ప్రతి ఇంటికి వెళ్లి డయేరియా వ్యాధిపై అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం సిబ్బంది మాట్లాడుతూ కలుషిత తాగునీరు, జంక్‌ఫుడ్ తీసుకోవడం వల్ల, వ్యక్తిగత శుభ్రత పాటించకపోవడం వల్ల డయేరియా సోకుతుందని తెలిపారు. కనుక ప్రతిఒక్కరూ మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ముఖ్యంగా భోజనం చేసేటప్పుడు చేతులు శుభ్రం చేసుకోవాలని సూచించారు. దోమ కాటుకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలానే ముఖ్యంగా.. కాచి చల్లార్చిన మంచినీళ్లు తాగాలంటూ సూచించారు. డయేరియా సోకితే చేపట్టాల్సిన చర్యలపై వివరించారు. కాబట్టి ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలంటూ సిబ్బంది సూచించారు. ఎవరికైనా డయేరియా వ్యాధి లక్షణాలు వచ్చినట్టు ఉంటే వెంటనే ఒప్పిచర్ల ఆరోగ్య కేంద్రం కానీ,, మండల ఆరోగ్య కేంద్రం ను సందర్శించాలంటూ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమ్య, సిహెచ్‌ఓ కే. మల్లయ్య, నాగజ్యోతి, ఏఎన్ఎం అపర్ణ, ఆశ వర్కర్లు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పలు దేవాలయాల్లో పూజలు చేపట్టిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి



కారంపూడి మండలం, (**శుభోదయం న్యూస్** ): పల్నాడు జిల్లా కారంపూడి మండలంలోని పలు దేవాలయాల్లో ఆదివారం మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా మండలంలోని పేట సన్నిగండ్ల శివారులోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక హోమం కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం ఆయన దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అలాగే ఒప్పిచర్ల గ్రామంలోని శ్రీ పోలేరమ్మ తల్లి కొలుపుల జాతర కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన





దేవాలయంలో అమ్మవారికి పట్టు వస్త్రములు సమర్పించి, పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలేరమ్మ అమ్మవారి ఆశీస్సులతో ఈ ప్రాంత ప్రజలు పాడి పంటలతో సుఖసంతోషాలతో ఉండాలని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంగులూరి. అంజయ్య, పంగులూరి. పుల్లయ్య, చప్పిడి రాము, బొల్లినేని శీను, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, గుండాల శ్రీనివాస్ కూరపాటి, ప్రసాద్, చావా. వీరాంజనేయులు తదితర నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.


## రెండు టాటా ఏసీలలో 40 క్వింటాల రేషన్ బియ్యం పట్టుకున్న పోలీసులు



మైలవరం రిపోర్టర్: ఎన్టీఆర్ జిల్లా (**శుభోదయం న్యూస్** ): గంపలగూడెం మండలం ప్రభుత్వాలు మారిన అక్రమార్కుల తీరు మారడం లేదు. ప్రజా పంపిణీ వ్యవస్థలో భాగంగా ప్రభుత్వం పేదలకు బియ్యం అందజేస్తున్న విషయం తెలిసిందే.ఆ బియ్యాన్ని కొందరు అక్రమ వ్యాపారులు సొమ్ము చేసుకుంటూ లక్షలు గడిస్తున్నారు.అందులో భాగమే శనివారం రాత్రి ఊటుకూరు లో అక్రమంగా, తరలిస్తూ, పోలీసులకు పట్టుబడ్డారు. స్థానిక ఎస్సై ఎస్ శ్రీనివాస్ తెలిపిన వివరాలు ప్రకారం నెమలి నుండి మధిర వైపుకు తరలిస్తుండగా, రెండు టాటా ఏసీల్లో బియ్యాన్ని తరలిస్తూ,పట్టుపడ్డారని చెప్పారు. వాహనాల తనిఖీలో భాగంగా ఈ విషయం వెల్లడైందన్నారు. రెండు వాహనాల్లో 40 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉన్నట్లు వివరించారు. సదరు వాహనాలను వశపరచుకొని స్టేషన్లో భద్రపరిచారు. ఈ విషయమై కేసు నమోదు చేస్తామని ఎస్సై శ్రీనివాస్ వివరించారు.

## అస్త్ర శస్త్రాలను సిద్ధం చేస్తున్న ఆశావాహ సర్పంచ్ అభ్యర్థులు

### కుల సమీకరణలే ప్రధానం అంటున్న విశ్లేషకులు



ప్రకాశం జిల్లా బ్యూరో, (**శుభోదయం న్యూస్** ): స్థానిక సంస్థల ఎన్నికలకు సమయం ఎక్కువగా ఉన్న కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో మాత్రం సర్పంచ్ అభ్యర్థుల ఆశావహుల లిస్టు రోజురోజుకు పెరుగుతూ పట్టణ ప్రజల్లో ఆసక్తిని రేకెత్తిస్తుంది. తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల నాయకులు అంతర్గతంగా పావులు కదుపుతూ ముమ్మర ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. రానున్న ఎన్నికలు గతానికి భిన్నంగా కేవలం సామాజిక వర్గాల ప్రభావంతో ఎన్నికల్లో విజయ అవకాశాలు ఉంటాయి అనుటలో ఎటువంటి అనుమానం అక్కర్లేదు అని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటికే కొంతమంది వారికున్న పరిచయాలతో సర్పంచ్ స్థానంపై కర్చీప్ వేసి అధిష్టానం పిలుపు కోసం ఎదురుచూస్తూ ఉన్నారు.. సామాజిక వర్గాల వారీగా ఆశావహుల లిస్టు ఈ విధంగా ఉన్నది. ఆర్యవైశ్య సామాజిక వర్గం నుంచి డివి మనోహర్, సోమిశెట్టి వెంకటనారాయణ, మెంటా నరసింహారావు, పందిటి హరీష్, తడిక మల్ల సుబ్బారావు, దర్శి రాము ల పేర్లు విస్తృతంగా ప్రచారంలో ఉన్నవి. మరొక బలమైన కాపు సామాజిక వర్గం నుంచి ఉప్పలపాటి హరిబాబు, ఆకుపాటి వెంకటేష్, వెంగల్ శెట్టి బాబురావు, పిడుగు శ్రీనివాసులు, వరికూటి చిరంజీవి ల పేర్లు విస్తృతంగా ప్రచారంలో ఉన్నవి. రెడ్డి సామాజిక వర్గం నుంచి మాజీ ఎంపీటీసీ కోటిరెడ్డి రేసులో ఉండగా ముస్లిం సామాజిక వర్గం నుంచి రెండు పెద్ద కుటుంబాల కుమారులు కూడా రేస్ లో ఉన్నారు. వైశ్య సామాజిక వర్గం నుంచి మరో ఇద్దరు కూడా రేస్ లో ఉన్నారు. ఇదిలా ఉంటే కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఎవరికి ఎన్ని మార్కులు వేస్తారో, ఎవరిని ఆశీర్వదిస్తారో వేచి చూడాలి.

## రెల్లి కులాల సంక్షేమ సంఘం నూతన సభ్యుల కార్యవర్గ నియమకం, ప్రమాణ స్వీకారం....



రాజమహేంద్రవరం,(**శుభోదయం న్యూస్** ): స్థానిక తాడితోటరెల్లి వీధి కుంచమాంబ పోలమాంబ వారి ఆలయ సన్నిధి నందురెల్లికులాల సంక్షేమ సంఘం రాజమహేంద్రవరంనగర నూతన సభ్యుల కార్యవర్గ నియామక మరియు ప్రమాణ స్వీకారం కార్యక్రమం నగర రెల్లికులసంక్షేమ సంఘం నూతనంగా ఎన్నిక కాబడిన నగరఅధ్యక్షులుముత్యాల పెద్దబాబు ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు... ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాజమహేంద్రవరం సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, జనసేన పార్టీ రాజమండ్రి సిటీ ఇంచార్జ్ అను శ్రీ సత్యనారాయణ, జనసేన పార్టీ రాజమండ్రి సిటీ మున్సిపల్ కార్పొరేషన్ ఇంచార్జ్ వై శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవిన్, ముఖ్యఅధితులు గాపాల్గున్నారు. ఈకార్యక్రమంలో ముందుగ రెల్లి కులాల సంక్షేమ సంఘంరాష్ట్ర అధ్యక్షులు నీలాపు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇటీవల ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో రెల్లి వారి ఉప కులాల వారికి ఐదు శాతం జనరల్ రిజర్వేషన్ అమలు చేసే విధంగా ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వారిద్రుష్టికి తీసుకువెళ్లాలనిఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కు తెలిపారు... సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ముందుగా నగర అధ్యక్షులు ముత్యాల పెద్దబాబు కు మరియు కమిటీ నూతన సభ్యులుకు శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సీ కులాలలో రెల్లి కులం వెనుకబడి ఉందని చెప్పడంలో నిజం ఉందని, జిల్లాల వారీగా అక్కడ ఉన్నటువంటి జనాభా ప్రాతిపదిక మీద రిజర్వేషన్ కల్పించడంలో తమ వంతు కృషి చేస్తానని తెలిపారు.. రెల్లికులాల వారు అందరు ఒకచోటకు చేరుకొని మీటింగ్ పెట్టుకొని జనాభా శాతం ఎంత ఉందో తెలుసుకొని పూర్తి వివరాలు ప్రభుత్వానికి తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈకార్యక్రమంలోరెల్లికుల పంచాయతీ పెద్దలు, జిల్లాఅధ్యక్షులు యర్రంశెట్టి రాజకుమార్ నగర ఉపాధ్యక్షులుబంగారునాగేశ్వరావు, నీలాపు సత్యన్నారాయణ,వడ్డాది సింహాచలం,, బంగారు సత్యం అప్పారావు, ముత్యాల మురళి కృష్ణ,కారంగి వీర్రాజు,ముత్యాల పోలమ్మ, కాకిశారదా, భూపతి శ్యామల,మరియు నూతనంగా ఏర్పాటు చేసిన రెల్లికులయువ నాయకులు మహిళలు ఈకార్యక్రమంలో భారీస్థాయిలోపాల్గని విజయవంతం చేశారు.

## సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తప్పవు

### విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్
### మతాలు, కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టినా, వ్యక్తిత్వ హననంకు పాల్పడినా ఉపేక్షించేది లేదన్న ఎస్పీ




స్టేట్ బ్యూరో, (**శుభోదయం న్యూస్** ): సోషల్ మీడియాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా అనుచితమైన పోస్టులు పెట్టి, విద్వేషాలు రెచ్చగొట్టే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆగస్టు 11న హెచ్చరించారు. సోషల్ మీడియా ప్రభావం తీవ్రంగా ఉన్న ప్రస్తుత తరుణంలో వాస్తవాలను వక్రీకరిస్తూ మతాలను, కులాలను, పార్టీలను రెచ్చగొడుతూ వ్యక్తిత్వ హననంకు పాల్పడుతూ ట్విట్టరు, ఫేస్ బుక్, ఇనస్టాగ్రాం, యూట్యూబు, టెలిగ్రాం, వాట్సాప్, లింకిడిన్ వంటి సోషల్ మీడియా ప్లాట్ ఫార్మ్ లో ఎవరికి తోచిన విధంగా వారు పోస్టులు పెట్టి మతాలు, కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ, వ్యక్తిత్వ హననంకు పాల్పడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై జిల్లా పోలీసుశాఖ ప్రత్యేకంగా నిఘా పెట్టిందన్నారు. ఇందుకుగాను ఒక పోలీసు బృందాన్ని ప్రత్యేకంగా నియమించి, సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను నిరంతరం పర్యవేక్షి స్తున్నారన్నారు. ఈ బృందం అందుబాటులో ఉన్న సాంకేతికతను వినియోగించుకొని, విద్వేషాలను రెచ్చగొట్టే ఉద్దేశ్యంతో పోస్టులు పెట్టిన వ్యక్తుల వివరాలను రాబట్టి, వారికి నోటీసులు జారీ చేసి, వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టేందుకు ఉపక్రమిస్తుందన్నారు. ఈ బృందం ఒక ఇన్స్పెక్టరు స్థాయి అధికారి పర్యవేక్షణలో ఒక సబ్ ఇన్స్పెక్టరు, సాంకేతిక పరిజ్ఞానం కలిగిన ఆరుగురు పోలీసు సభ్యులతో పని చేస్తుందని జిల్లా ఎస్పీ తెలిపారు. కావున, ప్రజలు సోషల్ మీడియా ప్లాట్ఫారమ్స్ అయిన ట్విట్టరు, యూట్యూబు, వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రాం, టెలిగ్రాం, లింకిడిన్ వంటి వాటిని వినియోగిస్తున్న సమయంలో విజ్ఞతతో వ్యవహరించాలన్నారు. తాము పోస్టు పెట్టేటపుడు ఇతరుల మతాలు, కులాలు, మనోభావాలకు, వ్యక్తిత్వానికి భంగం కలిగించకుండా ఉండాలన్నారు. పోస్టుల్లో వాస్తవాలను వక్రీకరించడం, వాస్తవాలు తెలుసుకోకుండా పోస్టులు చేయడం వలన ఇతరుల మనోభావాలు దెబ్బ తింటాయన్న వాస్తవాన్ని ప్రతీ ఒక్కరూ గమనించాలన్నారు. సోషల్ మీడియాను పాజిటివ్ విషయాలను విస్తృతం చేసేందుకు, దూర ప్రాంతాల్లో ఉన్న మిత్రులు, బంధువులను దగ్గరి చేర్చే విధంగా వినియోగించుకోవాలని కోరారు. చాలామంది యువత సోషల్ మీడియాకు అలవాటు పడి, సోషల్ మీడియాలో చురుకుగా ఉండాలనే లక్ష్యంతో ఫేక్ అకౌంట్స్ ప్రారంభించి, అనుచిత పోస్టులు పెట్టి, చట్టాన్ని అతిక్రమిస్తున్నారన్నారు. అంతేకాకుండా,తమ విలువైన సమయాన్ని వృధా చేసుకొంటూ, లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమవుతున్నారన్నారు. యువత, ప్రజలు సోషల్ మీడియాను పాజిటివ్ కోణంలో వినియోగించుకొని, సాంకేతికతను అందిపుచ్చుకొని, నిర్దేశించుకున్న లక్ష్యానికి చేరుకోవాలన్నారు. సోషల్ మీడియాలో చురుకుగా ఉన్నామని ఇతరుచే గుర్తింపు పొందేందుకు విద్వేషాలు రెచ్చగొడుతూ, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపైనా, వారిని ప్రోత్సహించే వారిపైనా చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ నెటిజనులను హెచ్చరించారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

### ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే తనయుడు డాక్టర్ చదలవాడ ఆదిత్య



నరసరావుపేట, (**శుభోదయం న్యూస్** ): పల్నాడు జిల్లా నరసరావుపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి పెదకాకాని గుంటూరు మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆంధ్రప్రదేశ్ వారు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరము స్థానిక డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణంలో ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసన సభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు తనయుడు డాక్టర్ చదలవాడ ఆదిత్య బాబు,రోటరీ క్లబ్ ఫాస్ట్ గవర్నర్ తాళ్ల రాజశేఖర్ రెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ ఎం సుమిత్ర కుమార్, రోటరీ క్లబ్ అధ్యక్షులు



కపిలవాయి రాజేంద్రప్రసాద్, సెక్రెటరీ సాతులూరి శివకుమార్, ట్రెజరర్ కట్టమూరి ఆంజనేయులు, రోటరీ క్లబ్ డైరెక్టర్స్ యస్.కె.జిలానీ మాలిక్, కపిలవాయి రమేష్ చంద్ర దత్,జమ్ముల రాధాకృష్ణ,కొత్తూరి శ్రీనివాసరావు,రాయల శ్రీనివాసరావు, పొట్టి శశిభూషణ్, వేమా వెంకటేశ్వరరావు, పోటు అచ్యుత్, ఎన్ మల్లికార్జునరావు, చెక్క రాజేష్, శంకర్ కంటి వైద్యులు డాక్టర్ కీర్తి, డాక్టర్ అబోలి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో రోటరాక్ట్ ప్రెసిడెంట్ ఇమిడి సెట్టి మల్లేష్, సెక్రెటరీ భరత్ రుద్ర, సభ్యులు సాతులూరి శంకర్,శంకర్ కంటి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ వైద్య శిబిరానికి చుట్టుపక్కల ఉన్న చంద్రబాబు నాయుడు కాలనీ, బీసీ కాలనీ, ఎస్.ఆర్.కె.టి.కాలనీ, క్రిస్టియన్ పాలెం, బరంపేట తో పాటూ ఎక్కువ శాతం గ్రామీణ ప్రాంతాల నుండి కొండ కావూరు,గురయపాలెం, అమీన్ సాహెబ్ పాలెం మరియు ఆయా నియోజకవర్గాల నుండి మాచర్ల, కారంపూడి,వినుకొండ, తదితర ప్రాంతాల నుండి ఎక్కువ మంది కంటి వైద్య శిబిరానికి విచ్చేశారు.ఈ కంటి వైద్య శిబిరంలో 250 మంది పరీక్షలు చేయించుకోగా 90 మంది ఆపరేషన్ కు సెలెక్ట్ అయ్యారు.11 వ తేదీన అనగా ఈ రోజు 30 మంది, ఈనెల 13వ తేదీన 60 మందికి ఆపరేషన్ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు తనయుడు డాక్టర్ చదలవాడ ఆదిత్య బాబు మాట్లాడుతూ వైద్య శిబిరాలు ఏర్పాటు చేయటం అనేది చాలా తక్కువ శాతం ఉంటుందని, మెడికల్ క్యాంపులు ఏర్పాటూ చేయటం అనేది ఒక మంచి ఆలోచనని,ఈ క్యాంపు ఏర్పాటు చేసిన రోటరీ క్లబ్ వారికి ప్రతి ఒక్కరు అభినందించాలని, ప్రతి ఒక్కరికి కంటి చూపు ముఖ్యమని, పరీక్షలు చేయించుకున్న ప్రతి ఒక్కరు డాక్టర్లు చెప్పినా సూచనలు పాటించాలని, పేర్కొన్నారు.

## కుక్క కాటు చాలా ప్రమాదకరం

### ఈ సీజన్లో కుక్కలతో జాగ్రత్తగా ఉండండి : డాక్టర్ ధర్మరాజు



తనకల్లు, (**శుభోదయం న్యూస్** ): కుక్క కాటు చాలా ప్రమాదకరమని ఈ సీజన్లో కుక్కలతో జాగ్రత్తగా ఉండాలని డాక్టర్ ధర్మరాజు తెలిపారు. కుక్క కరిస్తే కింద తెలిపిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. 1).కుళాయి కింద 15 నుంచి 20 నిమిషాల పాటు గాయాన్ని శుభ్రపరచాలి 2). గవర్నమెంట్ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న రెండు రకాల ఇంజక్షన్స్ వేసుకోవాలి అందులో ఒకటి గాయం దగ్గర వేసేది రెండోది చేతికి. 3).చేతికి వేసుకోవాల్సిన ఇంజక్షన్ ఒకటి వేసుకున్న రోజుతో లెక్క ప్రకారం ఈ కింద సూచించిన రోజులలో వేసుకోవాలి. 0. మొదటి సూది 3. మూడు రోజుల తర్వాత 7 ఏడు రోజుల తర్వాత 14 పద్నాలుగు రోజుల తర్వాత 28 రోజుల లో ఇంజెక్షన్ వేసుకోవాలి 4).గాయాన్ని రోజు శుభ్రపరుస్తూ గాయం మానుతుందో లేదో చూసుకుంటూ తగిన జాగ్రత్తలు తీసుకుంటూ తగిన తిండి జాగ్రత్తలు తీసుకుంటూ గాయం మానకుండా చీము పడుతుందా లేదో గమనిస్తూ ఉండాలి 5) ఒకవేళ గాయం మానకుండా చీము పడుతూ ఉంటే వెంటనే డాక్టర్ను సంప్రదించి తగిన జాగ్రత్తలు తీసుకుంటూ కట్టుకట్టుకుంటూ ఉండాలి 6) గాయాన్ని ఎటువంటి పరిస్థితుల్లో స్పిరిట్ హైడ్రోజన్ ప్రాక్సైడ్ టించరు లాంటి వాటితో క్లీన్ చేయకూడదు7). గాయాన్ని కేవలం నార్మల్ సెలైన్ అని బాటిల్ నీళ్లతో క్లీన్ మాత్రం చేసి... ఆయింట్మెంట్ అప్లై చేయాలి

## మినీ గోకులం షెడ్డు నిర్మాణానికి దరఖాస్తు చేసుకోండి

తనకల్లు, **(శుభోదయం న్యూస్ ):** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా షెడ్లు నిర్మించుకొనుటకు జాబ్ కార్డు కలిగిన పాడి పశువులు, గొర్రెలు మేకలు, కలిగిన చిన్న సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలు మరియు షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలవారు,ఈ పథకాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా పశుసంవర్ధక శాఖ ఏడి సోమనాథ్ కోరారు.దీనికి సంబంధించిన అప్లికేషన్ కొరకు సమీప రైతు సేవా కేంద్రం లేదా పశువైద్యశాలలో సంబంధిత అధికారులను సంప్రదించాలని ఆయన అన్నారు.

## పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక ధన్యవాదాలు

### జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సోంపాల్యం నాగభూషణ

తనకల్లు, **(శుభోదయం న్యూస్ ):** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపిన జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షులు సోంపాలెం నాగభూషణ. రాష్ట్రంలో సంచలనం నిర్ణయం తీసుకున్నటువంటి పంచాయతీరాజ్ మంత్రివర్యులు పవన్ కళ్యాణ్ కు నా ప్రత్యేక ధన్యవాదాలు. ఎందుకంటే ఆగస్టు 15న జరగబోయే వేడుకలకు ప్రతి పంచాయతీకి పదివేల రూపాయలు మేజర్ పంచాయతీ 25 వేలరూపాయలు ప్రకటించినందుకు పవన్ కళ్యాణ్ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆయన అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క పంచాయతీ లో ఉన్నటువంటి పంచాయతీ ప్రెసిడెంట్, పంచాయతీ సెక్రెటరీ ప్రతి ఒక్కరు కూడా ఒక పండగ వాతావరణం లో జరిపించాలని అదేవిధంగా కదిరి నియోజవర్గం మన ప్రియతమ నాయకుడు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో కదిరి నియోజక ఉన్నటువంటి ఆరు మండలాలకు సంబంధించిన పంచాయితీలో ఆగస్టు 15 నాడు ఉదయం ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఈకార్యక్రమంవిజయవంతం చేయాలని ఆయన కోరారు.

## రెండు లీటర్ల నాటుసారా సీజ్, 2000 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం





స్టేట్ బ్యూరో, **(శుభోదయం న్యూస్ ):** జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్, ఐపిఎస్ ఆదేశాలతో ఆగష్టు 11న కొత్తవలస సిఐ శ్రీ షణ్ముఖరావు ఆధ్వర్యంలో వల్లంపూడి ఎస్సై రాజేష్ మరియు సిబ్బంది వేపాడ మండలంలో సారా స్థావరాలపై దాడులు నిర్వహించి, ఒకామెను అరెస్టు చేసి, 2లీటర్ల నాటుసారా సీజ్ చేయడంతోపాటు, 2000 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు.

## జనసేన పార్టీ నాయకులు చెల్లు కోటేశ్వరరావు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న.....

### మైలవరం శాసనసభ్యులు శ్రీ వసంత వెంకట కృష్ణప్రసాదు





మైలవరం రిపోర్టర్,**(శుభోదయం న్యూస్ ):** ఇబ్రహీంపట్నం మండలం తుమ్మలపాలెం గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకులు చెల్లు కోటేశ్వరరావు గృహప్రవేశ కార్యక్రమంలో మైలవరం శాసనసభ్యులు శ్రీ వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే కృష్ణప్రసాదు పాల్గొన్నారు. కోటేశ్వరరావు కుమార్తె పాన్వి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ఎన్డీఏ మహాకూటమి నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణా స్టేట్ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జైపాల్ ని కలిసిన టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ కార్యదర్శి కర్క నాగరాజు



హైదరాబాద్, **(శుభోదయం న్యూస్ ):** ఇటీవల తెలంగాణా స్టేట్ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ గా పదవిభాధ్యతలు చేపట్టిన పీజేఆర్ శిష్యులు జెరిపేటి జైపాల్ ని మసాబ్ ట్యాంక్ లో ఉన్న వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల భోకేతో శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్కనాగరాజు అనంతరం వారు మాట్లాడుతూ జైపాల్ నాయకత్వంలో కార్పొరేషన్ బలోపేతం అవుతుంది అని ఆశభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో సదామహేష్, జి.శ్రీనివాస్, కర్క మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అద్వానంగా మారిన ఇనాపూర్ మోత్కూర్ రోడ్డు



దోమ,**(శుభోదయం న్యూస్ ):** అయినాపూర్ గ్రామపంచాయతీలో మోత్కూరు వెళ్లే రోడ్డు అద్వానంగా మారింది. దానికి సంబంధించిన గ్రామపంచాయతీ సెక్రెటరీ మోరీల చెత్త మట్టి తీసిన మట్టి తీసుకెళ్లి అక్కడ వేయడం జరిగింది. ఒక రోడ్డుకి ఏ మట్టి వేసి రోడ్డు వేశారో తెలియకుండా కార్మికులతో అక్కడ వేయడం జరిగింది. దయచేసి ఈ వర్షాకాలం సీజన్లో అనేక రకాల వ్యాధులకు గురయ్యే అవకాశం ఉంటుంది. సెక్రటరీని కోరుకున్నది ఏమనగా గ్రామంలో పిచికారి అదే విధంగా దోమల పిచికారి ముందు చేయించాలని, అదేవిధంగా మోరీలు ఎక్కడైనా జామ్ అయినా దానిని వెంటనే రికవరీ చేయించాలి.మట్టి కొట్టించి రోడ్డుపై ఉన్న నీటిని పోయేలా చేయించండి. దోమ మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గోవర్ధన్ ఒక్క ప్రకటనలో తెలపడం జరిగింది.

## సేవాలాల్ రైతు సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా బద్రు నాయక్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, **(శుభోదయం న్యూస్ ):** పాల్వంచ మండలం పాండురంగాపురం తండా గ్రామానికి చెందిన గూగులోత్ బద్రు నాయక్ రైతు సేన జిల్లా అధ్యక్షుడిగా రాష్ట్ర మహాసభలో సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు ఆంగోత్ రాంబాబు నాయక్ అధ్యక్షత లో సేవలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు ప్రేమ్చంద్ నాయక్ సేవలల్ సేన జాతీయ అధ్యక్షులు చిన్న బాబు నాయక్ , సేవాలాల్ సేన గౌరవ అధ్యక్షులు బాలాజీ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రఘురాం రాథోడ్, సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేక్య నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు దాసు రామ్ నాయక్ మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ భోజు మహారాజ్ వీరి చేతులు మీదుగా నియామక పత్రాని అందజేశారు రైతుసమశ్య పై నిరంతరం కృషి చేస్తానని రైతు సేన జిల్లా అధ్యక్షుడిగా అవకాశం ఇచ్చిన పెద్దలందరికీ ధన్యవాదములు తెలిపారు.

# దేహం నిండా దేశభక్తి కలిగిన గొప్ప నాయకుడు పవన్ కళ్యాణ్

### పవన్ కళ్యాణ్ నిర్ణయంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ గ్రామంలో , ప్రతీ స్కూల్ లో ఆగష్టు15న ఘనంగా జరగనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...ఆళ్ళ హరి



స్టేట్ బ్యూరో,**(శుభోదయం న్యూస్ ):** గుంటూరు జిల్లా: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు గతంలో ఎన్నడూ లేనివిధంగా 5 వేల లోపు ప్రజలున్న గ్రామాలకు పదివేల రూపాయలు , అంతకంటే ఎక్కువమంది జనాభా ఉన్న గ్రామాలకు 25 వేల రూపాయల నిధులను సర్పంచ్ లకు కేటాయించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై రాష్ట్ర నలుమూలల నుంచి ప్రశంసల జల్లులు కురుస్తున్నాయని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఆదివారం ఆళ్ళ హరి మీడియాతో మాట్లాడారు. దేహం నిండా దేశభక్తి మెండుగా ఉన్న పవన్ కళ్యాణ్ నిర్ణయంతో ప్రతీ గ్రామానా , ప్రతీ స్కూల్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా , స్ఫూర్తివంతంగా జరగనున్నాయన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా అరకొర నిధులతో తూతూ మంత్రంగా జరుగుతున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఈసారి దేశభక్తి మరింత పెంపొందేలా జనసేనాని నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు. మరోవైపు స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి పోరాడిన త్యాగదనుల గురించి , వారు పడ్డ కష్టాల గురించి , ఆగస్ట్ 15 విశిష్టత తెలిసేలా విద్యార్థుల్లో దేశభక్తి పెంపొందేలా వ్యాసరచన , క్విజ్ పోటీలు , డిబేట్ లు నిర్వహించేలా చర్యలు తీసుకోవటం ఎంతో ముదావహమన్నారు. అలాగే జనసేన పార్టీ ప్రధాన సిద్ధాంతమైన పర్యావరణ పరిరక్షణకై అవకాశం ఉన్న ప్రతీ సందర్భంలో ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు పవన్ కళ్యాణ్ ప్రయత్నం చేస్తున్నారన్నారని పేర్కొన్నారు. ఆ క్రమంలోనే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్లాస్టిక్ జెండాలకు , తోరణాలకు బదులుగా నూలు వస్త్రాలతో, గుడ్డతో చేసిన పతాకాలను మాత్రమే వాడాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారన్నారు. ప్రజలు కూడా పర్యావరణ పరిరక్షణకు తమవంతుగా కృషి చేయాలని ఆయన కోరారు. పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామంలో త్రివర్ణపతాకం రెపపలాడనుందని, పవన్ కళ్యాణ్ లాంటి మహోన్నతమైన నాయకుడి బాటలో నడుస్తున్నందుకు జనసైనికులకు ,వీరమహిళలకు ప్రతీక్షణం గర్వంగా ఉంటుందని ఆళ్ళ హరి అన్నారు.

# కులగణననైనా చేపట్టండి..లేకుంటే కుర్చీలైన దిగండి

### బీసీలను విస్మరించిన బిజెపి బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్



భూపాలపల్లి జిల్లా,**(శుభోదయం న్యూస్ ):** ఇటు తెలంగాణలో, అటు దేశంలో సమగ్ర కులగణన చేపట్టి..బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను పెంచాలని, రిజర్వేషన్లను పెంచకుండా బీసీలను విస్మరిస్తే తగిన బుద్ధి చెప్తామని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ హెచ్చరించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కులాల లెక్కలు తేల్చాలని బీసీ సమాజమంతా కోరుకుంటుంటే.. ఇవేమీ పట్టనట్లు ప్రభుత్వాలు, పాలకులు ఆలోచించడం ఏమిటని ఆయన మండిపడ్డారు. బీసీ కులాల లెక్కలన్నా తీయాలి..లేదా కుర్చీలన్నా ఖాళీ చేయండని మహేందర్ గౌడ్ అన్నారు. దేశవ్యాప్తంగా చేపట్టే జన గణనలో కులగణన చేపట్టాలని, బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను పెంచి, మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలని, సామాజిక రిజర్వేషన్ల పరిమితిని పెంచాలన్నారు. బిజెపి ప్రభుత్వం గత 10 సంవత్సరాలుగా ఓబీసీలను విస్మరించినందుకే 400 సీట్లతో సంపూర్ణ మెజార్టీతో అధికారంలోకి వస్తామని చిలుక పలుకులు పలికిన బిజెపి 240తో సరిపెట్టుకోవాల్సి వచ్చిందన్నారు. బీసీల కనీస డిమాండ్లు నెరవేర్చనందుకు, బీసీలపై అడుగడుగునా వివక్షత, అణచివేత ధోరణి చూపినందుకే సంపూర్ణ మెజార్టీతో ఉండాల్సిన బీజేపీ ప్రభుత్వం ఈరోజు సంకీర్ణంలోకి పడిపోయిందన్నారు. కులగణన ఎజెండాతో ఎన్నికలలోకి వెళ్లిన ఇండియా కూటమికి సర్వేలకు విరుద్ధంగా అనహ్య మద్దతు వచ్చిందంటే కులగణన చేస్తామని చెప్పినందుకే దేశవ్యాప్తంగా ఉన్న ఓబీసీలు ఇండియా కూటమికి అండగా నిలిచారన్నారు. ఇప్పటికైనా ప్రధాని నరేంద్ర మోడీ బీసీలపై దృష్టి సారించాలని, ఎస్సీ వర్గీకరణ లాగే బీసీలకు కులగణన, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ, చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు, మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలని కోరారు. బీసీల సమస్త డిమాండ్లను నెరవేర్చి ప్రధాని నరేంద్ర మోడీ బీసీ బిడ్డగా..బీసీల ఆకాంక్షలను నెరవేర్చాలన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ను అమలు చేసి..కులగననను చేపట్టి..42 శాతం రిజర్వేషన్లను ప్రవేశపెట్టిన తర్వాతనే స్థానిక ఎన్నికలను నిర్వహించాలని ఆయన కోరారు.

## నల్ల వజ్రం కీర్తి పురస్కారం 2024 అవార్డు అందుకున్న గోలివాడ చంద్రకళ గంగపుత్ర






రామగుండం,**(శుభోదయం న్యూస్ ):** సామాజిక సేవలో గత 25 సంవత్సరాలుగా మహిళా అభ్యుదయానికి, పర్యావరణ పరిరక్షణకు చేస్తున్న కృషికి గుర్తింపుగా ఎన్ టి పి సి పట్టణంలో తారా ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకులు సంకె రాజేష్ వారిచే, రామగుండం పోలీస్ కమీషనరేట్ ఏసీపీ ప్రతాప్ ఎన్సీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ , సుంకె రాజు నేత డాక్టర్ గూడ సాయి చందర్ ,తారా ఆర్ట్స్ అకాడమీ అవార్డుల కమిటీ గోలివాడ చంద్రకళ కు నల్ల వజ్రం కీర్తి పురస్కారాన్ని ప్రధానం చేయడం జరిగింది.

## సింగరేణిలో కార్మికులకు వార్షిక 40% వాటా చెల్లించాలి



రామగుండం,**(శుభోదయం న్యూస్ ):** తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో సి-ఎండి బలరాం నాయక్ ని కలిసి 2023-24. సింగరేణి వార్షిక లాభాలను ప్రకటించి కార్మికులకు 40 శాతం వాట ఇవ్వాలని కోరుతూ తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం ఐ ఎఫ్ టి యు ప్రతినిధి బృందం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ వినతి పత్రం ఇచ్చే కార్యక్రమం లో తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం(ఐఎఫ్టియు) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు టి శ్రీనివాస్, రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఐ కృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ నరేష్ పాల్గొన్నారు.సింగరేణి కంపెనీ 2023-24. వార్షిక లాభాలను ప్రకటించాలని ఇందులో నుండి 40% కార్మికులకు వాటాగా చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే కంపెనీలో పర్మినెంట్ కార్మికుల తో సమానంగా కాంట్రాక్ట్ కార్మికులు కూడా పనిచేస్తున్నాను ఈ లాభాల్లో వాటా కాంట్రాక్ట్ కార్మికులకు కూడా ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ నెలలో లాభాల వాటా ను చెల్లిస్తున్నారు.ఈ సారి వార్షిక సంవత్సరం ముగిసి 5 నెలలు గడుస్తుంన్న ఇప్పటి వరకు కంపెనీ సాధించిన లాభాలను ప్రకటించలేదని వెంటనే కంపెనీ సాధించిన వార్షిక లాభాలను ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## కొడారి రమేష్ యాదవ్ కు జర్నలిస్టుల ఆత్మీయ పరామర్శ

### మాజీ సర్పంచ్ కొడారి కొంరయ్య మృతి తీరని లోటు

### టిడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల మహేందర్ గౌడ్



చిట్యాల, **(శుభోదయం న్యూస్ ):** చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్ ను జర్నలిస్టులు ఆదివారం ఆత్మీయంగా పరామర్శించారు. ఆయన తండ్రి ఇస్సిపేట గ్రామ మాజీ సర్పంచ్ కొడారి కొంరయ్య యాదవ్ శుక్రవారం రోజున మృతి చెందారు. కాగా టిడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల మహేందర్ గౌడ్, ప్రెస్ క్లబ్ మొగుళ్లపల్లి మండల అధ్యక్షుడు దుర్గం సురేష్ గౌడ్, టిడబ్ల్యూజేఎఫ్ మండల అధ్యక్షుడు నిమ్మల భద్రయ్య, ప్రెస్ క్లబ్ మండల ప్రధాన కార్యదర్శి మంగళపల్లి శ్రీనివాస్, టిడబ్ల్యూజేఎఫ్ మండల ఉపాధ్యక్షుడు వేముల కిరణ్ గౌడ్, టిడబ్ల్యూజేఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి మురారి మనోజ్ లు ఆదివారం రోజున కొడారి రమేష్ యాదవ్ ను ఆత్మీయంగా పరామర్శించారు. కొడారి కొంరయ్య యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం మహేందర్ గౌడ్ మాట్లాడారు. కొడారి కొంరయ్య యాదవ్ మృతి ఇస్సిపేట గ్రామానికి తీరని లోటని, గ్రామ సర్పంచ్ గా ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. కొడారి కొంరయ్య యాదవ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

## మొగుళ్ళపల్లి మండల ప్రజలకు 108 వాహన సేవలను అందించాలి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి



భూపాలపల్లి జిల్లా, **(శుభోదయం న్యూస్ ):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలానికి 108 వాహన సేవలను అందించి ఆపద సమయంలో ఉన్న ప్రజలను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి కోరారు. ఆదివారం అయన విలేకరులతో మాట్లాడారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మారుమూల ప్రాంతమైన మొగుళ్లపల్లి మండలానికి 108 వాహనం లేకపోవడంతో రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు, ప్రజలు అనారోగ్యం బారిన పడినప్పుడు, ఆపద సమయంలో ఉన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. చిట్యాల మండల కేంద్రం నుండి 108 వాహనం వచ్చే వరకు సమయం సరిపోక..అత్యవసర పరిస్థితులలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రజలు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తుందన్నారు. నూతనంగా ఏర్పడిన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో..నూతనంగా ఏర్పడిన కొత్త మండలం టేకుమట్లకు 108 వాహనాన్ని కేటాయించి..ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే పెద్ద మండలంగా ఏరొందిన మొగుళ్ళపల్లి మండలానికి 108 వాహనాన్ని కేటాయించకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పందించి 108 వాహనాన్ని కేటాయించాలని ఆకుతోట కుమారస్వామి ప్రజల తరపున వారికి విజ్ఞప్తి చేశారు.

## ప్రతి ఇంటిమీద త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయాలి

### దేశభక్తిని ప్రతి ఒక్కరు చాటాలి: రామకోటి రామరాజు




హైదరాబాద్,**(శుభోదయం న్యూస్ ):** స్వాతంత్ర దినోత్సవం ఆగస్టు 15న ప్రతి ఒక్కరు జాతీయ జెండాలను ఎగరావేయాలని జాతీయ జెండాలను ఆదివారం నాడు ఆవిష్కరించి పిలుపునిచ్చారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ ముచ్చటైన మన మూడు రంగులంజెండాను మన ఇంటి పై ఎగరవేసి ప్రతి ఒక్కరు కూడ దేశభక్తి చాటాలన్నారు. ప్రతి వ్యక్తిలోనూ దేశభక్తి ఉప్పొంగాలన్నారు. భిన్నత్వంలో ఏకత్వం మన దేశం అన్నారు. సర్వ మతాలకు మన దేశం పుట్టినిల్లు అన్నారు. ఈ నెల 13నుండి 15వరకు ప్రతి ఇంటి పై త్రివర్ణ పతకాన్ని ఎగరవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అమృత క్లినిక్ అధినేత వేములవాడ కనకచారి, రాజకుమార్, భాస్కర్, మల్లేశం, లక్ష్మీ నర్సయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి వెంకటన్న పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న నాయకులు....



పరిగి,**(శుభోదయం న్యూస్ ):** వికారాబాద్ జిల్లాలో ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ, ఎక్కడ ప్రజల సమస్యలు ఉంటే అక్కడ, నోరు లేని ప్రజలకు గొంతుకగా,పట్టుకున్న సమస్య పరిష్కారం అయ్యేంతవరకు నిక్కచ్చిగా నిలబడి పోరాడే నాయకుడు “ద లెజెండ్ సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య” పుట్టినరోజు సందర్భంగా వారి అభిమానులు, శ్రేయోభిలాషులు, కార్యకర్తలు,ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో పరిగి మరియు కొడంగల్ లో పుట్టినరోజు నిర్వహించడం ఘనంగా జరిగింది

## వివాహ వేడుకల్లో పాల్గొన్న అంబేద్కర్ యూత్



దోమ,(శుభోదయం న్యూస్ ): దోమ మండలం మోత్కూర్ గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి సెక్రెటరి వెంకటేష్, కవిత పెళ్లి వేడుకలు ఆదివారం పరిగి శారద గార్డెన్ లో ఘనంగా జరిగింది. నూతన జంటనుఆశీర్వదించిన మోత్కూరుఅంబేద్కర్ యూత్. ఈకార్యక్రమంలో అంబేద్కర్యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో మంచిర్యాలకు చెందిన ఇద్దరు యువకులు దుర్మరణం



రామగుండం,(శుభోదయం న్యూస్ ): ఉత్తరప్రదేశ్ రాష్ట్రము ఆలీగార్డ్ కి చెందిన దేవా దత్ నాయక్ 28 సంవత్సరంలో మరియు సత్యేంద్ర నాయక్ 19 సంవత్సరంలు అనువారలు మంచిర్యాలలోని సిఎంఆర్ షాపింగ్ మాల్ ముందు మెహేంది వేయుచు జీవిస్తున్నారు వారు మంచిర్యాల గోదావరిఖని చుట్టుపక్కల ప్రాంతాలలో పెళ్లి వేడుకలలో మరియు ఇతర వేడుకలలో మెహిందీ వేస్తారు. తేదీ 10 8 2024 రోజున 8వ కాలనీ నందు గల ఒక వివాహ వేడుక లో మెహేంది వేసి అనంతరం తిరిగి వారి యొక్క మోటార్ సైకిల్ TS 01 EH 0235 గల దానిపై వెలుచు అర్ధరాత్రి 12 అందాల ప్రాంతంలో జీఎం కాలనీ గంగానగర్ మంచిర్యాలకు వెళ్ళుచుండగా వారిని ఒక లారీ కంటైనర్ డ్రైవర్ అట్టి లారీని అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వెళ్లి మృతులు నడుపుతున్న మోటార్ సైకిల్ కి ఢీకొట్టగా వారు అక్కడికక్కడే మృతి చెందినారని సి ఎం ఆర్ షాపింగ్ మాల్ యొక్క మేనేజర్ అయిన సృజన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించడం జరిగింది.

## "హర్ గర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పాలభిషేకం



గోదావరిఖని టౌన్,(శుభోదయం న్యూస్ ): స్థానిక తొమ్మిదో డివిజన్ జనగామలో ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జనగామ శివరామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాజీపేట శివాజీ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి నీటితో శుద్ధిచేసి అనంతరం పాలాభిషేకం నిర్వహించి అనంతరం పూలమాలతో నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పెద్దపల్లి రవీందర్ జక్కుల నరహరి సుల్వ లక్ష్మీ నరసయ్య ఇరువురాల శివకుమార్ కాదాశ శంకర్ సునీల్ సురేందర్ భీమ సుధీర్ జనగామ రమేష్ జనగామ కిరణ్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డా.రామకృష్ణ కొలికిపోగు కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా హైదరాబాద్ చాప్టర్ మేనేజ్‌మెంట్ కమిటీకి ఎన్నిక

### ఈ పదవిలో రెండేళ్ళు 2024 నుండి 2026 వరకు కొనసాగుతారు



హైదరాబాద్,(శుభోదయం న్యూస్ ): చైతన్య భారతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సిబిఐటీ)లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డా. రామకృష్ణ కొలికిపోగు, 2024-26 కాలానికి కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా (సి ఎస్ ఐ) హైదరాబాద్ చాప్టర్ మేనేజ్‌మెంట్ కమిటీకి ఎన్నికయ్యారు. ఈ నియామకం రామకృష్ణ కెరీర్‌లో ఒక ముఖ్యమైన మైలురాయే కాక, మరింత బాధ్యతగా ఉండనుందని, సమాచార సాంకేతిక రంగాన్ని అభివృద్ధి చేయడంలో ప్రొఫెసర్ రామకృష్ణ సేవలు చాలా అవసరమని చైర్మన్ డా. సి. సుధాకర్ తెలిపారు. ప్రొఫెసర్ రామకృష్ణ, చైర్మన్ డాక్టర్ సి.సుధాకర్ సహా కొత్తగా ఎన్నికైన ఇతర సభ్యులతో పాటు సెక్రటరీ ప్రొఫెసర్ డి.వి. రమణ, సభ్యుడు ప్రొ. ఎ. రామకృష్ణ ప్రసాద్, మరియు డాక్టర్ శ్రీకాంత్ లతో కలిసి సికింద్రాబాద్‌లోని సిఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ కార్యాలయంలో ఆయన బాధ్యతలను స్వీకరించారు. విద్యారంగం మరియు పరిశ్రమల మధ్య సంబంధాలను బలోపేతం చేయడంపై దృష్టి సారించి, రాబోయే రెండేళ్లలో వారి వ్యూహాత్మక లక్ష్యాలను వివరించడానికి బృందం సమావేశమైంది ఈ రోజు సమావేశమైంది. హై పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్, డిజైన్ థింకింగ్, జనరేషటివ్ ఎ 1, సైబర్ సెక్యూరిటీ, పవర్ బి 1, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ (ఎన్ ఎల్ పి ) మరియు ప్రాంప్ట్ ఇంజినీరింగ్ వంటి అధిక-ప్రభావ రంగాలపై దృష్టి పెట్టాలని కమిటీ యోచిస్తోంది. ఆగస్టు 2024 నుండి ప్రారంభమయ్యే సి ఎస్ ఐ సంస్థల్లోని విద్యార్థులు మరియు అధ్యాపకులను ఉద్దేశించి హై పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్ మరియు సైబర్ సెక్యూరిటీ అంశాలపై శిక్షణ మరియు అవగాహన కార్యక్రమాలను ప్రారంభించబోతున్నట్లు ప్రొ రామకృష్ణ తెలియజేశారు. ప్రొఫెసర్ రామకృష్ణ నైపుణ్యం మరియు నాయకత్వం ఈ సాంకేతిక విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి, విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల్లో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడానికి మరియు నూతన ఆవిష్కరణలను పెంపొందించడానికి సి ఎస్ ఐ హైదరాబాద్ చాప్టర్ యొక్క మిషన్‌కు ఎంతో అవసరమని చైర్మన్ డాక్టర్ సి.సుధాకర్ విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఏడుపాయల దేవస్థానానికి రక్షణ కరువు

### హుండీల దోపిడీకి అధికారుల నిర్లక్ష్యమే కారణం

### పాపన్నపేట బజరంగ్దళ్ శాఖ ఆగ్రహం



పాపన్నపేట,(శుభోదయం న్యూస్ ): మెదక్ జిల్లాలోని ప్రఖ్యాత ఏడుపాయల దేవస్థానం లో వరుసగా దోపిడీ జరుగుతుంది. ఈ దోపిడీకి అధికారుల నిర్లక్ష్యమే కారణమని పాపన్నపేట బజరంగ్దళ్ అధ్యక్షులు బోల కృష్ణ పేర్కొన్నారు. ఏడుపాయల దేవస్థానానికి పూర్తిగా రక్షణ కరువైందని, అధికారులు చుట్టపు చూపుగా రావడం, సరైన అజమాయిషీ లేనందునే కిందిస్థాయి సిబ్బంది విధుల్లో పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాత్రిపూట విధులు నిర్వహించే సిబ్బంది నామమాత్రంగా డ్యూటీ చేస్తున్నారని, పలుమార్లు దేవస్థానం హుండీలు చోరీకి గురైనా ఇంకా నిర్లక్ష్యం వహిస్తున్నారని బజరంగ్దళ్ నాయకులు మండిపడ్డారు. చోరీకి పాల్పడిన దుండగులను వెంటనే పట్టుకొని శిక్షించాలని పాపన్నపేట మండల బజరంగ్దళ్ అధ్యక్షులు బోల కృష్ణ డిమాండ్ చేశారు. కోట్లలో ఆదాయం ఉన్నా దేవాదాయ శాఖ ఏడుపాయలను పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో గోరక్ష ప్రముఖ్ చరణ్, కార్యకర్తలు దుర్గాప్రసాద్ శివ ,దుర్గాప్రసాద్, ప్రదీప్, రమేష్, శంకర్ తదితరులు ఉన్నారు.

# మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

### టి. శ్రీనివాస్, ఐఎఫ్ టి యు జాతీయ ప్రధాన కార్యదర్శి

గోదావరిఖని టౌన్,(శుభోదయం న్యూస్ ): మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ లేబర్ కోడ్ లను వారికి అనుకూలంగా సవరణ చేస్తూ కార్మిక వర్గాన్ని విస్మరిస్తున్నారని ఐ ఎఫ్ టి యు జాతీయ ప్రధాన కార్యదర్శి టి. శ్రీనివాస్ అన్నారు. హైదరాబాదులోని మార్క్స్ భవన్ లో ఈరోజు భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కమిటీ సమావేశం ఐఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు ఐ. కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో




ముఖ్యఅతిథిగా టి .శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం గతం నుండే కార్మిక వర్గ అన్ని రకాల హక్కులను




నిరాకరిస్తూ ప్రభుత్వ రంగ పరిశ్రమలను ఒక్కొక్కటి కార్పొరేట్ల వశం చేస్తున్నారని అన్నారు. జాతీయ కార్మిక సంఘాలు కార్మిక వర్గ సమస్యలు పరిష్కరించాలని అనేక సమ్మెలు నిర్వహించిన్న ఆల్ ఇండియా లెవెల్ లో డిమాండ్స్ అన్ని యధావిధిగా పెండింగ్ లో ఉన్నాయని ఏ ఒక్కటి పరిష్కారం చేయలేదని అన్నారు. నాలుగు లేబర్ కోడ్ లు కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే అమలుకు పూనుకోబోతున్నారని, వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రకటించడను విమర్శించారు. కార్మిక చట్టాలు ఉన్న ఆ హక్కులు తమకు వర్తిస్తాయో లేదో తెలియని పరిస్థితిలో కార్మిక వర్గం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానాన్ని పెంచి పోషిస్తూ వారికి ఉద్యోగ భద్రత కల్పించకుండా, వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని, వీరందరిని పర్మినెంట్ చేయాల్సిన బాధ్యత మోడీ ప్రభుత్వం పై ఉందని అన్నారు. వీరు చాలీచాలని జీతాలతో నలిగిపోతున్నారని, కనీస వేతనాలను 26 వేలకు అమలు చేయడం లేదని, దేశంలో 90% పైగా ప్రభుత్వ రంగ సంస్థలలో ఉన్నారని అన్నారు. క్రిమినల్ చట్టాలను జూలై 1 నుండి అమలు చేస్తున్నారని వలసవాద చట్టాల కంటే భయంకరంగా ఉన్నాయని అన్నారు. న్యాయవ్యవస్థ కంటే పోలీసులకే అధికారం ఎక్కువగా ఇచ్చారని దీనితో ప్రజలు, ఉద్యమకారులు, సంఘాల పై తీవ్ర ప్రభావం పడనుందని ఆవేదన వ్యక్తం చేసారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కార్మిక వర్గానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చింది. ఆ హామీల అమలుకై, మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వర్గ వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమించనున్నామని తెలియజేశారు. ఆగస్టు 15 నుండి 30 వరకు ప్రచార క్యాంపెన్ లు, సెప్టెంబర్ 1 నుండి 20 వరకు ప్రాంతీయ సదస్సులు, సెప్టెంబర్ 27న చలో హైదరాబాద్ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. జనార్దన్, ఉపాధ్యక్షులు అరుణ, భూమన్న, గంట నాగయ్య,సారంగపాణి, సూర్యశివాజీ,ఎం. డి.చాంద్ పాషా, ఎ.వెంకన్న,ఈ నరేష్,ఆకుల రామన్న, దాసరి మల్లన్న,బ్రహ్మానందం, ఐ.వెంకన్న, డి.ప్రసాద్,అశోక్, గౌని నాగేశ్వరరావు,శివకుమార్, టి.శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# విదేశాంగ మంత్రికి లేఖ రాసిన కేటీఆర్.. ఎందుకంటే..

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు విదేశాంగ మంత్రి ఎస్. జయశంకర్‌కు లేఖ రాశారు. పాస్‌పోర్ట్ పోగొట్టుకొని బహ్రెయిన్ జైల్లో చిక్కుకుపోయిన సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం చీర్లవంచ గ్రామానికి చెందిన మానువాడ నర్సయ్య(62) సమస్యను ఈ లేఖలో కేటీఆర్ ప్రస్తావించారు.



### అండగా ఉంటా..

విదేశాంగ శాఖతో పాటు తెలంగాణ ప్రభుత్వం నర్సయ్య సమస్యకు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. నర్సయ్యను భారతదేశానికి రప్పించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కార్యాలయాన్ని, బహ్రెయిన్‌లోని బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ విభాగం సమన్వయం చేసుకుని నర్సయ్య విడుదలకు సహకరించాలని సూచించారు. నర్సయ్య కుటుంబానికి తాను అండగా ఉంటానని కేటీఆర్ హామీ ఇచ్చారు.

### బహ్రెయిన్‌కు 28 ఏళ్ల క్రితం..

నర్సయ్య సమస్యను తన దృష్టికి అతని భార్య లక్ష్మి, కూతుళ్లు సోన, అపర్ణ, కుమారుడు బాబు తీసుకువచ్చారని వెల్లడించారు. తాను వెంటనే స్పందించి విదేశాంగ మంత్రికి, రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశానని అన్నారు. నర్సయ్యను భారత్‌కు రప్పించేందుకు అన్ని విధాలుగా తన సహకారం ఉంటుందని చెప్పారు. నర్సయ్య ఆచూకీ చాలా సంవత్సరాలుగా కనిపించకుండా పోయిందని అన్నారు. బతుకు దెరువు కోసం 28 ఏళ్ల క్రితం బహ్రెయిన్ వెళ్లిన నర్సయ్య అక్కడ చిక్కుకు పోయారని తెలిపారు. గత జనవరి నుంచి బహ్రెయిన్ జైల్లో ఉన్నాడని చెప్పారు. 1996లో బహ్రెయిన్ వెళ్లిన నర్సయ్య అక్కడి 'ది అరబ్ ఇంజనీరింగ్ అండ్ కాంట్రాక్టింగ్ కంపెనీ' లో మూడేళ్ల పాటు తాపీ మేస్త్రీగా పనిచేశాడని వివరించారు. 1999 ఆగస్ట్‌లో నర్సయ్య వర్క్ పర్మిట్ ముగిసినా.. అక్కడే పనిచేస్తూ ఉన్నాడని చెప్పారు. ఆయన పాస్‌పోర్ట్ గడువు 2001లో ముగియటంతో బహ్రెయిన్ లోని ఇండియన్ ఎంబసీ మళ్లీ రెన్యువల్ చేసిందని గుర్తుచేశారు.

### బహ్రెయిన్ జైల్లో నర్సయ్య..

ఇప్పుడు ఆ పాస్‌పోర్ట్ గడువు కూడా ముగిసిందని , పాస్ పోర్ట్‌ను కూడా నర్సయ్య పోగొట్టుకున్నాడని చెప్పారు. వర్క్ పర్మిట్, పాస్ పోర్ట్ లేకపోవటంతో అక్రమంగా తమ దేశంలో ఉంటున్నాడని బహ్రెయిన్ పోలీసులు నర్సయ్యను అరెస్ట్ చేసి జైల్లో ఉంచడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చిందని తెలిపారు. అతనికు తాత్కాలిక పాస్‌పోర్ట్‌ను ఇప్పిచ్చే విషయంలో విదేశాంగ శాఖ చొరవ చూపాలని కోరారు. కేంద్ర విదేశాంగ శాఖతోపాటు తెలంగాణ ప్రభుత్వం ఈ విషయంలో పూర్తి సహకారం అందించి ఆయనకు పాస్ పోర్ట్ త్వరగా జారీ అయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. నర్సయ్యను విడుదల చేసి ఇండియాకు పంపించాలంటే ఆయన భారతీయుడని తెలిపే ఆధారాలను బహ్రెయిన్ ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉందన్నారు.

### తాత్కాలిక పాస్‌పోర్ట్ కోసం..

నర్సయ్య గుర్తింపును ధ్రువీకరించాలని బహ్రెయిన్ ప్రభుత్వ సంస్థ 'లేబర్ మార్కెట్ రెగ్యులేటరీ అథారిటీ' 2024 జనవరి 8న బహ్రెయిన్‌లోని భారత రాయబారికి లేఖ రాసిందని తెలిపారు. ఇప్పుడు నర్సయ్యకు భారత ప్రభుత్వం తాత్కాలిక పాస్ పోర్ట్‌ను జారీ చేస్తే బహ్రెయిన్ ప్రభుత్వం అతన్ని డిపోర్ట్ చేసి తిరిగి భారత్‌కు పంపించే అవకాశం ఉందని వివరించారు. ప్రస్తుతం హైదరాబాద్ పాస్‌పోర్ట్ అధికారి పాత రికార్డులను పరిశీలించి నర్సయ్య చిరునామా కనుక్కొని సంబంధిత జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీల ద్వారా నివేదిక ఇవ్వాల్సి ఉందని, ఈ విషయంలో హైదరాబాద్ పాస్‌పోర్ట్ అధికారి, సిరిసిల్ల జిల్లా కలెక్టర్, ఎస్పీతో మాట్లాడి వీలైనంత త్వరగా నివేదిక ఇచ్చేలా ప్రయత్నం చేయాలని అన్నారు. ఈ మేరకు జిల్లా అధికార యంత్రాంగంతో పాటు రాష్ట్ర ఎన్నారై వ్యవహారాల శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని ఈ ప్రక్రియను మరింత వేగంగా చర్యలు తీసుకోవాలని కేటీఆర్ కోరారు.

# 'రైతు భరోసా అమలు ఎప్పుడు'.. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వైఎస్ జగన్

2023-24 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఉచిత పంట బీమా ప్రీమియంను ఇప్పటివరకూ చెల్లించలేదని టీడీపీ ప్రభుత్వంపై వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఫైర్ అయ్యారు. దీనివల్ల రైతులకు ఉచిత పంటలబీమా చెల్లింపులు నిలిచిపోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఉచిత పంటల బీమా ప్రీమియంను తమ ప్రభుత్వ హయాంలో ప్రతి ఏటా ఏప్రిల్-మే నెలలో చెల్లించి నష్టపోయిన రైతులను జూన్‌లో ఆదుకున్నామని వివరించారు. ఖరీఫ్ పంట వేసే సమయానికి రైతులపై పైసా భారంపడకుండా ఉచిత పంటల బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించి సమర్థవంతంగా అమలు చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రీమియం చెల్లించిన వెంటనే కేంద్రం కూడా వెంటనే తన వాటా కూడా విడుదల చేస్తుందని, ఇదిజరిగిన సుమారు 30 రోజుల్లోగా బీమా కంపెనీ పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లిస్తుందన్నారు. ఇదే మాదిరిగా తమ ప్రభుత్వ హయాంలో 54.55 లక్షల మంది రైతులకు గతంలో ఎన్నడూలేని విధంగా రూ.7,802 కోట్లు అందించి వారికి అండగానిలిచామని వైఎస్ జగన్ పేర్కొన్నారు. తద్వారా ఉచిత పంటల బీమా విషయంలో మన రాష్ట్రం దేశంలో పలు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. "అయితే 2023-24 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఎన్నికల కోడ్ కారణంగా ప్రీమియం చెల్లింపులు నిలిచిపోయాయి. ఆ తర్వాత వచ్చిన మీ (చంద్రబాబు) ప్రభుత్వం వెంటనే స్పందించి



చెల్లించాల్సి ఉన్నప్పటికీ దానిగురించి పట్టించుకోవడంలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ ప్రీమియం కట్టకపోవడంతో కేంద్రం కూడా తన వాటాను ఇప్పటికీ ఇవ్వలేదు. ఇప్పటికి జూన్, జులై మాసాలు గడిచిపోయాయి. ఆగస్టు నెలలో పక్షం రోజులు పూర్తికావొస్తున్నాయి. అయినా మీ ప్రభుత్వంలో ఎలాంటి కదలికలేకపోవడం అత్యంత విచారకరం. ఈ సంవత్సరం కోస్తాలో అతివృష్టి, రాయలసీమలో కరువు వల్ల పంటల దెబ్బతినే ప్రమాదం నెలకొంది. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనతవల్ల రైతులు తీవ్రంగా నష్టపోతారు. ఇప్పటికైనా మేలుకుని వెంటనే ఉచిత పంటల బీమా ప్రీమియం తక్షణమే చెల్లించి రైతులకు పంటల బీమా కింద చెల్లింపులు జరిగేలా చర్యలను చేపట్టాలి" అని వైఎస్ జగన్ డిమాండ్ చేశారు. "అలాగే రైతుకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా సొమ్ము ఏటా రూ.20వేలు ఇస్తామని సూపర్ సిక్స్ హామీల్లో పేర్కొన్నారు. ప్రభుత్వం పెట్టుబడి సహాయం కోసం రైతులంతా ఎదురుచూస్తున్నారు. ఖరీఫ్ సీజన్ దాదాపు పూర్తికావొస్తున్నా ఇప్పటివరకూ దీనిపై ఎలాంటి ప్రకటనా లేదు" ఎందుకు అని ప్రభుత్వాన్ని వైఎస్ జగన్ నిలదీశారు. తమ ప్రభుత్వ హయాంలో కోవిడ్‌తో ప్రపంచ ఆర్థికవ్యవస్థలన్నీ కుదేలైనా క్రమం తప్పకుండా రైతులకు రైతు భరోసా అందించామన్నారు.

# కేసీఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో అసంపూర్తిగా ప్రాజెక్టులు



నల్గొండ: కేసీఆర్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా జిల్లాలో ప్రాజెక్టులు అసంపూర్తిగా మిగిలిపోయాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. జిల్లాలో చాలా వెనుకబడ్డ దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందని తెలిపారు. డిండి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సాగునీటి ప్రాజెక్టు పనులపై ఆదివారం నాడు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ప్రాజెక్ట్‌లకు సంబంధించిన కీలక విషయాలపై మంత్రి ఉత్తమ్ చర్చించారు. ఎమ్మెల్యేలు రాజగోపాల్ రెడ్డి, బాలునాయక్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... దేవరకొండ మునుగోడు, మిర్యాలగూడ, నల్గొండ, నాగార్జునసాగర్ నియోజకవర్గాల్లో ఇరిగేషన్ ప్రాజెక్టులు హై ప్రియార్టీలో పెట్టి అతి త్వరలో పూర్తిచేస్తామని స్పష్టం చేశారు. సాంకేతికంగా వచ్చే ఇబ్బందులను అధిగమించేందుకు ప్రయత్నిస్తున్నామని వివరించారు. తాను రాజకీయాల్లో పదవుల్లో ఉన్నా లేకున్నా ఆ పనులు పూర్తి చేయాలని అన్నారు. తాను ఇరిగేషన్ మంత్రిగా ఉండి ఆ పనులు పూర్తి చేయడానికి వందకు వందశాతం సర్వ శక్తులు ఒడ్డిస్తానని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

### హైలెవల్ బ్రిడ్జి మంజూరు చేయిస్తా: ఎమ్మెల్యే కూనంనేని

మహబూబాబాద్: గార్ల మండల కేంద్రంలోని పాకల ఏటిపైచెక్‌డ్యామ్‌పై హైలెవల్ బ్రిడ్జి మంజూరు చేయిస్తానని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. పాకల ఏటిపై ఉన్న చెక్‌డ్యామ్‌ను కూనంనేని పరిశీలించారు. చెక్‌డ్యామ్ వద్ద స్థానికులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంతో మాట్లాడి చెక్‌డ్యామ్‌పై హైలెవల్ బ్రిడ్జి మంజూరు చేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. హైలెవల్ బ్రిడ్జి లేకపోవడంతో వర్షాకాలంలో రాంపురం, మద్దివంచ గ్రామాలకు వెళ్లేందుకు చెక్‌డ్యామ్ దాటుతూ చాలామంది చనిపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో హడావుడి చేసింది తప్ప అమలు చేయలేదని మండిపడ్డారు. అప్పటి మంత్రి సత్యవతి రాథోడ్ రూ.15 కోట్లతో శంకుస్థాపన చేశారని.. ఇంతవరకు దాని పనులు ప్రారంభించలేదని చెప్పారు. అందుకనే జరిగిన ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకీ బుద్ధి చెప్పారని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విమర్శలు చేశారు.

శుభోదయం

## సంపాదకీయం

# ఊపిరి లేని 'ఉపాధి హామీ'

(విశ్లేషణ)

పల్లెల్లోని నిరుపేదలకు ఉపాధి కల్పించి వారి జీవన వ్యయానికి లోటు లేకుండా ఆసరా కల్పించాలన్న ప్రధాన లక్ష్యంతో ఆనాటి యుపిఎ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలులోకి తెచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం (ఎంజిఎన్ఆర్ఇజిఎస్) నిర్వీర్యం అయ్యేలా ప్రస్తుత మోదీ ప్రభుత్వం విధానాలు ఉంటున్నాయి. ఆధార్ అనుసంధానం చేయడంతో చాలా వరకు ఉపాధి కల్పన తగ్గిపోయిన ఉదంతాలు కనిపిస్తుండగా ఇప్పుడు ఈ పథకంలో నిరుద్యోగ భృతి అన్న అంశాన్ని ప్రవేశపెట్టి విధానాలను లోపభూయిష్టంగా అమలు చేస్తున్నారు. మొత్తం 25.25 కోట్ల మంది నమోదైన ఉపాధి హామీ కార్మికులు కాగా, వారిలో ఆధార్ కార్డు ఉన్న వారు 14.35 కోట్ల మంది మాత్రమే ఉంటారని తెలుస్తోంది. మిగతా అసలు కార్మికులైన జాబ్‌కార్డులు గలవారి సంగతి ప్రశ్నార్థకంగా మారింది. ఆధార్ ఉన్నవారికే ఈ పథకం ద్వారా ఉపాధి పనులు ఇవ్వాలని 2022 ఏప్రిల్ నుంచి రాష్ట్రప్రభుత్వాలకు కేంద్రం ఆదేశాలు జారీ చేస్తోంది. ఫలితంగా ఈ పథకం నుంచి ఆధార్ కార్డు లేని 7.6 కోట్ల మంది తప్పుకోవలసి వచ్చింది. కేంద్రం ఆధునిక సాంకేతికతలను ప్రయోగించడం ద్వారా 2023 నాటికి ఈ పథకం క్షీణస్థితికి దిగజారింది. అంతేకాదు 2023 కేంద్ర బడ్జెట్‌లో ఈ పథకానికి అతి తక్కువగా రూ. 60 వేలు కోట్లే కేటాయించారు. ఈ విధంగా రానురాను బడ్జెట్‌లో కేటాయింపులు పలచబడిపోవడంతో వందరోజులు పని కల్పించడానికి బదులు 16 రోజులకు మాత్రమే పనులు అప్పగిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో పథకం అమలు పారదర్శకంగా ఉండాలన్న నెపంతో నిరుద్యోగ భృతి అన్న అంశాన్ని ఈ పథకంలో ఇమిడ్చారు. దీనికి కూడా నిధుల కేటాయింపు కంటితుడుపుగా ఉంటున్నాయి. 202324 కు సంబంధించి వివిధ రాష్ట్రాలకు కేవలం రూ. 90,000 మాత్రమే నిరుద్యోగ భృతి కింద కేటాయించారు. అది కార్మికులకు పనిలేనప్పుడే అందజేస్తారు. అదే 202223లో రూ.7.8 లక్షలు కేటాయించారు. 2024 ఆర్థిక సర్వే పార్లమెంట్‌లో జులై 22న సమర్పించిన నివేదికలో ఈ గణాంకాలు చాలా లోపభూయిష్టంగా ఉన్నాయని, పనిలేని దినాల డిమాండ్‌కు సంబంధించి వాస్తవ సంఖ్యను ప్రతిబింబించడం లేదని వ్యాఖ్యలు వచ్చాయి. లబ్ధిదారులకు తరచుగా కావలసిన పని అందడం లేదని, పనికి ఉన్న డిమాండ్‌ను కచ్చితమైన సమయాల్లో బ్లాక్ స్థాయి అధికార యంత్రాంగం రిజిస్టర్ చేయడం లేదని సర్వే వెల్లడించింది. తత్ఫలితంగా అధికారిక డేటా ఎంజిఎన్ఆర్ఇజిఎ పనుల వాస్తవ డిమాండ్‌ను ప్రతిబింబించకపోవచ్చని నివేదిక పేర్కొంది. ఈ పథకంలో రిపోర్టింగ్ లోపాలను కూడా ఎత్తి చూపింది. ఉపాధి వాస్తవంగా కల్పించినప్పుడు మాత్రమే పని డిమాండ్ పోర్టల్‌లో రిపోర్టు చేయడమవుతోంది. బహుశా నిరుద్యోగ భృతి విషయంలో రాష్ట్ర ప్రభుత్వ సొమ్మును ఆదా చేయడానికి కావచ్చు. ఈ ఎంజిఎన్ఆర్ఇజిఎ 2005 పథకం లోని సెక్షన్ 7(1) ప్రకారం ఈ పథకం కింద ఎవరైనా ఉపాధి కోసం దరఖాస్తు చేస్తే 15 రోజుల్లోగా వారికి ఉపాధి కల్పించలేనప్పుడు ఆ వ్యక్తికి రోజువారీ నిరుద్యోగ భృతిని చెల్లించవలసి ఉంటుంది. ఆర్థిక సంవత్సరంలో మొదటి 30 రోజుల పాటు వేతనం రేటులో నాలుగో వంతు చెల్లించాలి. మిగతా కాలానికి సగానికి సగం చెల్లించాలి. అయితే ఈ చట్టం అమలుకు ప్రధాన సమస్య నిరుద్యోగ భృతికి నిధుల కేటాయింపు చాలా తక్కువ కావడం. 202223, 202324లో కేవలం ఆరు రాష్ట్రాలు మాత్రమే నిరుద్యోగ భృతిని చెల్లించాయి. అంతకు ముందు రెండు ఆర్థిక సంవత్సరాల్లో 202122, 202021లో కేవలం మూడు, నాలుగు రాష్ట్రాలు క్రమంగా నిరుద్యోగ భృతిని చెల్లించాయి. 2019 20లో ఏ రాష్ట్రం నిధులను చెల్లించలేదు. అయితే గ్రామీణ ఉపాధి పథకం కార్డు హోల్డర్లు నిరుద్యోగ భృతి అందుకోలేకపోవడానికి ముఖ్య కారణం తమ డిమాండ్‌కు సంబంధించిన రిజిస్టరింగ్ రశీదును తీసుకోకపోవడమేనని తెలుస్తోంది. ఈ విషయంలో బ్లాక్ స్థాయి అధికార యంత్రాంగం అసమర్థతే అన్న ఆరోపణలు వస్తున్నాయి. కానీ ఈ పథకానికి బడ్జెట్‌లో కేంద్రం చేసిన కేటాయింపులకు, లబ్ధిదారులకు మధ్య రాష్ట్ర ప్రభుత్వాలు తరచుగా నలిగిపోవడాన్ని చూస్తుంటాం. ఈ ఏడాది ఫిబ్రవరిలో గ్రామీణాభివృద్ధిపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమర్పించిన నివేదికలో కేంద్రం ఈ విషయాన్ని ఉన్నత స్థాయిలో రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలతో చర్చించి తగిన నిధులు కేటాయించడంతో పాటు సరైన మార్గదర్శకాలు విధిస్తేనే రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ భృతి కల్పించడంలో తమ రాజ్యాంగపరమైన విధుల నిర్వహణలో విఫలం కావన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇవన్నీ పరిశీలిస్తే ఉపాధి పథకం అసలు లక్ష్యానికి ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం పొగపెట్టడమే కాకుండా ఊపిరి తీసేస్తున్నట్టు కనిపిస్తోంది.

# జగన్ కు బంపర్ ఆఫర్ ఇచ్చిన స్పీకర్ అయ్యన్న



అమరావతి : ఏపీలో విచిత్ర రాజకీయ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఎన్నికల్లో టిడిపి కూటమి ఘనవిజయం సాధించింది. వైసీపీకి ఘోర పరాజయం తప్పలేదు. కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. ప్రతిపక్ష హోదా దక్కాలంటే మొత్తం అసెంబ్లీ సీట్లలో కనీసం.. 10 శాతం అయినా వచ్చుండాలి. ఈ లెక్కన వైసీపీకి 18 స్థానాలు రావాలి. కానీ వచ్చింది 11 మాత్రమే. దీంతో వైసీపీ అధినేత జగన్ కు ప్రతిపక్ష నేత హోదా కూడా ఇవ్వలేదు. ఆ కారణంతోనే శాసనసభకు జగన్ హాజరు కావడం లేదు. ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసేందుకు మాత్రమే హాజరయ్యారు. తరువాత ముఖం చాటేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని చెబుతూ సభకు వాకౌట్ చేశారు. ఢిల్లీ వెళ్లి జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టారు. చివరకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు బాధ్యతల స్వీకారానికి కూడా జగన్ హాజరు కాలేదు. స్పీకర్ ఎన్నికల్లో ప్రతిపక్షానిది కీలక పాత్ర. కానీ స్పీకర్ ఎన్నికకు జగన్ హాజరు కాలేదు. అంతకుముందు ఎన్నికల ఫలితాల తర్వాత.. అయ్యన్నపాత్రుడు చేసిన కామెంట్స్ ని దృష్టిలో పెట్టుకునే స్పీకర్ ఎన్నికకు హాజరు కాలేదని తెలుస్తోంది. ఈ ఎన్నికల్లో ఓడిపోయినంత మాత్రాన వైసిపి చచ్చిపోలేదని.. దానిని చచ్చేదాకా కొట్టాలని ఫలితాలు అనంతరం అయ్యన్నపాత్రుడు కామెంట్స్ చేశారు. చంపేయాలన్న కామెంట్స్ ను సాకుగా చూసుకొని.. అటువంటి వ్యక్తికి స్పీకర్ పదవి ఇవ్వడం ఏమిటని ప్రశ్నిస్తూ అసెంబ్లీకి హాజరు కాలేదు జగన్.

**వైసిపి గైర్హాజరు**

స్పీకర్ గా అయ్యన్నపాత్రుడు ఎన్నికకు హాజరు కాలేదు వైసీపీ సభ్యులు. కానీ తనకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలని కోరుతూ అదే స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు జగన్ లేఖ రాశారు. కానీ జగన్కు ప్రతిపక్ష హోదా ఛాన్స్ లేదని అయ్యన్నపాత్రుడు తేల్చేశారు. దీంతో అసెంబ్లీలో తన మైకు ఇవ్వరని.. ఎన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టాలో.. అన్ని రకాలుగా పెడతారని ముందుగానే గుర్తించారు జగన్. అందుకే రకరకాల కారణాలు చెబుతూ శాసనసభను ఏర్పాటు చేస్తూ వచ్చారు. కనీసం సభలోకి వెళ్లేందుకు కూడా పెద్దగా ఆసక్తి చూపడం లేదు.


**జగన్ కు అయ్యన్న విన్నపం**

అయితే జగన్ అసెంబ్లీకి హాజరుకావాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు కోరారు. పులివెందుల ఎమ్మెల్యేగా ఆ నియోజకవర్గ ప్రజల కోసమైనా సభకు హాజరు కావాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు కోరారు. దీంతో ఇదే ఒక వైరల్ అంశంగా మారింది. చంపాలన్న నోటితోనే సభకు హాజరు కావాలని కోరుతున్నారని వైసీపీ శ్రేణులు ట్రోల్ చేయడం ప్రారంభించాయి. అయితే దీనిపై జగన్ ఎలా స్పందిస్తారో చూడాలి.

**ఆ దూకుడు స్వభావంతోనే..**

మరోవైపు అయ్యన్నపాత్రుడు వ్యవహార శైలి దూకుడుగా ఉంటుంది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడే అయ్యన్నపాత్రుడు విరుచుకు పడేవారు. వ్యక్తిగత కామెంట్స్ కు సైతం వెనుకడుగు వేసే వారు కాదు. అందుకే స్పీకర్ ఎన్నిక నాడు సొంత పార్టీ సభ్యులే స్పీకర్ కు అభినందిస్తూ కొన్ని రకాల సూచనలు చేశారు. స్పీకర్ పదవి దృష్ట్యా కొన్ని వ్యాఖ్యలు తగ్గించుకోవాల్సి ఉంటుందని గుర్తు చేశారు. అయితే ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే, స్పీకర్ ఎన్నికకు ముందు అయ్యన్నపాత్రుడు రాజకీయ వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు సభాపతి హోదాలో ఇస్తున్న పిలుపు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. కానీ ఆ వ్యాఖ్యలను స్వీకరించేందుకు వైసిపి సిద్ధంగా లేదు.

# పాస్‌పోర్ట్, బోర్డింగ్ పాస్ అవసరం లేని ప్రపంచంలోని మొట్టమొదటి విమానాశ్రయం






ఢిల్లీ : ఈ రోజు కూడా ఎయిర్‌పోర్ట్‌లో ఫ్లైట్ ఎక్కే ముందు ప్రయాణికులు ఒకసారి కాదు చాలా సార్లు చెక్ చేసే ప్రక్రియ ద్వారా వెళ్ళవలసి ఉంటుంది. ప్రయాణం అంతర్జాతీయంగా ఉంటే ఈ ప్రక్రియ చాలా పొడవుగా, ప్రాసెస్ ఎక్కువ ఉంటుంది. అయితే త్వరలోనే ప్రయాణికులు ఈ ఇబ్బందుల నుంచి విముక్తి పొందనున్నారు. అబుదాబిలోని జాయెద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రయాణీకులు పాస్‌పోర్ట్, ఐడీ చూపకుండానే చెక్-ఇన్, బోర్డింగ్ వంటి సౌకర్యాలను త్వరలో పొందుతారు. సీఎన్ఎన్ నివేదిక ప్రకారం, అబుదాబిలోని జాయెద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అతి త్వరలో పెద్ద మార్పులు జరగబోతున్నాయి. దీని తరువాత, ప్రజల అంతర్జాతీయ ప్రయాణ అనుభవం పూర్తిగా మారుతుంది. ఇన్నోవేటివ్ స్మార్ట్ ట్రావెల్ ప్రాజెక్ట్ కింద 2025 నాటికి ఈ పాస్‌పోర్ట్‌ను ఆధునిక సాంకేతికతతో సన్నద్ధం చేయాలని, ప్రతి ప్రవేశం, నిష్క్రమణ వద్ద బయోమెట్రిక్ సెన్సార్‌లను ఇన్‌స్టాల్ చేయాలనే ప్రణాళిక ఉంది. దీనివల్ల ఎక్కడికైనా వెళ్లి వచ్చే ప్రక్రియ వేగంగా సురక్షితంగా, ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది.

**బయోమెట్రిక్ సెన్సార్ల ద్వారా ప్రయాణికులను గుర్తింపు:**

దీని గురించి సమాచారం ఇస్తూ జైదా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ ఆంద్రూ మర్ఫీ మాట్లాడుతూ.. ఎలాంటి ముందస్తు రిజిస్ట్రేషన్ అవసరం లేకుండా బయోమెట్రిక్ సెన్సార్‌ను రూపొందించినట్లు తెలిపారు. అటువంటి పరిస్థితిలో ప్రయాణీకులు విమానాశ్రయం ప్రవేశ, నిష్క్రమణ పాయింట్ల గుండా వెళుతున్నప్పుడల్లా అది స్వయంచాలకంగా ప్రయాణికుల గుర్తింపును ప్రమాణీకరిస్తుంది. ఈ పని కొన్ని సెకన్లలో పూర్తవుతుంది. ఇది విమానాశ్రయంలో పట్టే సమయాన్ని కూడా తగ్గిస్తుంది. అటువంటి పరిస్థితిలో ప్రయాణికులు 15 నిమిషాల కంటే తక్కువ వ్యవధిలో గేటుకు చేరుకుంటారు. ఇప్పటికే విమానాశ్రయంలోని కొన్ని ప్రాంతాల్లో ఈ టెక్నాలజీని వినియోగిస్తున్నట్లు ఆంద్రూ మర్ఫీ తెలిపారు. ఎతిహాద్ ఎయిర్‌లైన్స్ విమానాలు ఇప్పటికే దీనిని ఉపయోగిస్తున్నాయి.

**అబుదాబి ప్రయాణం పర్యాటకులకు మరింత సులభతరం**

ఒక పర్యాటకుడు యుఎఇకి వచ్చినప్పుడల్లా, అతని బయోమెట్రిక్ డేటా, పౌరసత్వం మొదలైన వాటికి సంబంధించిన సమాచారం ఇమ్మిగ్రేషన్‌గా తీసుకోబడుతుంది. ఇప్పుడు ఈ డేటాను ఉపయోగించి విమానాశ్రయంలో ఆ వ్యక్తుల బయోమెట్రిక్ గుర్తింపు జరుగుతుంది.

## ప్రకృతి సృష్టించిన బీభత్సంతో కేరళ అతలాకుతలం..

# అండగా నిలిచిన మోదీ సర్కార్..!





ఢిల్లీ: కేరళ రాష్ట్రాన్ని ఊహించని ప్రళయం కారణంగా దేశ మొత్తం అయ్యో పాపం కేరళ అనే రీతిలో అతలాకుతలం చేసింది. చిన్నపాటి నిర్లక్ష్యం వందల సంఖ్యలో మృతులకు కారణమైంది. ప్రకృతి సృష్టించిన బీభత్సంతో అతలాకుతలమైన వయనాడ్ జిల్లాలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటిస్తున్నారు. అందులో భాగంగా చూరల్మల, ముండక్కై గ్రామాలను ఆయన సందర్శించారు. అలాగే పునరావాస కేంద్రాలను సైతం ప్రధాని మోదీ సందర్శించి.. అనంతరం జరుగుతున్న సహాయ, పునరావాస చర్యలపై ఉన్నతాధికారులతో ప్రధాని సమీక్ష నిర్వహించారు. జాతీయ విపత్తుగా పరిగణించాలని ప్రధాని మోదీని కలిసి రాష్ట్ర మంత్రుల బృందం విజ్ఞప్తి చేసింది. ఈ నేపథ్యంలో వయనాడ్ ఘటనను ప్రధాని మోదీ జాతీయ విపత్తుగా ప్రకటించే అవకాశముంది. జూలై 30వ తేదీన వయనాడ్‌లో ప్రకృతి విలయం తీవ్ర నష్టం కలిగించింది. కొండచరియలు విరిగిపడటంతో వైత్తిరి తాలూకాలోని ముండక్కై, చూరల్‌మల, అట్టమల గ్రామాలు ప్రభావితమయ్యాయి. ప్రజలు గాఢ నిద్రలో ఉన్న సమయంలో బురద, రాళ్లతో కూడిన నదీ ప్రవాహం ఊళ్లపై విరుచుకుపడింది. దీంతో పెను ప్రమాదం సంభవించింది. వయనాడ్ విపత్తులో 400 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఇంకా 200 మందికి పైగా ఆచూకీ లభ్యం కాలేదు. ప్రకృతి విపత్తుతో వెంటనే అప్రమత్తమైన నరేంద్ర మోదీ ప్రభుత్వం పరిస్థితిని సమీక్షించింది. సంఘటన స్థలంలో రెస్క్యూ, రిలీఫ్ ఆపరేషన్ కోసం ఎన్‌డిఆర్ఎఫ్ , ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నేవీ, ఫైర్ సర్వీసెస్, సివిల్ డిఫెన్స్ వంటి 1200 మందికి పైగా రక్షకులను మోహరించడం ద్వారా వెంటనే చర్యలు చేపట్టింది. వైద్య సహాయం, చికిత్స కోసం డాక్టర్లు, ఇతర వైద్య సిబ్బందితో పాటు 100 కి పైగా అంబులెన్స్‌లను సమకూర్చింది. విపత్తు సవాలును ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండటానికి సకాలంలో నిధులు సమకూర్చడం ద్వారా కేంద్రం కేరళకు సహాయం చేస్తోంది. ఏప్రిల్ 1న, కేరళ ఎస్ఆర్‌డిఎఫ్ ఖాతాలో దాదాపు రూ. 395 కోట్లు ఉన్నాయి. 145.60 కోట్లకు పైగా కొనసాగుతున్న సంవత్సరానికి ఎస్ఆర్‌డిఎఫ్ సెంట్రల్ వాటా మొదటి విడత జూలై 31న ముందస్తుగా విడుదల చేయడం జరిగింది. గత 5 ఏళ్లలో మొత్తం దాదాపు రూ. 1780 కోట్లు. రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధిలో ఎస్ఆర్‌డిఎఫ్ లో కేంద్రం వాటాగా 1200 కోట్ల రూపాయలను మోడీ ప్రభుత్వం విడుదల చేసింది. దీనికి తోడు మోదీ ప్రభుత్వం గత ఐదేళ్లలో రాష్ట్ర విపత్తుల నివారణ నిధికి రూ. 445 కోట్లు విడుదల చేసింది. విలయానికి చురల్‌మల, ముండక్కై గ్రామాలు శిథిలమైయ్యాయి. నాలుగు గ్రామాలైతే రూపురేఖలే కనిపించని దుస్థితి. విపత్తు జరిగిన రోజు నుంచి దాదాపు 10 రోజుల పాటు ఆర్మీ సహాయక చర్యల్లో పాల్గొంది. వరద విలయంలో ఆర్మీ అసామాన్య కృషి ఎవ్వరూ మరిచిపోలేరు. ముండక్కైకి కృత్రిమ వంతెన నిర్మించిన ఆర్మీ, 150 మంది జవాన్లు 31 గంటల్లో 190 అడుగుల బ్రిడ్జిను నిర్మించారు. ఇది భారీ యంత్రాలు, అంబులెన్స్‌ల కదలికను సులభతరం చేయడంలో కీలకంగా మారింది. విశేషమేమిటంటే, ఈ వంతెన నిర్మాణం కేవలం 71 గంటల్లో పూర్తయింది, ఆర్మీ సహాయక చర్యలు ముగియడంతో తిరుగు ప్రయాణమైన జవాన్లకు వీడ్కోలు పలుకుతూ వయనాడ్ ప్రజలు కన్నీటి పర్యంతం అయ్యారు. విపత్తు సమయంలో తమకు ఎంతో సాయం చేసినందుకు ఆర్మీకి కృతజ్ఞతలు చెప్పారు. వయనాడ్‌లోని ప్రభావిత ప్రాంతాలను సందర్శించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీమ్ ని ఏర్పాటు చేసింది. ఈ బృందం ఆగస్టు 8 నుంచి 10వ తేదీ వరకు ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తుంది. కేరళకు సహాయ నిధులు అందించేందుకు కేంద్రం సకాలంలో స్పందించి సహాయక చర్యలు చేపట్టింది. బాధితులకు అన్నివిధాలుగా అండగా నిలిచింది కేంద్ర ప్రభుత్వం. వారి కోసం ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసింది. రిలీఫ్ సెంటర్లలో ఉన్న వాళ్లు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. వాళ్లందరికి కౌన్సెలింగ్ ఇప్పించారు. వీలైనంత త్వరగా పునరావాసం కల్పిస్తామని అధికారులు భరోసా కల్పించారు. కేంద్ర మంత్రి సురేశ్ గోపి దగ్గరుండి పరిస్థితులను పర్యవేక్షించారు. సామాజిక కార్యకర్తలు , స్వచ్ఛంధ సంస్థలు , సైకాలిజస్ట్‌ల సాయం తీసుకుంటున్నారు. వరద ప్రభావిత ప్రాంతాలు, కొండచరియలు విరిగిపడిన చోట.. అడ్వాన్స్ రాడార్స్, డ్రోన్స్, హెవీ మిషన్స్ ఉపయోగిస్తున్నారు రెస్క్యూ సిబ్బంది. చలియార్ నదీ తీరంలో 40 కిలోమీటర్ల మేర సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. మలప్పురంలోని నీలాంబర్ ప్రాంతంలో చాలా మృతదేహాలు దొరికాయి. చలియార్ రివర్‌లో 73 మృతదేహాలు, 132 బాడీ పార్ట్స్ గుర్తించారు. దొరికిన మృతదేహాల్లో 37 పురుషులు, 29 మహిళలు, ముగ్గురు బాలురు, 4 బాలికలు ఉన్నారన్నారు మలప్పురం అధికారులు. %చీణ=ఖీ, ఖ%-9 డాగ్ స్క్వాడ్, ఆర్మీ, నేవీ, కోస్ట్‌గార్డ్, స్పెషల్ ఆపరేషన్ గ్రూప్, మద్రాస్ ఇంజినీరింగ్ గ్రూప్, పోలీసులు, అటవీ, ఫైర్ సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. అణువణువు జల్లెడ పడుతున్నారు. కొండ ప్రాంతాల్లో చిక్కుకున్న ఓ కుటుంబాన్ని తాళ్ల సాయంతో కిందకు తీసుకొచ్చారు. ఇంకా ఎవరైనా కొండల్లో చిక్కుకున్నారా అని.. డ్రోన్స్ సాయంతో వెతుకుతున్నారు. మరోవైపు.. ఇళ్ల చుట్టూ చేరిన వరద, చెత్తా చెదారాన్ని తొలగించే పనిలో నిమగ్నం అయ్యారు సహాయక సిబ్బంది. వయనాడ్ విధ్వంసానికి మనిషి దురాశే ప్రధాన కారణమని లండన్ ఇంపీరియల్ కాలేజ్ రీసెర్చ్ అభిప్రాయపడింది. వయనాడ్, ఇడుక్కి జిల్లాల్లో కొండ ప్రాంతాలపై నిర్మాణాలు విపరీతంగా పెరిగిపోవడమే పెను సమస్యగా పరిణమించిందనీ దాంతో ఒకప్పుడు చల్లగా ఉండే వయనాడ్ ప్రాంతం ఇప్పుడు వేడిగా, పొడిగా మారిపోయిందని తెలిపింది. వేసవిలో తీవ్రమైన ఎండలు, వర్షాకాలంలో మితిమీరిన వానలు పరిపాటిగా మారాయని అన్నారు.

# ఈ నెల 20 నుంచి ఏపీలో.. !!




**అమరావతి,:** విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మినహా ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం ఏదీ లేదు. రెండు నెలల కిందటే ఈ ప్రక్రియ మొత్తం ముగిసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలవుతోంది. జూన్ 12వ తేదీన చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఆయనతో పాటు మొత్తం కేబినెట్ మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ రెండు నెలల వ్యవధిలో చంద్రబాబు ప్రభుత్వం ఎదుర్కొనబోతోన్న తొలి ఎన్నిక.. విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీదే. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ పోటీలో నిలిచారు. టీడీపీ- జనసేన- బీజేపీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం.. ఇంకా తమ అభ్యర్థిని ఖరారు చేయాల్సి ఉంది. నామినేషన్లను దాఖలు చేయడానికి చివరి తేదీ.. ఈ నెల 13. బొత్స సత్యనారాయణ సోమవారం నామినేషన్ దాఖలు చేయనున్నట్లు వైఎస్ఆర్సీపీ వెల్లడించింది. ఈ పరిస్థితుల్లో కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు రాష్ట్రంలో కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం ప్రాధాన్యతను సంతరించుకుంది. దీనికి అవసరమైన అన్ని ఏర్పాట్లును శరవేగంగా పూర్తి చేస్తోంది. ఈ నెల 20వ తేదీన ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నట్లు తెలుస్తోంది. సుమారు రెండు నెలల పాటు అంటే అక్టోబర్ 18వ తేదీ వరకు కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమం కొనసాగే అవకాశం ఉంది. ఈ నెల 20వ తేదీన బూత్ స్థాయి అధికారులు ఇంటింటి సర్వేను చేపట్టనున్నారు. అక్టోబర్ 18వ తేదీ నాటికి ప్రక్రియను పూర్తి చేస్తారని, అదే నెల 29వ తేదీన ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల చేస్తారని సమాచారం. ఆ తరువాత మరో నెల రోజుల పాటు అంటే నవంబర్ 28వ తేదీ వరకు అభ్యంతరాలు స్వీకరిస్తారు. వచ్చే ఏడాది జనవరి 6వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రకటిస్తారని తెలుస్తోంది. జనవరి 6వ తేదీన తుది జాబితా ప్రకటించాల్సి ఉన్నందున.. ఆ లోగా 18 ఏళ్లు నిండేవారు కూడా ఇప్పుడే ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకునే అవకాశం కల్పించింది ఈసీ.

## సీతారామ ప్రాజెక్ట్ ట్రయల్ రన్ ప్రారంభించిన మంత్రులు



ఖమ్మం: సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ ట్రయల్ రన్‌ను మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం పుసుగూడెం, కమలాపురం పంప్ హౌస్?లను మంత్రులు పరిశీలించారు అనంతరం ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ, భద్రాద్రి సీతారామ ప్రాజెక్టు 2, 3 లిఫ్ట్ ఇరిగేషన్లను సీఎం రేవంత్‌రెడ్డి ఆగస్టు 15న ప్రారంభిస్తారని తెలిపారు. అదే రోజు రూ.2 లక్షల రుణమాఫీ ప్రకటిస్తామన్న ఉత్తమ్.. ఏటా 6 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వాలనే సంకల్పంతో ఉన్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా నీటిపారుదల శాఖ అధికారులు పనులు వేగవంతం చేయాలని ఉత్తమ్ అన్నారు. "గతంలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు ఎటువంటి అనుమతులు లేవు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత అనుమతులు తీసుకుని వచ్చాం. సీతారామ ప్రాజెక్ట్‌కు అత్యంత ప్రాధాన్యత ప్రాజెక్ట్‌గా గుర్తిస్తున్నాం. 2026న ప్రాజెక్టు పూర్తి స్థాయిలో పూర్తి చేసి గోదావరి జలాలు అందిస్తాం సత్తుపల్లి ట్రంక్ కెనాల్ ద్వారా లక్షా 52 వేలు సాగులోకి వస్తుంది. పాలేరు లింకు కెనాల్‌కి నీళ్లు అందిస్తాం. పాలేరు కింద నాగార్జున సాగర్ కింద భూములకు నీరు అందుతుంది. భద్రాచలం, ఇల్లందుకు సీతారామ ప్రాజెక్టు వచ్చేలా చేస్తాం" అని ఉత్తమ్ తెలిపారు.

## విశాఖ సెవెన్ హిల్స్ ఆసుపత్రిలో అగ్ని ప్రమాదం



**అమరావతి,:** విశాఖలోని సెవెన్ హిల్స్ ఆసుపత్రిలో అగ్ని ప్రమాదం సంభవించింది. మంటలను అదుపు చేసేందుకు ఫైర్ సిబ్బంది ప్రయత్నిస్తోంది. అగ్ని ప్రమాదం భారీగా సంభవించడంతోనే మంటలు ఎగిసిపడు తున్నాయి. 5వ అంతస్తు అడ్మిన్ బ్లాక్ లో మొదలయ్యాయి మంటలు. ప్రధానంగా ఇతర బ్లాకుల్లోని పేషంట్ల కు ఇబ్బంది తలెత్త కుండా చర్యలు తీసుకుంటున్నారు. ఒక ఫైర్ ఫైటర్ తో మంటలు అదుపు చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఫైర్ ఇంజిన్ తో మంటలను అదుపు చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఆసుపత్రి వెనుక వైపున పేషెంట్లను తరలించారు. ఆసుపత్రి వెనుక భాగం వైపు మంటలు అంటుకోకుండా ఫైర్ సిబ్బంది ప్రయత్నిస్తుంది. అగ్ని ప్రమాదానికి కారణాలు మాత్రం అసలు తెలియడం లేదు. సెవెన్ హిల్స్ ఆసుపత్రిలో 5వ అంతస్తులో మంటలు అంటుకోగా 6వ అంతస్తులో పొగ రావడంతో ఆసుపత్రి సిబ్బంది, రోగులు భయాందోళనకు గురవుతున్నారు. వారికి ప్రమాదం జరుగకుండా జాగ్రత్తలను తీసుకుంటున్నారు.

## అమెరికా పై బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,:** అమెరికా పై బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా సంచలన వ్యాఖ్యలు తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్ లో జరుగుతున్న తిరుగుబాటు, అల్లర్ల వెనుక అమెరికా హస్తం ఉందని ఆరోపించారు హసీనా. తాను మృతదేహాల ఊరేగింపు చూడాలనుకోలేదు. వారు విద్యార్థుల శవాలపై అధికారాన్ని హస్తగతం చేసుకోవాలనుకున్నారు. దానిని తాను అంగీకరించలేదు. అందుకే ప్రధాని పదవీకి రాజీనామా చేసినట్టు తెలిపారు. ముఖ్యంగా ఈ ఆందోళనల వెనుక అమెరికా పాత్ర ఉందని బంగ్లాదేశ్ లోనే చెప్పాలనుకున్నాను. కానీ అది కుదరలేదు. బంగాళఖాతం పై పట్టు సాధించడానికి బంగ్లాదేశ్ కి దక్షిణాన బే ఆఫ్ బెంగాల్ కి మూడు కిలో మీటర్ల దూరంలో ఉన్న సెయింట్ మార్టిన్ ఐల్యాండ్ ని అమెరికా అప్పగించాలని కోరింది. కానీ తాను దానికి అంగీకరించకపోవడంతో కుట్ర చేసి ప్రభుత్వాన్ని పడగొట్టారు. బంగ్లాదేశ్ క్షేమం కోసం ఎప్పుడూ భగవంతుడిని ప్రార్థిస్తానని తెలిపారు. ఆగస్టు 05 నుంచి బంగ్లాదేశ్ లో తీవ్ర స్థాయిలో అల్లర్లు జరుగుతూనే ఉన్నాయి. ప్రస్తుతం హసీనా భారత్ లోనే ఉంది. యూకే లో ఆశ్రయం కోసం దరఖాస్తు చేసుకోగా.. ఆదేశం దానిని తిరస్కరించింది.

## తెలంగాణపై చంద్రబాబు ఫోకస్.. త్వరలో కీలక నిర్ణయం.!

**హైదరాబాద్, :**ఏపీలో మళ్ళీ పవర్‌లోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ ఇప్పుడు తెలంగాణపై ఫోకస్ పెట్టింది.ఏపీలో తిరుగులేని మెజారిటీ సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఆ పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఇప్పుడు తెలంగాణలో పార్టీకి జవసత్వాలు సమకూర్చేందుకు సిద్ధమవుతున్నారు.తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ బలహీనపడుతున్న వేళ రెండు జాతీయ పార్టీలకు ప్రత్యామ్నాయంగా ఎదగాలని టీడీపీ చూస్తోంది. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత పదేళ్లపాటు కెసిఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ అధికారాన్ని అనుభవించింది. తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చింది తామేనంటూ పదేళ్ళపాటు పవర్‌లో కొనాగింది బిఆర్ఎస్. కానీ 2023 ఎన్నికల్లో ఓటమితో ప్రస్తుతం గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోంది. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఒక్క ఎంపీ సీటు కూడా గెలవలేకపోయింది ఆ పార్టీ. కాంగ్రెస్‌లోకి వలసలు పెరగడంతో పాటు కేసులతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది బిఆర్ఎస్. ఇప్పుడు కెటిఆర్ కూడా జైలుకి వెళతాడు అనే టాక్ నడుస్తోంది. అటు బిజెపి వైపు నుంచి ఎలాంటి చలనం లేకపోవడంతో తెలంగాణలో ఎదిగేందుకు ఇదే సరైన సమయం అంటోంది టీడీపీ. తెలంగాణలో కాంగ్రెస్, బిజెపి మధ్య గట్టి పోరాటం నడుస్తోంది. ప్రాంతీయ పార్టీగా ఉన్న బీఆర్ఎస్ బలహీనపడుతోంది. రాష్ట్ర రాజకీయాల్లో బబీఆర్ఎస్ పాత్ర పోషించేందుకు తెలుగుదేశం పార్టీ సిద్ధమవుతోంది. రాష్ట్ర విభజన జరిగాక వచ్చిన ఎన్నికల్లో టిఆర్ఎస్ గెలిచింది. అప్పుడు తెలుగుదేశం పార్టీ గౌరవప్రదమైన స్థానాలను దక్కించుకుంది. అయితే కెసిఆర్ పాలనాపరంగా మెరుగైన ఫలితాలు సాధించేందుకు టిడిపి నేతలను తన వైపు తిప్పుకున్నారు. దాదాపు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న టిడిపి నేతలు టిఆర్ఎస్ లో చేర్చుకున్నారు. కొందరికి కేబినెట్ పదవులు కల్పించారు. కేసీఆర్ మంత్రివర్గంలో 90 శాతం మంది టిడిపి నాయకులే ఉండేవారు.అయితే ఇప్పుడు కెసిఆర్ పార్టీ ఉనికి చాటుకునేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఆ పార్టీ నుంచి కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు పెరిగాయి. అయితే పూర్వ తెలుగుదేశం నాయకులు ప్రత్యామ్నాయం లేక కాంగ్రెస్ వైపు అయిష్టంగా వెళ్తున్నారు. ఈ తరుణంలో తెలుగుదేశం పార్టీని యాక్టివ్ చేసేవిధంగా చంద్రబాబు ప్రయత్నాలు ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్‌లో తిరుగులేని మెజారిటీతో టీడీపీ ప్రభుత్వాన్ని నడుపుతోంది. జాతీయస్థాయిలో ఎన్డీఏ ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్నారు చంద్రబాబునాయుడు. ఇటువంటి సమయంలో తెలంగాణపై దృష్టిపెడితే అటు బీజేపీ నేతలు సైతం టీడీపీ వైపు చూసే పరిస్థితి వస్తోందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మాత్రమే దూకుడుగా ఉంది.బిఆర్ఎస్‌ను ఖాళీ చేయాలనే పట్టుదలతో ఉన్నారు రేవంత్‌రెడ్డి. ఇదే టైమ్‌లో చంద్రబాబు యాక్టివ్ అయితే కాంగ్రెస్‌లోకి వెళ్ళాలి అనుకునే వారు టీడీపీలోకి జంప్ కావడం తథ్యం. అలా పట్టుపెంచుకుని తెలంగాణలో మళ్ళీ పూర్వవైభవం చాటాలని చంద్రబాబునాయుడు భావిస్తున్నారు.ఏపీలో పొత్తు మాదిరిగానే బీజేపీతో సైతం కలిసి వెళ్ళేందుకు కూడా సిద్ధపడుతున్నారు. దీంతో బీజేపీలో కూడా కాస్త చలనం వచ్చే అవకాశం ఉంది. అటు బీజేపీ నేతలు కూడా చంద్రబాబు తెలంగాణలో బలపడాలని చూస్తున్నారు. అలా అయితే తాము కూడా కాస్త యాక్టివ్ కావచ్చన్నది వారి ఆలోచన. ప్రస్తుతం టీబీజేపీలో నేతల మధ్య దూరం పెరిగిపోయింది. ఇది కూడా టీడీపీకి కలిసివస్తుందని చంద్రబాబు ప్రయత్నాలు సాగిస్తున్నారు.

# సైబర్ నేరగాళ్ల నయా మోసం



హైదరాబాద్: సైబర్ కేటుగాళ్లు రెచ్చిపోతున్నారు. జనాలను మోసం చేసేందుకు కొత్త పంథాను ఎంచుకున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటున్నారని, మోసం చేసేందుకు కొత్త విధానాలు అనుసరిస్తున్నారు. ఓ తండ్రికి ఫోన్ చేసి మీ కూతురిని కిడ్నాప్ చేశామని ఒకడు, మహిళ పేరుతో డ్రగ్స్ సప్లై అవుతున్నామని మరొకడు ఫోన్ చేశాడు. జనాలను బురిడీ కొట్టించేందుకు కొత్త ఎత్తుగడలు వేస్తున్నారు.

### నిర్మల్‌లో ఇలా..

నిర్మల్ జిల్లాలో ఓ తండ్రికి సైబర్ కేటుగాడు ఫోన్ చేశాడు. ఫోన్ చేసి బెదిరించాడు. భైంసా మండలం ఇలెగం గ్రామానికి చెందిన కాంబ్లే వెంకటేష్‌కి ఫోన్ వచ్చింది. 'ట్రూ కాలర్‌లో చూస్తే పోలీసు అధికారి పేరు కనిపించింది. నిజమే కావొచ్చని ఆ తండ్రి అనుకున్నాడు. మీ కూతురు శృతి అని చెప్పడం ప్రారంభించాడు. పేరు ఎలా తెలుసుకున్నారో తెలియదు.. దాంతో తండ్రి షాక్ తిన్నాడు. మీ కూతురు డ్రగ్స్ అమ్ముతుంటే పట్టుకున్నామని, నిమిషాల్లో రావాలని చెప్పాడు. లేదంటే కూతురిని కాల్చి చంపుతామని బెదిరించాడు. ఆ మొబైల్ నంబర్‌కు పోలీస్ అధికారి డీపీ ఉంది. దాంతో వెంకటేష్ భయపడ్డారు. తర్వాత ధైర్యం తెచ్చుకుని కూతురు చదువుతున్న భైంసా గురుకుల పాఠశాలకు ఫోన్ చేశాడు. కూతురు స్కూల్‌లో ఉంది అని' తెలుసుకొని వెంకటేష్ ఊపిరి పీల్చుకున్నాడు. ఆ తర్వాత పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కంప్లైంట్ ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు.

### ఆర్బీఐ పేరు చెప్పి మోసం

హైదరాబాద్‌లో ఓ వృద్ధురాలికి ఇదే విధంగా ఫోన్ వచ్చింది. '80 ఏళ్ల వృద్ధురాలికి ఫోన్ వచ్చింది. ఫోన్ ఎత్తగానే బెదిరింపులు స్టార్ట్ అయ్యాయి. మీ మొబైల్ నంబర్ నుంచి డ్రగ్స్ పార్సిల్ అవుతున్నాయని చెప్పారు. హైదరాబాద్ నుంచి ఢిల్లీకి డ్రగ్స్ వెళుతున్నాయని చెప్పారు. మీ మీద కేసు నమోదవుతుందని బోల్తా కొట్టించారు. మీ డబ్బులను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకారం వెరిఫికేషన్ చేసి, తిరిగి డబ్బు పంపిస్తామని బుకాయించారు. ఈ కాల్ పోలీస్ కమిషనర్ నుంచి వచ్చిందని ఆ వృద్ధురాలను నమ్మించారు. నిజమేనని ఆ వృద్ధురాలు అనుకుంది. వెంటనే తన ఖాతాలో ఉన్న రూ.22 లక్షలను పంపించింది. ఆ తర్వాత ఎంతకు డబ్బులు తిరిగి రాలేదు. ఫోన్ చేస్తే కలువడం లేదు. మోసపోయా అని' ఆ వృద్ధురాలు గ్రహించింది. విషయం కుమారుడికి చెప్పింది. వెంటనే అతను సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

### చదువుకున్న వారే..


కొత్త కొత్త పేర్లు చెప్పి సైబర్ నేరగాళ్లు ఫోన్లు చేస్తున్నారు. మాటల్లో పెట్టి కొందరు, బెదిరించి మరికొందరు డబ్బులు ట్రాన్స్ ఫర్ చేయించుకుంటున్నారు. వీరిలో చాలామంది చదువుకున్న వారే బాధితులు ఉన్నారు. బెదిరించడం చూసి.. వెంటనే నగదు బదిలీ చేస్తున్నారు. కాసేపయ్యాక తేరుకొని, పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నారు. కొత్త నంబర్లు ఎత్తొద్దని, ఓటీపీ చెప్పొద్దని సైబర్ పోలీసులు పదే పదే హెచ్చరిస్తున్నారు. అయినప్పటికీ కొందరిలో మార్పు రావడం లేదు. సైబర్ కేటుగాళ్ల చేతిలో మోసపోతున్నారు.

# దారికొచ్చిన ఎన్డీయే సర్కారు!



అలవాటైన పద్ధతిలో వివాదాస్పద వక్ఫ్ (సవరణ) బిల్లును గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఎన్డీయే ప్రభుత్వానికి కాసేపటికే తత్వం బోధపడినట్టుంది. విపక్షాల నుంచి ప్రతిఘటన ఎదురుకావటంతో దాన్ని సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)కి పంపటానికి అంగీకరించింది. కారణమేదైనా అభ్యంతరాలు వ్యక్తమైనప్పుడు జేపీసీకి లేదా సెలెక్ట్ కమిటీకి పంపటం పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఒక సంప్రదాయం. కానీ ఎన్డీయే అధికారంలోకి వచ్చాక కేవలం రెండు సంద ర్భాల్లో మాత్రమే పాటించింది. పదేళ్లనాడు గద్దెనెక్కగానే అంతకు కొన్ని నెలలముందు అమల్లోకొచ్చిన భూసేకరణ చట్టం పీకనొక్కుతూ ఆదరా బాదరాగా ఆర్డినెన్స్ తీసుకురావటం ఎవరూ మరిచిపోరు. విపక్షాలు అభ్యంతరం చెబుతున్నా ఆనాడు చెవికెక్కలేదు. ఆర్డినెన్స్ మురిగి పోయిన రెండుసార్లూ దానికి ప్రాణప్రతిష్ఠ చేస్తూ తిరిగి ఆర్డినెన్సులు తీసుకొచ్చారు. రాజ్యసభలోగండం గడిచేలా లేదని గ్రహించాక ఇక దాని జోలికి పోరాదని నిర్ణయించుకున్నారు. అటుపై సాగు చట్టాల విషయంలోనూ రైతులనుంచి ఇలాంటి పరాభవమే ఎదురయ్యాక వాటినీ ఉపసంహరించుకున్నారు. ఐపీసీ, సాక్ష్యాధారాల చట్టం, సీఆర్‌పీసీ స్థానంలో వచ్చిన కొత్త చట్టాల తాలూకు బిల్లులపై కూడా సంబంధిత వర్గాలను సరిగా సంప్రదించలేదు. ఎన్డీయే ఏలుబడి మొదలయ్యాక చోటుచేసుకున్న వేర్వేరు ఉదంతాల పర్యవసానంగా ముస్లిం సమాజంలో ఒక రకమైన అభద్రతాభావం ఏర్పడిన నేపథ్యంలో ఈ వివాదాస్పద చర్యకు కేంద్రం ఎందుకు సిద్ధపడిందో తెలియదు. బిల్లు ముస్లింలకు వ్యతిరేకం కాదని ఎన్డీయే భాగస్వామ్య పక్షం జేడీ(యూ) నేత, కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ సింగ్ అంటున్నారు. ఇది పారదర్శకత తీసుకొస్తుందని కూడా ఆయన సెలవిచ్చారు. మంచిదే. మరి ఆ వర్గంతో సంప్రదింపులు జరిగిందెక్కడ? ముస్లిం సమాజానికున్న అభ్యంతరాల సంగతలా వుంచి రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలకు సైతం ఇది ఎసరు పెడుతోంది. రాజ్యాంగంలోని ఏడో షెడ్యూల్ ప్రకారం భూమి రాష్ట్రాల జాబితాలోనిది. వక్ఫ్ ఆస్తిపై కేంద్ర పెత్తనాన్ని అనుమతించటంద్వారా దాన్ని కాస్తా తాజా బిల్లు నీరుగారుస్తోంది. కనుక ముస్లిం సమాజంతో మాత్రమేకాదు...రాష్ట్రాలతో కూడా సంప్రదించాల్సిన అవసరం లేదా? హరియాణా, మహారాష్ట్ర అసెంబ్లీలకు జరగబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే ఈ బిల్లు తెచ్చారని లోక్‌సభలో విపక్షాలు చేసిన విమర్శలు కాదని చెప్పటానికి ప్రభుత్వం దగ్గర జవాబు లేదు. తన చర్య వెనక సదుద్దేశం ఉందనుకున్నప్పుడూ, బిల్లుపై ఉన్నవన్నీ అపోహలే అని భావించి నప్పుడూ తగిన సమయం తీసుకుని సంబంధిత వర్గాలతో చర్చించటానికేమైంది? ఒకవేళ వచ్చే అసెంబ్లీ ఎన్నికలు దృష్టిలో పెట్టుకునే హడావిడిగా బిల్లు తీసుకొచ్చి వుంటే అంతకన్నా తెలివి తక్కువతనం ఉండదు. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో ఆ మాదిరి ఎత్తుగడలను జనం ఏవగించు కున్నారని బీజేపీకి అర్థమయ్యే వుండాలి. సవరణ బిల్లు ద్వారా తీసుకొచ్చిన 44 సవరణల పర్యవసానంగా వక్ఫ్ బోర్డుల అధికారాలకు కత్తెరపడుతుందని, ప్రభుత్వ నియంత్రణ పెరుగుతుందని కనబడుతూనేవుంది. అరుదైన సంద ర్భాల్లో తప్ప కలెక్టర్లు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకుంటారని ఎవరూ అనుకోరు. ఫలానా ప్రార్థనాస్థలం శతాబ్దాలక్రితం తమదేనంటూ ఆందోళనలు చేయటం, దానికి ప్రభుత్వాలు వత్తాసు పలుకుతుండటం అక్కడక్కడ కనబడుతూనేవుంది. ఇంతకాలం వక్ఫ్ ట్రిబ్యున ళ్లకు ఉండే అధికారం కాస్తా కలెక్టర్లకు ఇవ్వాలని బిల్లు ప్రతిపాదిస్తోంది. బోర్డుల్లో ముస్లిమేతరులను సభ్యులుగా నియమించటం, ఆస్తిని విరాళంగా ఇవ్వటంపై ఆంక్షలు సంశయం కలిగించేవే. మతపరమైన, ధార్మికపరమైన కార్యకలాపాల నిర్వహణ కోసం వచ్చిన ఆస్తుల్ని పర్యవేక్షించటానికి ఏర్పడిన బోర్డుల్లో వేరే మత విశ్వాసాలున్నవారిని నియమించటం ఏరకంగా చూసినా సరికాదన్న ఇంగిత జ్ఞానం ఉండొద్దా? అసలు ఒకసారి బోర్డు దేన్నయినా వక్ఫ్ ఆస్తిగా ప్రకటిస్తే దాన్ని మార్చటం అసాధ్యమన్న ప్రచారం కూడా తప్పు. ఫలానా ఆస్తి బోర్డుదనుకుంటే సంబంధిత వర్గాలకు నోటీసులిచ్చి వారి వాదనలు పరిశీలించాకే నిర్ణయం తీసుకోవాలని ప్రస్తుత చట్టంలోని సెక్షన్40 చెబుతోంది. అటు తర్వాత వక్ఫ్ ట్రిబ్యునల్‌దే తుది నిర్ణయం. పైగా విరాళమిచ్చిన దాత కచ్చితంగా ఇస్లాంను పాటించే వ్యక్తే అయివుండాలని, దానంగా వచ్చే ఆస్తి కుటుంబవారసత్వ ఆస్తి కాకూడదని చట్టం నిర్దేశిస్తోంది. ఇప్పటికే ఇన్ని కట్టుదిట్టమైన నిబంధనలుండగా అందుకు భిన్నంగా ప్రచారం చేయటం సబబేనా? ఈ పరిస్థితుల్లో బిల్లు చట్టమైతే వక్ఫ్ ఆస్తుల చుట్టూ వివాదాలు ముసురుకుంటాయనుకునే అవకాశం లేదా? సంకీర్ణంలోని జేడీ(యూ), ఎల్జేపీలు బిల్లుకు మద్దతు పలకగా సభలో టీడీపీ సంకటస్థితిలో పడిన వైనం స్పష్టంగా కనబడింది. ఆ బిల్లుకు మద్దతిస్తుందట...కానీ జేపీసీకి 'పంపితే' వ్యతిరే కించబోదట! ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో పుట్టుకొచ్చిన బాబు రెండు కళ్ల సిద్ధాంతం ఇంకా సజీవంగా ఉందన్నమాట! టీడీపీది చిత్రమైన వాదన. అలా పంపనట్టయితే వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదించబోమని చెప్పడానికి నోరెందుకు రాలేదు? ఒకపక్క బిల్లు చట్టమైతే పారదర్శకత ఏర్పడుతుందన్న ప్రభుత్వ వాదనను సమర్థిస్తూనే తమ సెక్యులర్ వేషానికి భంగం కలగకుండా ఆడిన ఈ డ్రామా రక్తి కట్టలేదు. జాతీయ మీడియా దీన్ని గమనించింది. మొత్తానికి సవరణ బిల్లు జేపీసీకి వెళ్లటం శుభ పరిణామం. ఎన్డీయే సర్కారు ఈ సంప్రదాయాన్ని ముమ్ముందు కూడా పాటించటం ఉత్తమం.

# నిజమైన విజేతవు నీవే బంగారం!




క్రీడలే జీవితంగా భావించే వారు తమ జీవితకాలంలో కనీసం ఒక్కసారైనా ఒలింపి క్స్‌లో పతకం సాధించాలని కోరుకొంటారు. పతకం కోసం అహరహం శ్రమిస్తూ సంవ త్సరాల తరబడి సాధన చేస్తూ ఉంటారు.దఅయితే... గెలుపు, ఓటమితో సంబంధం లేని ఓ సాంకేతిక కారణంతో స్వర్ణపతకం చేజారితే... కనీసం రజత పతకమైనా దక్కకుంటే అంతకుమించిన విషాదం మరొకటి ఉండదు. ప్రస్తుత ప్యారిస్ ఒలింపిక్స్ మహిళల కుస్తీ 50 కిలోల విభాగంలో భారత మల్లయోధురాలు వినేశ్ పోగట్‌కు అదే పరిస్థితి ఎదురయ్యింది. వంద గ్రాముల అదనపు బరువు కొండంత దురదృష్టాన్ని, గుండెబరువును మిగిల్చింది. ఒలింపిక్స్‌లో పతకం మినహా ప్రపంచ కుస్తీలోని అన్ని రకాల పోటీలలో పతకాలు సాధించిన ఘనత వినేశ్‌కు ఉంది. 49 కిలోలు, 50 కిలోలు, 53 కిలోల విభాగాలలో పాల్గొంటూ చెప్పుకోదగ్గ విజయాలు, ఎన్నో పతకాలు సాధించిన ఘనత ఉంది. ఆసియా క్రీడలు, కామన్వెల్త్ గేమ్స్, ప్రపంచ పోటీలలో సైతం స్వర్ణ, కాంస్య పతకాలు సాధించిన వినేశ్‌కు ఒలింపిక్స్ పతకం మాత్రం గత పుష్కరకాలంగా అందని ద్రాక్షలా ఉంటూ వచ్చింది. 2016 రియో ఒలింపిక్స్‌లో పాల్గొంటూ గాయంతో వైదొలిగిన వినేశ్ 2020 టోక్యో ఒలింపి క్స్‌లో మాత్రం స్థాయికి తగ్గట్టుగా రాణించలేకపోయింది. ఇక 2024 ప్యారిస్ ఒలింపిక్స్ ప్రారంభానికి కొద్దిమాసాల ముందు వినేశ్ న్యాయం కోసంముందుగా రోడ్లు, ఆ తరువాత న్యాయస్థానాల మెట్లు ఎక్కి పోరాడాల్సి వచ్చింది.అంతర్జాతీయ కుస్తీ పోటీలలో పాల్గొంటూ, దేశానికి పతకాలతో ఖ్యాతి తెస్తున్న ఏడుగురు మహిళా వస్తాదులపై బీజెపీ మాజీ ఎంపీ, జాతీయ కుస్తీ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్, ఆయన పరివారం లైంగిక వేధింపులకు పాల్పడటానికి నిరసనగా భజరంగ్ పూనియా, సాక్షి మాలిక్ లాంటి దిగ్గజ వస్తాదులతో కలసి వినేశ్ గొప్ప పోరాటమే చేసింది. చివరకు ఢిల్లీ పోలీసుల కాఠిన్యాన్ని రుచి చూడాల్సి వచ్చింది. న్యాయస్థానాల జోక్యంతో బ్రిజ్ భూషణ్ అధ్యక్షపదవిని వీడక తప్పలేదు. మొక్కవోని దీక్షతో, మోకాలి శస్త్ర చికిత్సను సైతం భరించి, పోరాడి ప్యారిస్ ఒలింపిక్స్ 50 కిలోల విభాగంలో పాల్గొనటానికి అర్హత సంపాదించింది. 53 కిలోల విభాగంలో తనకు అవకాశం లేకపోడంతో యాభై కిలోల విభాగంలో పాల్గొనటం కోసం బరువు తగ్గించుకొని మరీ ప్యారిస్‌లో అడుగుపెట్టింది. మహిళా కుస్తీ 50 కిలోల విభాగం పోటీల తొలిరోజున 50 కిలోల బరువుతోనే జపాన్, ఉక్రెయిన్, క్యూబా బాక్సర్లను చిత్తు చేయడం ద్వారా ఫైనల్లో అడుగు పెట్టింది. వినేశ్ ఫైనల్స్ చేరడంతో బంగారు పతకం ఖాయమనే శతకోటి భారత క్రీడాభిమానులు ఆశ పడ్డారు. కానీ జరిగింది వేరు. అంతర్జాతీయ కుస్తీ సమాఖ్య నిబంధనల ప్రకారం పోటీలు జరిగే ప్రతి రోజూ వివిధ విభాగాలలో పోటీకి దిగే వస్తాదుల బరువును చూసిన తరువాతే పోటీకి అనుమతిస్తారు. అయితే...పోటీల తొలిరోజున 50 కిలోల బరువున్న వినేశ్... స్వర్ణపతం కోసం పోటీపడే రోజున మాత్రం 100 గ్రాముల బరువు అదనంగా ఉండడంతో అనర్హత వేటు వేశారు. బరువును నియంత్రించుకోడం కోసం ఫైనల్‌కు ముందురోజు రాత్రి వినేశ్, ఆమె శిక్షకులు చేయని ప్రయత్నం అంటూ ఏమీలేదు. తెల్లవార్లూ నడకతో, సైక్లింగ్ చేస్తూ, విపరీతమైన వేడితో ఉండే ఆవిరి గదిలో వినేశ్ గడిపింది. చివరకు బరువు తగ్గించుకోవటం కోసం శిరోజాలను సైతం కత్తిరించుకొన్నా ప్రయోజనం లేకపోయింది. వంద గ్రాముల అదనపు బరువు కారణంగా బంగారు పతకం కోసం పోటీ పడే అవకాశాన్ని కోల్పోడంతో పాటు... కనీసం రజత పత కానికి సైతం నోచుకోలేకపోయింది. అదనపు బరువు నిబంధన కారణంగా వినేశ్‌కు బంగారు పతకం పోరులో పాల్గొనే అవకాశాన్ని నిరాకరించడం గుండె కోతను మిగిల్చింది. వినేశ్‌తో పాటు కోట్లాది క్రీడాభి మానులు, యావత్ భారతజాతి తల్లడిల్లిపోయింది. అదనంగా ఉన్న 100 గ్రాముల బరువే తనకు ఒలింపిక్స్ పతకం సాధించే అవకాశం లేకుండా చేయటాన్ని జీర్ణించుకోలేని వినేశ్ అర్థంతరంగా రిటై ర్మెంట్ ప్రకటించింది. వినేశ్‌కు న్యాయం చేయాలంటూ అంతర్జాతీయ ఒలింపిక్స్ సంఘానికి భారత కుస్తీ సమాఖ్య అప్పీలు చేసింది. ఫైనల్ బరిలో దిగకుండానే సర్వం కోల్పోయిన వినేశ్‌కు కనీసం రజత పతకమైనా ఇవ్వాలంటూ మొరపెట్టుకొన్నారు. రజత పతకాలు ఇద్దరికీ ఇచ్చినా ఇబ్బంది రాదని అంటున్నారు.వినేశ్‌కు ప్రధాని, కేంద్ర క్రీడామంత్రిబీ భారత ఒలింపిక్స్ సంఘం అధ్యక్షురాలు పీటీ ఉషతో పాటు పలు వురు క్రీడాదిగ్గజాలు, సింధు లాంటి ఒలింపియన్లు అండగా నిలిచారు. ప్రతిభకు, బరువుకు సంబంధం ఏంటని పలు వురు నిపుణులు, ప్రముఖులు ప్రశ్నిస్తున్నారు. 100 గ్రాముల అదనపు బరువుతో ప్రత్యర్థికి జరిగే నష్టమేంటని నిలదీస్తున్నారు. హార్మోనుల అసమతౌల్యత వల్ల మహిళల బరువు తరచూ మారిపోతూ ఉంటుందని, ఈ అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకొని మినహా యింపు ఇవ్వాలంటూ సూచిస్తున్నారు.భారత ఒలింపిక్స్ సంఘం మొరను అంతర్జా తీయ ఒలింపిక్స్ సంఘం ఆలకించినా... ఆలకించ కున్నా, కనీసం రజత పతకం ఇచ్చినా, ఇవ్వకున్నా... నిజమైన విజేతగా కోట్లాది మంది క్రీడాభిమానుల గుండెల్లో వినేశ్ పోగట్ నిలిచిపోతుంది.

## రాజకీయాల కోసం రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టొద్దు



**హైదరాబాద్, :** తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి లేకపోతే.. రాష్ట్రం నుంచి వెళ్లిపోతామని అమర్‌రాజా సంస్థ చెబుతున్నట్లు వార్తలు రావడంపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. అమర్‌రాజా సంస్థ రాష్ట్రాన్ని వీడుతున్నట్టు వార్తలు రావడం దురదృష్టకరమని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ వైఖరేంటో అర్థంకాక కేన్స్ టెక్నాలజీ అనే సంస్థ తెలంగాణ నుంచి గుజరాత్‌కు వెళ్లిపోయిందని.. వీటితోపాటు కార్నింగ్ సంస్థ తమ ప్లాంట్‌ను చెన్నైకి తరలించిందని గుర్తుచేశారు. ఇప్పుడు అమరరాజా కూడా వెళ్లిపోతానని చెబుతుంటే తెలంగాణ బ్రాండ్ కు ఇది తీవ్ర నష్టం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టటం ఎంతమాత్రం మంచిది కాదని అన్నారు. ప్రభుత్వ పాలసీలు పెట్టుబడులను ఆకర్షించేందుకు అనుగుణంగా కొనసాగించాలని సూచించారు. రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం పెట్టుబడిదారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అలాగే కొనసాగిస్తుందని ఆశిస్తున్నామని కేటీఆర్ తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని అమరరాజా సంస్థ ఇతర ప్రాంతాలకు తరలిపోకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.

## రైతులకు శుభవార్త.. 109 కొత్త పంట రకాలను విడుదల చేసిన ప్రధాని



**న్యూఢిల్లీ,:** అధిక దిగుబడినిచ్చే, ప్రతికూల వాతావరణాన్ని ఎదుర్కొనే 109 కొత్త బయోఫోర్టిఫైడ్ పంట రకాలను ప్రధాని నరేంద్ర మోదీ విడుదల చేశారు. ఇందులో మిల్లెట్లు, ఆయిల్ సీడ్స్, పప్పు ధాన్యాలు, పత్తి, చెరుకు తదితర వెరైటీలు ఉన్నాయి. న్యూ ఢిల్లీలోని ఇండియా అగ్రికల్చర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన కార్యక్రమంలో మోదీ.. సైంటిస్టులు, రైతులతో సమావేశం అయ్యారు. ప్రకృతి వ్యవసాయం, ఆర్గానిక్ ఫుడ్ గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా వ్యవసాయంలో కొత్త పంట రకాల ప్రాముఖ్యతను ప్రధాన మంత్రి నొక్కిచెప్పారు. కొత్త రకాలు ఖర్చును తగ్గించడంతో పాటు పర్యావరణంపై సానుకూల ప్రభావం చూపుతాయని రైతులు తెలిపారు. కాగా ఈ కొత్త పంట రకాలను అభివృద్ధి చేసినందుకు శాస్త్రవేత్తలను ప్రధాని ప్రశంసించారు. నిరుపయోగంగా ఉన్న పంటలను ప్రధాన స్రవంతిలోకి తీసుకురావాలని ప్రధాని ఇచ్చిన సూచనకు అనుగుణంగా తాము పనిచేస్తున్నామని శాస్త్రవేత్తలు తెలిపారు. సహజ వ్యవసాయం వల్ల కలిగే ప్రయోజనాలు, సేంద్రియ వ్యవసాయం పట్ల సామాన్యులకు పెరుగుతున్న విశ్వాసం గురించి కూడా ఆయన మాట్లాడారు. ప్రజలు సేంద్రీయ ఆహారాన్ని తీసుకోవడం, డిమాండ్ చేయడం ప్రారంభించారని అన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిని రైతులు అభినందించారు. అవగాహన కల్పించడంలో కృషి విజ్ఞాన కేంద్రాలు (కేవీకే) నిర్వహిస్తున్న పాత్రను కూడా రైతులు కొనియాడారు. కేవీకేలు రైతులకు వాటి ప్రయోజనాల గురించి అవగాహన పెంచడానికి ప్రతి నెలా అభివృద్ధి చేస్తున్న కొత్త రకాల ప్రయోజనాల గురించి రైతులకు ముందుగానే తెలియజేయాలని ప్రధాన మంత్రి సూచించారు. ప్రధాన మంత్రి విడుదల చేసిన 109 రకాల 61 పంటలలో 34 క్షేత్ర పంటలు, 27 ఉద్యాన పంటలు ఉన్నాయి. క్షేత్ర పంటలలో, మినుములు, మేత పంటలు, నూనెగింజలు, పప్పుధాన్యాలు, చెరకు, పత్తి, ఫైబర్, ఇతర సంభావ్య పంటలతో సహా వివిధ తృణధాన్యాల విత్తనాలు విడుదల చేయబడ్డాయి. ఉద్యానవన పంటల్లో వివిధ రకాల పండ్లు, కూరగాయల పంటలు, తోటల పంటలు, దుంప పంటలు, సుగంధ ద్రవ్యాలు, పూలు, ఔషధ పంటలు విడుదలయ్యాయి.

## పోటెత్తిన పర్యాటకులు.. ఎత్తిపోతల జలపాతం చూసేందుకు



**అమరావతి,:** పల్నాడు ప్రాంతం పర్యాటకులతో పోటు ఎత్తుతుంది. నాగార్జునసాగర్ క్రస్ట్ గేట్లు ద్వారా దిగువ ప్రాంతానికి భారీగా వరద నీరు వదలడంతో.. ఆ సుందర దృశ్యాలను చూసేందుకు పర్యాటకులు తరలి వస్తున్నారు. గడిచిన కొద్దీ రోజులుగా ఏపీ, తెలంగాణ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో పర్యాటకులు హాజరవుతున్నారు. నేడు ఆదివారం కావడంతో హైదరాబాద్ నుండి కూడా.. పెద్ద ఎత్తున పర్యాటకులు నాగార్జునసాగర్ సమీపంలోని సుందర జలపాతాలను సందర్శిస్తున్నారు. ముఖ్యంగా ఎత్తిపోతల జలపాతం చూసేందకు పెద్ద ఎత్తున పర్యాటకులు వస్తున్నారు. ఇక్కడ సహజ సిద్ధంగా 70 అడుగుల ఎత్తు ఉన్న కొండల మధ్య నుండి జాలు వారుతున్న జలపాతాల దృశ్యాన్ని చూస్తున్న పర్యటకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఫోన్లతో సెల్ఫీలు, గ్రూప్ ఫోటోలు తీసుకుంటూ కుటుంబాలు ఎంజాయ్ చేస్తున్నాయి. మరోవైపు పర్యాటకుల కోసం ఎత్తిపోతల జలపాతం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేసింది పర్యాటకశాఖ. చిన్నారులకు జంపింగ్ నెట్స్?తో పాటు ప్రత్యేక క్యాంటీన్లను ఏర్పాటు చేశారు. ప్రకృతి సోయగాల మధ్య జాలువారుతున్న కృష్ణమ్మ పరవళ్లను చూసి.. సేదతీరుతూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు పర్యాటకులు. గడిచిన రెండు సంవత్సరాలు తర్వాత సాగర్ కు పెద్ద ఎత్తున వరద ప్రవాహం రావడంతో పాటు.. ఆదివారం సెలవు దినం కావడంతో పర్యాటకులు అధిక సంఖ్యలో జలపాతాలను వీక్షించేందుకు పల్నాడు ప్రాంతానికి తరలివస్తున్నారు.

## అయోధ్య రాముడికి వేల కోట్లలో విరాళాలు.. ఇప్పటి వరకు లెక్క ఎంతంటే..



**న్యూఢిల్లీ,:** అయోధ్య రామ మందిరానికి వేల కోట్లలో విరాళాలు వస్తున్నాయి. 500 ఏళ్ల తర్వాత అయోధ్యలో భవ్య రామమందిరం నిర్మితమైన సంగతి తెలిసిందే. ఒక్క మనదేశం నుంచే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తుల నుంచి విరాళాలు వస్తున్నాయి. గత 10 నెల్లలో రూ. 11 కోట్ల విదేశీ విరాళాలతో పాటు గత మూడేళ్లలో అయోధ్య రామమందిరానికి బంగారం, వెండితో సహా రూ. 2000 కోట్లకు పైగా విరాళాలు అందాయి. మొత్తంగా చూస్తే ఇప్పటి వరకు రూ.5500 కోట్ల భారీ విరాళాలు వచ్చినట్లు తెలుస్తోంది. ఉత్తర ప్రదేశ్ అయోధ్యలో చారిత్రాత్మక రామమందిరానికి 2020లో ప్రధాని నరేంద్రమోడీ శంకుస్థాపన చేశారు. 2021 ఆలయ నిర్మాణం కోసం నిధుల ప్రచారంలో రూ. 3500 కోట్లు వచ్చాయి. అయోధ్య రామమందిర్ ట్రస్ట్ దేశం, అంతర్జాతీయంగా ప్రతి భాగం నుండి విరాళాలు అందించిన వారికి 10,000 పైగా రసీదులను ముద్రించింది. ఈ ఏడాది జనవరిలో అట్టహాసంగా ఆలయం ప్రారంభమైంది. జనవరి 22న ప్రధాని నరేంద్రమోడీ ఆలయాన్ని ప్రారంభించారు. ఫిబ్రవరి 24 నాటికి కొత్తగా నిర్మించిన ఆలయానికి 25 కేజీల బంగారం, వెండి ఆభరణాలతో సహా దాదాపు రూ. 25 కోట్ల విరాళాలు వచ్చాయి. శంకస్థాపన కార్యక్రమం తర్వాత నుంచి భక్తులు రామ్ లల్లాకు విరాళాలు ఇస్తున్నారు. అయితే, ఆలయం ప్రారంభం తర్వాత నుంచి విరాళాల్లో వేగం పెరిగింది. ఆలయానికి రోజూ లక్షల్లో విరాళాలు వస్తున్నాయి. అయోధ్య రామమందిర ట్రస్ట్ ఏర్పాటు చేసిన ఆన్లైన్ చెల్లింపు వ్యవస్థ ద్వారా కూడా భక్తులు విరాళాలను అందిస్తున్నారు. అలాగే బంగారం, వెండి, ఇతర విలువైన వస్తువులను భౌతిక రూపాల్లో విరాళాలుగా ఇస్తున్నారు. డిపాజిట్లతో పాటు చెక్కు, డ్రాఫ్ట్‌లు మరియు నగదు విరాళాలతో సహా అన్ని రూపాల్లో ట్రస్ట్ విరాళాలను స్వీకరిస్తుందని రామమందిర్ ట్రస్ట్ ఆఫీస్ ఇన్‌ఛార్జ్ ప్రకాష్ గుప్తా తెలిపారు.

# 'వంద మంది దోషులు..' సూక్తి ఏమైంది



తల్లి చనిపోయిన బాధలో ఉంటే, కొడుకే హంతకుడు అంటూ పోలీసులు అరెస్టు చేశారు. నేర శిక్షా స్మృతి (సీఆర్ పీసీ)ప్రకారం 161 సెక్షన్ కింద నేర అంగీకార పత్రం(కన్ఫెషన్) ఆధారంగా చార్జిషీట్ దాఖలు చేశారు. ట్రయల్ కోర్టు యావజీవ శిక్ష విధించింది. పెరోల్‌తో స్వేచ్ఛా గాలులు పిలుద్దామనుకున్న ఆ బాధిత గుండె సరిగ్గా బయటకు రావడానికి ఒక రోజు ముందు గుండెపోటుతో ఆగిపోయింది. ఆయన చనిపోయిన ఆరేళ్ల తర్వాత .. హైకోర్టు తీరిగ్గా అతన్ని 'నిర్దోషి' అని తేల్చింది. ఈ నేరాలకు, పాపాలకు పోలీసులకు శిక్షలు ఉండవా? కింది కోర్టుల న్యాయమూర్తులకు శిక్షలు ఉండవా? హృదయాన్ని కదిలించి వేసే ఈ కేసు పూర్వపరాలను చూస్తే... సిద్ధి పేట జిల్లా, దుబ్బాక మండ లం, పెద్ద గుండవెళ్లికి చెంది న గుండెల్లి ఎల్లవ్వ (80 ) 2013 ఫిబ్రవరి 1న తన ఇంటి పక్కనే ఉన్న సీతా ఫలం చెట్టుకు టవల్‌తో ఉరేసుకుని చనిపోయారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు... సరైన సాక్ష్యాధారాలు లేకుం డానే, సరిగ్గా కేసును పరిశోధించకుండానే ఎల్లవ్వ మృతిని హత్యగా తేల్చారు. ఆమె కుమారుడు పోశయ్య (అప్పటి ఆయన వయసు 58 )పై అనుమానంతో అరెస్ట్ చేశారు. ఎల్లవ్వ అనారోగ్యంతో బాధపడటం చూడలేక పోశయ్య ఆమెను టవల్‌తో గొంతు నులిమి, హత్య చేసి, సీతాఫలం చెట్టుకు వేలాడదీసాడని పోలీసులు అభియోగాలు మోపారు.(కల్పిత ఊహలతో కథ అల్లారు) 2015 జనవరి 12న సిద్ధి పేట జిల్లా అదనపు సెషన్స్ కోర్టు నిందితుడికి పోలీసులు చెప్పిన మాటలనే విశ్వసించారు. సరైన సాక్ష్యాలు ఉన్నాయో లేదో పరిశీలన చేయకుండానే...యావజ్జీవ కారాగార శిక్ష విధించి చేతులు దులుపుకున్నారు. పోశయ్య దీన్ని సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించారు. విచారణ ఆలస్యం కావడంతో 2018లో పెరోల్‌కు దరఖాస్తు చేసుకున్నారు. పెరోల్ రావడంతో... 2018 ఆగస్టు 15న విడుదల కావలసి ఉండగా... ఒక రోజు ముందే చర్లపల్లి జైలులో మృతి చెందారు.

### చనిపోయాక నిర్దోషి అని తీర్పు వస్తే...!

గుండెపోటు కారణంగా అతను మృతి చెందినట్లు జైలు అధికారులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఆగస్టు 16న పోశయ్యకు అతని స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. అయి తే పోశయ్య అప్పీల్ పిటిషన్‌పై హైకోర్టు గత శనివారం తుది తీర్పు ఇచ్చింది. పోశయ్యే హత్య చేశాడని అనడానికి సరైన సాక్ష్యాధారాలను పోలీ సులు సమర్పించలేదని కోర్టు వ్యాఖ్యానించింది. కేవలం నిందితుడు పోలీసుల ఎదుట సీఆర్‌పీసీ 161 కింద ఇచ్చిన నేర అంగీకార పత్రంలో పేర్కొన్నట్లు నేర నిర్ధారణకు అది సరిపోదని కోర్టు తేల్చి చెప్పింది. పోస్టుమార్టం నివేదిక కూడా అది హత్యనా! ఆత్మహత్యనా అన్న దాన్ని తేల్చలేదని, రెండింటిలో ఏదైనా కావచ్చు అనే సంశయాన్ని వ్యక్తం చేసిన విషయాన్ని గుర్తు చేసింది. సరైన సాక్ష్యాధారాలు లేనందున పోశయ్యను హైకోర్టు నిర్దోషిగా ప్రకటిస్తూ... కింది కోర్టు ఇచ్చిన తీర్పును కొట్టివేస్తూ తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు పట్ల పోశయ్య కుమారులు జయరాజ్, దేవయ్య హర్షం వ్యక్తం చేశారు. అయితే... నిర్దోషి అయిన పోశయ్య ఇప్పుడు తమ మధ్యలో లేరని ఆవేదన వ్యక్తం చేశారు.

### తప్పుడు కేసులు, శిక్షలకు బాధ్యతెవరిది

అయితే, ఈ నేరానికి, ఈ పాపానికి బాధ్యులు ఎవరు పోలీసులు సరైన విధంగా శాస్త్రీయంగా ఇన్వెస్టిగేషన్ చేయలేదు. సరైన సాక్ష్యాలు సేకరించలేకపోయారు. ఈ పోలీసులు చెప్పిన నిరాధార మాటలను నమ్మి సిద్ధిపేట సెషన్ కోర్టు నిందితునికి యావజ్జీవ కారా గార శిక్ష విధించింది. దీనికి ఆ పోలీసులు బాధ్యత వహిస్తారా? తీర్పు చెప్పిన సెషన్స్ కోర్టు న్యాయ మూర్తి బాధ్యత వహిస్తాడా? వీరు తమ బాధ్యతలను సక్రమంగా నెరవేర్చలేదు. వీరికి చట్ట ప్రకారం ఏ శిక్షలు ఉండవా? ఈ ఆరేళ్లు పోశయ్య చేయని నేరా నికి కారాగారంలో నిందలు భరించి, కుటుంబానికి దూరంగా శిక్ష అనుభవించాడు. అతని శారీరక, మానసిక క్షోభకు ఎవరు లెక్కగడతారు? ఆయన కోల్పోయిన స్వేచ్ఛకు విలువ ఎవరు కడతారు? సకాలంలో కేసులు సరైన విధంగా కేసును పరిష్కరించకపోవడం వల్ల న్యాయస్థానం బాధ్యత వహిస్తుందా? ఈ సందేహాలు ఎవరు తేల్చాలి?

### సాయిబాబను పదేళ్లు జైల్లో పెట్టారు..

గతంలో ఇలాగే ...ప్రొ. సాయిబాబ కూడా చేయని నేరానికి 10 ఏళ్లు జైలు శిక్ష అనుభవించారు. ఆయన తల్లి... కన్న కుమారుని అరెస్టుతో కలతచెంది, మనోవేదనతో చనిపోయింది. తల్లిని కడసారి చూపులకు కూడా పోలీసులు అనుమతించలేదు. పదేళ్ల తర్వాత ప్రొ. సాయిబాబ నిరపరాధిగా ఉన్నత న్యాయస్థానం తీర్పులు చెప్పింది. ఈ పదేళ్లు 90 శాతం వికలాంగుడు అయిన సాయిబాబ జైలులో నరకయాతన అనుభవించారు. ఆయన ఉద్యోగం పోయింది. ఆయన కుటుంబం ఆర్థికంగా అనేక బాధలు పడింది. ఈ నేరాలకు పాపాలకు పోలీసులకు శిక్షలు ఉండవా? న్యాయస్థానాల అలసత్వానికి, విచారణ జరిపే ఆలస్యానికి, జాప్యాలకు ఎవరు బాధ్యులు? కింది కోర్టుల న్యాయమూర్తులకు శిక్షలు ఉండవా? వంద మంది నేరస్థులు తప్పించుకున్నా పర్వాలేదు కానీ... ఒక్క నిరపరాధికి కూడా..శిక్ష పడరాదన్న సూక్తి ఏమయింది?

### బడిత పూజే విచారణాస్త్రమా

మన దేశంలో పోలీస్ స్టేషన్లలో నిందితుని మొర ఎవరు వింటారు? పోలీసులు చెప్పిందే వేదం. పోలీసులు బనాయించిందే కేసు. ఎక్కడ సంతకం పెట్టమంటే అక్కడ నిందితుడు సంతకం పెట్టవలసిందే. లేకపోతే ప్రత్యక్ష నరకం చూడవలసిందే. మన దేశంలో చట్ట ప్రకారం నేరం అయినా సరే...పోలీసులు థర్డ్ డిగ్రీ ఉపయోగించకుండా విచారణ శాస్త్రీయ పద్ధతిలో చేయలేరు. దారుణంగా కొట్టి, నానారకాలుగా హింసించి నేరం చేసినట్లు నిందితులను ఒప్పిస్తారు. దెబ్బలకు తాళలేక నిందితులు నేరం చేయకపోయినా ఎక్కడ సంతకం పెట్టమంటే అక్కడ సంతకం పెడతారు. ఆ పేపర్‌పై ఏం కేసులు రాసుకుంటారో..ఏ సెక్షన్లు బనాయిస్తారో నిందితులకు తెలియదు. తెలి సినా ఏం చేయలేదు. పోలీసులకు శాస్త్రీయ నేర పరిశోధనలో సరైన శిక్షణ ఉంటుందా? అనేది సందే హమే. ఒక వేళ ఉంటే ఈ హింస దేనికి? బడిత పూజే విచారణాస్త్రమా? ఫోరెన్సిక్ రిపోర్టులు సరిగ్గా పరిశీలించరా? న్యాయమూర్తులు కూడా పోలీసులు సమర్పించిన ఫైళ్ల మీదనే ఆధారపడతారా? లోతుగా అన్ని సాక్షాలు బలంగా ఉన్నాయో లేదో పరిశీలన చేయరా?

### ఏది చట్టం, ఏది న్యాయం, ఏది ధర్మం

ఇలా ఎంతోమంది నిర్దోషులు ఏళ్లకు ఏళ్లు శిక్ష అనుభవించాక నిర్దోషిగా తీర్పు వస్తే ఏం లాభం? చేయని నేరానికి పోయిన పరువు, జైళ్లలో అనుభవించిన శారీరక, మానసిక నరకయాతనకు ఎవరు బాధ్యత వహిస్తారు? వారు కోల్పోయిన గౌరవప్రద జీవితానికి అంటిన కళంకం... చచ్చాక నిర్దోషి తీర్పుతో తిరిగివస్తుందా? ఈ తప్పుడు కేసులు పెట్టిన పోలీసుల నేరా లకు, ఘోరాలకు బాధ్యత ఎవరిది? మన దేశంలో నిరుపేదలు, దళితులు, నిరక్షరాస్యులు, నిస్సహాయులు హైకోర్టు, సుప్రీంకోర్టు వరకు వెళ్లగలరా? లక్షలు, కోట్లతో సీనియర్ లాయర్లను నియమించుకుని వారి ఫీజులు భరించగలరా? ఏది చట్టం, ఏది న్యాయం, ఏది ధర్మం?

# ఎందుకోసం ఈ అస్పష్ట నైతిక నియమావళి

ఈ మధ్య కేంద్ర ఆరోగ్య శాఖ, జీవ పరిశోధనలకు సంబంధించిన ఐ.సి.ఎం.ఆర్ తయారుచేసిన మార్గదర్శకాలను విడుదల చేసింది. వైద్య అవసరాల కోసం, పరిశోధనల కోసం సేకరించే కొన్ని జీవ పదార్థ నమూనాలు మిగిలిపోతూ ఉంటాయి. అవి ఎవరికి సంబంధించినవో ఒక్కోసారి తెలియకుండానే మిగిలిపోతాయి. చట్ట ప్రకారం, నిల్వ ఉంచాల్సినవి తప్ప మిగిలినవన్నీ పారవేస్తూ ఉంటారు. వీటిని వృధా కాకుండా తిరిగి కొత్త పరిశోధనలలో వాడటం కొంత చౌకగా, ఉపయోగకరంగా, ఉంటుంది. భవిష్యత్తు వైద్య అవసరాలకు సులువుగా ఉంటుంది. కొత్త పరిశోధనలకు, అవసరమయ్యే ప్రత్యేకతలు ఉండే నమూనాలను గుర్తించి తీసి పెడతారు. వ్యక్తిగతీకరింపబడిన వైద్య పరిశోధనలకూ, సరైన సమాచార సేకరణకూ, పాక్షికతలను సరిదిద్దుకోవడానికి ఈ నమూనాలు బాగా ఉపయోగపడతాయి. ఇది చౌకగా కూడా ఉంటుంది. అయితే దీని కోసం డయాగ్నస్టిక్స్ పరిశోధనా సంస్థలు ఆసుపత్రులతో ఒప్పందాలు చేసుకోవాల్సి ఉంటుంది. ఐ.సి.ఎం.ఆర్ అందుకు పాటించాల్సిన నైతిక నిబంధనావళిని తయారుచేసి, ఈ ఏడాది జూన్ 19న ప్రకటించింది. అయితే అమెరికా ఎఫ్.డి.ఏ నియంత్రణలతో పోలిస్తే ఇవి బలహీనంగా ఉన్నాయి. రోగుల హక్కులపై, ప్రైవసీపై, నమూనాలు ఇతరత్రా దుర్వినియోగం అయ్యే అవకాశాలపై, నైతిక అంశాల అంశాలపై ఇది ప్రభావం చూపుతుంది.

### అతిక్రమణకు చర్యలు లేవు

ఐ.సి.ఎం.ఆర్ మార్గదర్శరాలపై ఉన్న విమర్శ ఏమంటే, తప్పు చేసిన వారిపై, దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు లేవు. జరిమానాలు లేవు. చట్టపరమైన శిక్షలు, ఆర్థిక పరిహారాలు లేనప్పుడు, కంపెనీలు నైతికాంశాలను పక్కన పెడతాయి. ఈ పరిశోధనల వల్ల వచ్చే ఉత్పత్తులను తక్కువ ధరలకు ఇస్తే చాలు అన్నట్టు అస్పష్టంగా చెప్పారు. దీన్ని కూడా కంపెనీలు ఎవరికి ఇష్టం వచ్చినట్టు వాళ్ళు వ్యాఖ్యానించుకొని, అమలు కాకుండా చేయవచ్చు. పరిశోధనా శాలలలో మిగిలిపోయిన జీవ పదార్థ నమూనాలను రెండోసారి కూడా పరిశోధనలకు వాడుకోవలసిన అవసరముందనే వాదన బలంగా ఉన్నా, ఆచరణలో చాలా జాగ్రత్తలు అవసరం. వ్యక్తులు తమ సొంత వైద్య అవసరాల కోసం నమూనాలను ప్రయోగశాలలకు ఇస్తారు. అయినప్పుడు వాటిని ఇతర ప్రయోజనాలకు వాడవచ్చునా? అనేది ఒక ముఖ్యమైన నైతిక ప్రశ్న. ఒక్కోసారి జీవ పదార్థ నమూనా ఎవరిదో





తెలియని పరిస్థితి కూడా ఉంటుంది. భవిష్యత్తు పరిశోధనలకు ఉద్దేశించబడకుండా కూడా ఉండొచ్చు. అలాంటప్పుడు ఈ నమూనాలు ఉపయోగించే ఆసుపత్రులు, కంపెనీలు డేటా భద్రతకూ, పారదర్శకతకూ పూచి పడాల్సి ఉంటుంది. ఈ పరిశోధన ఫలితాల వల్ల రోగులకు ఖర్చు తగ్గేలా చూడాల్సిన బాధ్యత ఉంటుంది.

### సమస్యాత్మకం

జీవ నమూనాలను పరిశోధనల కోసం రెండవసారి వాడొచ్చు అనేది అనేక సమస్యలకు కారణం కావచ్చు. పరిశోధనలలోనే లోటుపాట్లకు దారితీయొచ్చు. భవిష్యత్తు అవసరాలకు జీవ నమూనాలను అవసరానికి మించి ఎక్కువగా సేకరణ జరగొచ్చు. లేదా అవసరమైనదాని కంటే తక్కువగా వాడి మిగుల్చుకోవచ్చు. ఇటువంటివి జరగకుండా, నిరోధించాల్సి ఉంటుంది. ఏదైనా పరీక్షకు, ఎంత, పరిణామంలో జీవ పదార్థ నమూనా అవసరమవుతుందనేది ముందే నిర్ణయించుకోవాలి. అప్పటికప్పుడు కాకుండా, ముందే నిర్ణయించుకున్న మేరకు మాత్రమే తీసుకోవడం ఒక మంచి పద్ధతి. అయితే ఐ.సి.ఎం.ఆర్ మార్గదర్శకాలలో దీని గురించిన స్పష్టత లేదు. అట్లాగే వ్యక్తి శరీరంపై వ్యక్తికే పూర్తి అధికారం ఉంటుందనే భావన, వ్యక్తి సమాజ హితాన్ని కోరుకుంటాడనే భావన, న్యాయ భావన-నైతిక సూత్రాలకు పునాది అవుతుంది. వ్యక్తి ఇచ్చే సమ్మతి మొదటిసారి చేసే పరీక్షలకు మాత్రమే పరిమితం అవుతుంది. మిగిలిపోయిన నమూనాలపై, వీలైనంతవరకు మరోసారి సమ్మతి తీసుకోవడం, కష్టసాధ్యమైనా సరే అవసరమని అర్థం చేసుకోవాలి. ఇటువంటి నైతిక నియమావళిని పట్టించుకోకపోతే ఏమవుతుందనేది 'హేలా కణాల క్రమం' కథనంలో అర్థమవుతుంది. హెర్నెట్టా లాక్స్ అనే ఒక మహిళకు సంబంధించిన కణాలను, ఆమె అనుమతి లేకుండానే సంగ్రహించారు. ఆ కణాల నుండి అనేక కణాలను వరుస క్రమంలో, సృష్టిస్తూ పోయి అనేక పరిశోధనలు చేశారు. హేలా కణాలు బయో మెడికల్ రీసర్చ్‌లో చాలా విలువైన పాత్రనే నిర్వహించాయి. కానీ ఆ కణాల సొంతదారైన మహిళ సమ్మతి లేకపోవడం సమస్యగా మారింది. అట్లాగే వారసత్వం, రోగి హక్కులు, నష్ట పరిహారం లాంటి అనేక అంశాలు ముందుకు వచ్చాయి. అలాగే నూతన పరిశోధనలకు సంబంధించిన డేటా విషయంలో కూడా జాగ్రత్త వహించాలి. రహస్యంగా ఉండాల్సిన, వ్యక్తి గుర్తింపులు, సమూహాల గుర్తింపులు బహిరంగం కావడానికి జన్యు డాటాలో అవకాశం ఉంది. ఉత్తర అమెరికాలోని 'హవసుపాయి' అనే ఇండియన్ తెగ నుండి తీసుకున్న రక్త నమూనాల విషయంలో, కోర్టులలో జరిగిన పోరాటం చరిత్రకెక్కింది. ఆ తెగలోను, మరో తెగలోను డయాబెటిస్‌కు సంబంధించిన జన్యు అధ్యయనాలు జరిగాయి. మిగిలిపోయిన రక్త నమూనాలను అనేకసార్లు వాడి ఈ పరిశోధనలు చేశారు. అయితే అందుకు హవసుపాయి తెగ సమ్మతిని తీసుకోలేదు. ఈ పరిశోధన ఫలితాలు ప్రచురింపబడినప్పుడు, ఈ తెగవారు ప్రతిఘటించారు. ఇటువంటి నైతిక సంక్లిష్టతలు అనేకం ఉంటాయి. మొత్తం మీద ఐ.సి.ఎం.ఆర్ మార్గదర్శకాలు అస్పష్టంగా ఉన్నాయి. పరిశోధనలు చౌకగా జరిగినా, నియంత్రణలు పటిష్టంగా లేకపోవడం ఆందోళన కలిగిస్తున్నది. లాభాల వేటలో, దుర్వినియోగానికి అవకాశం ఉంది. రోగుల హక్కులకే కాదు, పరిశోధనా ఫలితాలు రోగులకు అందుబాటు ధరలో ఉండాలంటే, గట్టి పర్యవేక్షణ అవసరం.

# పేదలకు న్యాయం.. ఖరీదైన వ్యవహారం!



చట్టం ముందు అందరూ సమానమని, అందరికీ న్యాయం పొందే ప్రాథమిక హక్కు ఉందని భారత రాజ్యాంగంలో స్పష్టంగా ఉన్నది. అయితే ఆర్థిక అసమానతలు, కులవివక్ష, పేదరికం, నిరక్షరాస్యత, అధిక జనాభా, నిరుద్యోగ సమస్యల కారణంగా పేదలకు న్యాయం సత్వరం అందడం లేదని చరిత్ర చెబుతున్న వాస్తవం. ప్రస్తుత పరిస్థితుల్లో న్యాయస్థానాల ద్వారా న్యాయం పొందడం ఖరీదైన వ్యవహారంగా మారింది. కోర్టు రుసుము, న్యాయవాది ఫీజు, ఇతర ఖర్చులను భరించాల్సి ఉంటుంది. దీంతో తనకు జరిగిన అన్యాయంపై న్యాయస్థానాల ద్వారా పరిష్కారం పొందడం పేద ప్రజలకు సాధ్యం కావడం లేదు. భూములను కబ్జా చేసే భూ బకాసురులను ఎదుర్కోలేక.. డబ్బు, అధికార మదంతో విర్రవీగే వారిని తట్టుకోలేక న్యాయాన్ని మరిచిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రోజువారీ కూలి పోతుందని సమయం తీయలేక, పేదరికంతో డబ్బులు ఖర్చు పెట్టలేక న్యాయస్థానాల్లో పోరాడలేని స్థితి వచ్చిం ది. దీంతో నిరుపేదలు, నిస్సహాయులు, అభాగ్యులకు కోర్టుల్లో పోరాటం అంటే ఖరీదైన వ్యవహారంగా మారింది. సంవత్సరాల తరబడి సాగే విచారణలు, కోర్టు ఫీజులు ఇలా అనేక అంశాలు మోయలేని భారంగా మారుతున్నాయి. ఇంత ఖర్చును భరించి న్యాయం పొందాలంటే నిరుపేదలు, సామాన్యులతో సాధ్యం కావడం లేదు.

ఆటో డ్రైవర్ స్థలం కబ్జాచేసి..

ఒకరు ఆటో డ్రైవర్.. అతడి నెల సంపాదన రూ. 10 వేలు దాటదు.. మరొకరు పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో కీలక పోస్టులో ఉన్న వ్యక్తి.. లక్షన్నరకు పైగా జీతం.. పక్కపక్కనే ఉండే వీరి మధ్య ఇంటి స్థలానికి సంబంధించిన వివాదం నెలకొన్నది. సీఎంఓ, కలెక్టర్, మున్సిపాలిటీలకు ఫిర్యాదు చేస్తే ఆటో డ్రైవర్‌కు చెందిన కొంత స్థలాన్ని పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన వ్యక్తి కబ్జా చేశాడని పురపాలక అధికారులు నిర్ధారించారు. అంతే కాకుండా సదరు డిపార్ట్‌మెంట్ వ్యక్తి చేపడుతున్న నిర్మాణం నిబంధనలకు విరుద్ధమని తేల్చారు. పోలీస్ స్టేషన్‌లో ఆ ఖాకీపై ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేశారు. అయితే సదరు 'పోలీస్' ముందుగా జిల్లాలోని సివిల్ కోర్టు, ఆ తర్వాత హైకోర్టులో కేసు వేశాడు. దీంతో ఆటో నడపనిదే రోజు గడవని సదరు డ్రైవర్ న్యాయం చేయాలని కోర్టులు, న్యాయవాదుల చుట్టూ తిరుగుతున్నాడు.

న్యాయం కోసం ఎంత ఖర్చుపెట్టాలంటూ..

ఈ కేసు వాదించేందుకు లాయర్ల ఫీజు ఆటో డ్రైవర్‌కి తీవ్ర భారంగా మారింది. న్యాయం చేయాల్సిన పురపాలక అధికారులు కేవలం పేపర్ వర్క్ పూర్తి చేసి.. ఇప్పుడు కోర్టు కేసుల పేరుతో తప్పించుకుంటున్నారు. డబ్బులు ఖర్చుపెట్టనిదే న్యాయం పొందే పరిస్థితులు లేవని సదరు ఆటో డ్రైవర్‌కు అర్థమైంది. ఆటో డ్రైవర్ ఆర్థిక పరిస్థితి గురించి పూర్తిస్థాయి అవగాహన ఉన్న సదరు 'పోలీస్' అతడి స్థలాన్ని ఆక్రమించి నిర్మాణం చేపడుతూనే ఉన్నాడు. కేసుల పేరుతో కోర్టులు, న్యాయవాదుల చుట్టూ తిరిగేలా.. లేకుంటే సదరు స్థలాన్ని విడిచిపెట్టేలా పరిస్థితి ఉత్పన్నం చేస్తున్నాడు. న్యాయస్థానాలు, న్యాయవాదులు, కేసుల గురించి సరైన అవగాహన లేని ఆటో డ్రైవర్.. న్యాయం కోసం ఇంకెంత ఖర్చు పెట్టాలోననే ఆవేదనలో ఉన్నాడు. ఇది ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ ఘటన మాత్రమే. ఇలాంటి బాధితులు రాష్ట్రవ్యాప్తంగా లక్షల్లోనే ఉంటారు.

ప్రధాన నగరాల్లో ఫీజులు లక్షల్లోనే..

చట్టం ముందు అందరూ సమానమని, అందరికీ న్యాయం పొందే ప్రాథమిక హక్కు ఉందని భారత రాజ్యాంగంలో స్పష్టంగా ఉన్నది. అయితే ఆర్థిక అసమానతలు, కులవివక్ష, పేదరికం, నిరక్షరాస్యత, అధిక జనాభా, నిరుద్యోగ సమస్యల కారణంగా పేదలకు న్యాయం సత్వరం అందడం లేదని చరిత్ర చెబుతున్న వాస్తవం. కోర్టుల్లో విచారణకు దేశంలోని ప్రధాన నగరాల్లో న్యాయవాదులకు లక్షల రూపాయల ఫీజులు చెల్లించాల్సి వస్తున్నది. ప్రముఖ లాయర్లు రూ. 10 లక్షల నుంచి రూ. 20 లక్షల వరకు ఫీజు వసూలు చేస్తున్నారు. ఈ ఫీజును సామాన్య ప్రజలు, పేదలు ఎలా చెల్లించగలుగుతారు? సాధారణ ప్రజలు భరించలేని విధంగా కొందరు న్యాయవాదులు ఫీజు వసూలు చేస్తున్నారు. సామాన్యులకు న్యాయం అందుబాటులో ఉండా లంటే న్యాయవాదుల ఫీజులు అందుబాటులో ఉండాలి.

సరైన అవగాహన లేక..

దేశ జనాభాలో అధిక శాతం మంది పేదరికంలో జీవిస్తున్నారు. అంతేకాకుండా వారికి కోర్టు విధానాలపై సరైన అవగాహన ఉండటం లేదు. కోర్టులు, కేసులు అనగానే భయాందోళనకు గురి కావాల్సిన స్థితి. దీంతో న్యాయం అందని ద్రాక్షలా మారింది. న్యాయం ఆలస్యం కావడం కూడా ఒక శిక్షేనని గుర్తించాల్సిన అవసరముంది. పెద్దలకు ఒక సమస్య చిన్నగానే కనిపించినా.. అది పేదలకు పెద్ద సమస్యేనని గుర్తించాలి. లాయర్‌ను పెట్టుకునే ఆర్థిక స్తోమత లేని వారికి ప్రభుత్వమే ఉచితంగా న్యాయ సహాయం అందిస్తుంది. దీని కోసం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ పనిచేస్తుంది. అయితే దీనిపై సామాన్య ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన ఉండడం లేదు. పరిమితి లోపు వార్షికాదాయం ఉన్నవారు ఈ సంస్థ ద్వారా కిందిస్థాయి కోర్టు నుంచీ సుప్రీంకోర్టు వరకు తమ కేసులు వాదించుకోవడానికి ఉచితంగా న్యాయ సహాయం పొందే వీలుంది. మహిళలు తమ వార్షికాదాయంతో సంబంధం లేకుండా ఎవరైనా సరే ఉచితంగా న్యాయ సేవలు పొందవచ్చు.

'ఉచితన్యాయం'పై మరింత ప్రచారం అవసరం..

ఇక్కడ దరఖాస్తు చేసుకుంటే.. అన్ని పరిశీలించాక.. సంస్థ కేసును వాదించడానికి ఒక లాయర్‌ను నియమిస్తుంది. కోర్టు ఫీజులు, సాక్ష్యులకు సంబంధించిన వ్యయాలు, ఆ కేసుకు సంబంధించి మరే ఇతరత్రా సమంజసమైన ఖర్చులను కూడా భరిస్తుంది. అప్పీలు మెమో, అభ్యర్థనలు, కేసుకు సంబంధించిన డాక్యుమెంట్ల అనువాదం, అచ్చు వేయడం తదితర పనులకు సాయం చేస్తుంది. కేసు విచారణకు సంబంధించి అవసరమైన ఇతర కేసులకు సంబంధించి తీర్పుల కాపీలు, ఉత్తర్వులు, సాక్ష్యాలకు సంబంధించి నోట్స్ ఇతరత్రా పత్రాలను సిద్ధం చేసి సమకూర్చి పెడుతుంది. ఉచిత న్యాయ సేవలు పొందాలనుకునేవారు తమ కేసు ఏ కోర్టు పరిధిలోకి వస్తుందో తెలుసుకుని అక్కడి న్యాయసేవాధికార సంస్థను సంప్రదించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లోనూ దరఖాస్తు చేసుకునే వీలుంది.